ఈనాడు
ఆదిలాబాద్
శుక్రవారం 5 జనవరి 2018 16 పేజీలు

నగదు కష్టం.. మళ్లీ స్పష్టం

- బ్యాంకుల్లో డబ్బుల కొరతతో జనం అతలాకుతలం!
- వెలవెల బోతున్న ఏటీఎంలు
- ఆదిలాబాద్‌లో బడా వ్యాపారికి రూ.కోట్లు

ఆదిలాబాద్ పట్టణం, న్యూస్‌టుడే

సరిగ్గా ఏడాది కిందట.. నవంబర్ 8న ప్రధాన మంత్రి పెద్దనోట్లను రద్దు చేయడం సంచలనం రేపింది. మరుసటి రోజు నుంచే ఎక్కడ చూసినా బ్యాంకుల వద్ద రద్దీ.. దాదాపు ఐదారునెలలు జనం నగదు కోసం నరక యాతన పడ్డారు. తాజాగా అచ్చం అదే పరిస్థితిని తలపిస్తోంది. ఎక్కడా చూసినా బ్యాంకుల్లో డబ్బుల కొరత మాట వినిపిస్తోంది. సామాన్యులు వెళితే అడిగిన దాంట్లో ఎంతో కొంత ఇచ్చి పంపించేస్తున్నారు. ఇటు ఏటీంలలో డబ్బులు లేక ఖాళీగా ఉంటున్నాయి. పది రోజులుగా ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలో ఇదే పరిస్థితి. దీంతో జనం అవస్థలుపడుతున్నారు. నగదు కోసం ప్రజలు ఇక్కట్లు పడుతుంటే ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలో మాత్రం ఒకే బడా వ్యాపారికి రూ.కోట్లు ఇస్తూ సామాన్యులకు చుక్కలు చూపెడుతుండడం విమర్శలకు తావిస్తోంది. నగదు కొరత నేపథ్యంలో 'ఈనాడు-ఈటీవీ' కథనం.



నగదు లేదని ఆదిలాబాద్‌లోని ఓ ఏటీఎం ముందు వేలాడదీసిన సూచిక

ప్రస్తుతం బ్యాంకులకు వెళితే నగదు కొరత ఉందని చెబుతున్నారు. నెలరోజుల నుంచే ఈ పరిస్థితి ఉండగా పదిరోజులుగా ఇది తీవ్రమైంది. రూ. 3 లక్షలు అడిగితే రూ.లక్ష మాత్రమే ఇస్తున్నారు. తాజాగా ఖాతా ఆధారంగా డబ్బులు ఇస్తున్నారు. పొదుపు ఖాతా ఉంటే రూ.10వేల నుంచి రూ.20వరకు మాత్రమే చెల్లిస్తున్నారు. అది కూడా నగదు ఉన్న కొన్ని బ్యాంకుల్లోనే డబ్బులు ఇస్తున్నారు. వ్యాపారులకు ఉండే కరెంటు ఖాతాలో రూ.లక్ష, సీసీ(క్యాష్ క్రెడిట్) ఖాతాకైతే రూ.5 లక్షల వరకు అది కూడా ఆదిలాబాద్, నిర్మల్‌లోని మూడు నాలుగు బ్యాంకుల్లోనే (మిగతా 7లో)



డబ్బుల్లేవని ఆదిలాబాద్‌లోని ఐసీఐసీఐ ఏటీఎం మానిటర్‌లో చూయిస్తున్న దృశ్యం



ఆదిలాబాద్‌లోని ఎస్‌బీఐ ప్రధాన కార్యాలయ ఏటీఎంలో డబ్బుల్లేక వెనుదిరుగుతున్న ప్రజలు

జిల్లాలో పశుగణాభివృద్ధి వారసత్వ కేంద్రం



- కేంద్ర ప్రభుత్వ సాయానికి వినతి
- ఏర్పాటుకు నార్నూర్ ప్రాంతం అనుకూలం
- రూ.185 కోట్ల వ్యయంతో ప్రతిపాదనలు



రాంనగర్, న్యూస్‌టుడే

ప్రకృతిలో ప్రతి జీవి విలువైనదే. దేని ప్రత్యేకత దానికి ఉంటుంది. ఒక ప్రాణి అంతరించిందంటే అది తీవ్రమైన ప్రభావం చూపిస్తుంది. పిచ్చుకలు మాయమైతే కీటకాల సంఖ్య పెరిగిపోతుంది. ఇది పంటలపై ప్రభావం చూపుతుంది. దిగుబడులు తగ్గుతాయి. అందుకే జంతు, పశువులను పరిరక్షించాల్సిన అవసరం ఉంది. ఇందులో భాగంగా (యూనైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆఫ్ పారిస్) యూనికాప్-11లో జరిగిన సమావేశంలో పశుగణాభివృద్ధి వారసత్వ కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు పర్యావరణ శాఖ మంత్రి జోగు రామన్న కేంద్ర సహాయ మంత్రి మహేశ్‌శర్మను కలిసి పశుగణాభివృద్ధి వారసత్వ కేంద్రాన్ని ఆదిలాబాద్ జిల్లాలో ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇచ్చారు. ఈ కేంద్రం ఏర్పాటు అయితే అంతరించిపోతున్న జంతువులను పరిరక్షించడంతో పాటు ఇది జిల్లాకు తలమానికంగా నిలిచే వీలుంది.

రూ.185 కోట్లతో ప్రతిపాదనలు


జిల్లాలో పశుగణాభివృద్ధి వారసత్వ కేంద్రం ఏర్పాటుకు గల అవకాశాలపై కేంద్ర సహాయ మంత్రికి వినతి పత్రం ఇస్తున్న రాష్ట్ర మంత్రి జోగు రామన్న

పారిస్‌లో తీసుకున్న నిర్ణయం మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దీనికి సంబంధించి ప్రణాళిక రూపొందించింది. జిల్లాలో పశుగణాభివృద్ధి వారసత్వ కేంద్రం ఏర్పాటుకు రూ.185 కోట్ల అంచనాతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు

జిల్లాకు గల అవకాశాలు. వాతావరణం, స్థలం తదితర అంశాలను పొందుపర్చి నివేదించారు. అయితే దీని ఏర్పాటులో కేంద్ర (మిగతా 7లో)

రాయితీ యంత్రం రాదేమి?

వ్యవసాయ రంగంలో కూలీల కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం ఆధునిక వ్యవసాయ పరికరాలను రాయితీపై అందించేందుకు వీలుగా భారీగా నిధులు కేటాయిస్తోంది. కానీ అవి సకాలంలో విడుదల చేయకపోవడంతో ఆశించిన లక్ష్యం నెరవేరడం లేదు. యాంత్రీకరణ పథకం అమలుకు వానకాలం సీజన్ ప్రారంభంలోనే నిధులు కేటాయించారు. రాయితీ ఎంత, ఏయే పరికరాలు, ఎన్ని యూనిట్లు, వాటి ధరలు, మార్గదర్శకాలు తదితరాలను జారీ చేశారు. అయితే ఆర్థిక సంవత్సరం (2017-18) మరో రెండు నెలల్లో అయిపోతున్నా.. నిధులు విడుదల కాలేదు. ఉమ్మడి జిల్లాలో ఆధునిక యాంత్రీకరణ పథకం అమలు తీరుపై 'న్యూస్‌టుడే' కథనం.



జిల్లా	యూనిట్లు	నిధులు (రూ. కోట్లలో)
ఆదిలాబాద్	3054	11.97
మంచిర్యాల	6191	11.08
నిర్మల్	6020	12.19
ఆసిఫాబాద్	2936	10.12

- విడుదల కాని నిధులు
- ముంచుకొస్తున్న గడువు
- ట్రాక్టర్లకే పరిమితం?
- ఎడతెగని నిరీక్షణ


ఆదిలాబాద్ వ్యవసాయం, న్యూస్‌టుడే

ఉమ్మడి జిల్లాలో నాలుగు లక్షల మందికి పైగా రైతులు ఉన్నారు. పంట సాగులో దుక్కుల నుంచి మొదలు పంట ఇంటికి వచ్చే వరకు కూలీల అవసరముంటుంది. కూలీల కొరతను అధిగమించి, తక్కువ సమయంలో వ్యవసాయ పనులు చేసుకునేందుకు వీలుగా భారీ యంత్రాలతోపాటు రైతులకు అవసరమయ్యే చిన్న చిన్న పరికరాలను ప్రభుత్వం ఏటా రాయితీపై సరఫరా చేస్తోంది. ఈ మేరకు ఉమ్మడి జిల్లాకు రూ.45.36 కోట్లు కేటాయించారు.. పరికరాల వారీగా పంపిణీ చేయాల్సిన యూనిట్లు, నిధులను కేటాయించారు. వీటిని విడతల వారీగా మంజూరు చేస్తారు. అయితే ఇప్పటివరకు నయాపైసా రాలేదు. జీఎస్టీ కారణంగా పథకం అమలుకు సంబంధించి ధరలు ఖరారులో జాప్యమవుతుందని తెలిసింది. యంత్ర పరికరాలు ఎప్పుడిస్తారని అధికారులను అడిగితే, వాటికి సంబంధించిన ధరల వివరాలు రాలేదు. రాగానే ఇస్తామని అంటున్నారు. వానకాలం పూర్తి అయిపోయి, యాసంగి కొనసాగుతున్నా ఆధునిక పరికరాలు అందచేయకపోవడం పట్ల రైతులు ఆందోళన చెందుతున్నారు.




ట్రాక్టర్లు నేరుగా

యాంత్రీకరణ పథకం అమలుకు మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని మొదట్లో చెప్పిన అధికారులు తాజాగా ట్రాక్టర్లకు నేరుగా దరఖాస్తులు తీసుకుంటున్నారు. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు దరఖాస్తులు తీసుకోవద్దని చెప్పిన ప్రభుత్వం తిరిగి మండలానికి 10 నుంచి 15 ట్రాక్టర్లను మంజూరు (మిగతా 7లో)



విద్యుత్తు శాఖలో మొండి బకాయిలు

వసూలుకు అధికారుల కసరత్తు ✷ సరఫరా నిలిపివేతకు చర్యలు




ఆదిలాబాద్ వ్యవసాయం, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖను మొండి బకాయిల బెడద వెంటాడుతోంది. జిల్లాలోని పంచాయతీలు, పురపాలక సంఘాలు, ప్రభుత్వ కార్యాలయాలు తదితర వాటికి సంబంధించిన బకాయిలు రూ. 183.22 కోట్లు ఉన్నట్లు ఆ శాఖ అధికారులు తేల్చారు. వీటిలో స్థానిక సంస్థలే దాదాపు రూ. 139.50 కోట్లు చెల్లించాల్సి ఉంది. లక్షలల్లో బిల్లులు పేరుకుపోవడంతో విద్యుత్తు సరఫరా తొలగించడం, ఎంతో కొంత చెల్లించిన తరువాత తిరిగి పునరుద్ధరించడం జరుగుతోంది. పంచాయతీలకు మంజూరయ్యే రాష్ట్ర, కేంద్ర ఆర్థిక సంఘం నిధుల నుంచి విద్యుత్తు బిల్లులు చెల్లించాలి. అవి సమయానికి రాకపోవడం, అరకొర నిధులు రావడంతో వాటిని ఇతర పనులకు వెచ్చిస్తున్నారు. దీంతో విద్యుత్తు బకాయిలు పేరుకుపోతున్నాయి. బకాయిలు ఎక్కువగా ఉండటంతో ఇటీవల జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ విశ్రాంతి భవనానికి విద్యుత్తు సరఫరా నిలిపివేశారు. మరో వైపు లక్షల్లో బకాయిలు ఉన్న పంచాయతీలకు నోటీసులు జారీ చేశారు.

జిల్లాలోని పంచాయతీలు, పురపాలక సంఘాలకు సంబంధించి తాగునీటి పథకాలు, వీధిదీపాలకు చెందిన విద్యుత్తు బిల్లులు ఏటా ఆయా పంచాయతీలు, పురపాలక సంఘాలు చెల్లించాల్సి ఉంది. గతంలో స్థానిక సంస్థలకు మంజూరు చేసే నిధుల నుంచి విద్యుత్తు బిల్లులను మినహాయించుకొని ప్రభుత్వం విద్యుత్తు శాఖకు చెల్లించేది. తాజాగా ప్రభుత్వం మంజూరు చేసే 14వ ఆర్థిక సంఘం ద్వారా పంచాయతీలకు మంజూరైన నిధుల్లో 30 శాతం సొమ్మును విద్యుత్‌శాఖ ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వం సూచించింది. వచ్చే అరకొర నిధుల్లో నుంచి విద్యుత్తు బకాయిలు చెల్లిస్తే, పంచాయతీల్లో వేరే పనులు చేపట్టే అవకాశం ఉండదని సర్పంచులు అంటున్నారు.

★ జిల్లాలోని పురపాలక సంఘాలకు సంబంధించిన బకాయిలు రూ. 20.90 కోట్లు ఉన్నాయి. ఇందులో అత్యధికంగా భైంసా రూ. 7.92 కోట్లు చెల్లించాల్సి ఉంది. తరువాత నిర్మల్ 3.84 కోట్లు, మందమర్రి రూ. 3.71కోట్లు బకాయి ఉంది. ఇంటి పన్నులు ఠక్కున వసూలు చేసే పురపాలక సంఘాలు సైతం విద్యుత్తు బిల్లులను సకాలంలో చెల్లించకపోవడంతో కోట్ల రూపాయిలు బకాయిలుగా పేరుకుపోయాయి. బకాయిలు బాగా పేరుకుపోవడంతో ఇటీవల పురపాలక సంఘాలకు సంబంధించిన వీధి దీపాలకు విద్యుత్తు సరఫరా నిలిపివేయడంతో బకాయిల్లో కొంత సొమ్మును పురపాలక సంఘాలు చెల్లించాయి.

★ జిల్లాలో 866 పంచాయతీలకు సంబంధించి విద్యుత్తు బిల్లులు రూ. 139.50 కోట్లు బకాయిలు పేరుకుపోయాయి. ఇందులో 27 మేజర్ పంచాయతీలకు చెందిన బిల్లుల మొత్తం రూ. 43.77కోట్లు ఉండగా, మిగిలిన 833 పంచాయతీలకు చెందిన బిల్లులు దాదాపు రూ. 95.72 కోట్లు ఉన్నాయి. వీటిని రాబట్టుకునేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ముందుగా ఆదాయం ఎక్కువగా వచ్చే మేజర్ పంచాయతీల బకాయిలను వసూలు చేయాలని నిర్ణయించారు. ఇందులో ఆదిలాబాద్ డివిజన్‌లోని పంచాయతీలకు సంబంధించి రూ. 44.26కోట్లు బకాయిలు ఉండగా, తరువాత మంచిర్యాల డివిజన్‌లో రూ. 34.84కోట్లు, కాగాజ్‌నగర్‌లో 27.80కోట్లు ఉన్నాయి. భైంసా డివిజన్‌లో 17.90 కోట్లు ఉండగా, నిర్మల్‌లో 14.69కోట్లు బకాయిలు ఉన్నాయి.

ప్రభుత్వ కార్యాలయాల్లోనూ..



జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలకు చెందిన బిల్లులు కూడా పెద్ద మొత్తంలో పేరుకుపోయాయి. జిల్లాలోని ప్రధాన శాఖల మొత్తం రూ. 22.82 కోట్లు బకాయిలుగా ఉన్నట్లు తేలింది. ఇందులో అత్యధికంగా విద్యశాఖకు చెందిన మొత్తం రూ. 1.93 కోట్లు, తరువాత ఉన్నత విద్యకు చెందినవి రూ. 90 లక్షలు, రెవెన్యూ శాఖ రూ. 36.22, గిరిజన శాఖ రూ. 62.21 లక్షలు, బకాయిలు ఉన్నాయి. ఎస్సీ, బీసీ కార్పొరేషన్లు, పశుసంవర్ధక శాఖ, నీటి పారుదల శాఖ తదితర వాటికి చెందిన బిల్లుల మొత్తం రూ. లక్షలలో ఉన్నాయి. వీటితో పాటు జిల్లాలోని ఎత్తి పోతల పథకాలకు సంబంధించి రూ. 17.40 కోట్లు విద్యుత్తు బకాయిలు ఉన్నాయి. వీటిలో 70 శాతం పథకాలు పనిచేయకపోయిన ప్రతి నెల బిల్లులు మాత్రం జమ అవుతుండటంతో బకాయి మొత్తం రూ. కోట్లలోకి చేరుకుందని అధికారులు అంటున్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రీ పెయిడ్ మీటర్లు

ప్రభుత్వ కార్యాలయాల్లో బకాయిలు పేరుకుపోతుండటంతో విద్యుత్ శాఖ ప్రీ పెయిడ్ మీటర్లు బిగించాలని నిర్ణయించింది. ఇవి వస్తే.. ముందుగా విద్యుత్‌ను కొనుక్కొవల్సి వస్తోంది. ప్రీపెయిడ్ అంటే ప్రస్తుతం చరవాణిలో రీఛార్జీ చేసుకున్నట్లే మీటర్లలో చిప్‌ను ఏర్పాటు చేస్తారు. ఎన్ని యూనిట్లు అవసరం ఉంటే... ఆ మేరకు రీఛార్జీ కార్డును కొనుగోలు చేసుకోవల్సి ఉంటుంది. అయితే గతంలో ఉన్న బకాయిల విషయం తేలగానే వీటిని బిగించేందుకు అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు ఇప్పటికే జిల్లాకు మూడు వేల మీటర్లు వచ్చి ఉన్నాయి. ప్రయోగాత్మకంగా ప్రభుత్వ కార్యాలయాల్లో బిగించి చూస్తారు. అక్కడ విజయవంతమైతే వీటిని మార్కెట్‌లో ప్రవేశపెట్టాలని విద్యుత్ శాఖ భావిస్తోంది.

విద్యుత్ కనెక్షన్లు:	8.23 లక్షలు
వీధి దీపాలు:	10,089
ప్రభుత్వ కార్యాలయాలు:	4,203
మొత్తం బకాయిలు:	రూ.183.22 కోట్లు
పంచాయతీల బకాయిలు:	139.50 కోట్లు
పురపాలక సంఘాలు:	రూ.20.90 కోట్లు
ప్రభుత్వ కార్యాలయాలు:	రూ.22.82 కోట్లు

లెక్క లేదు..

విద్యుత్తు శాఖ ఇచ్చే బిల్లులు మొత్తానికి లెక్క లేదు.. ప్రతి నెల ఎంతో కొంత వేస్తుండటంతో కోట్ల రూపాయల్లో బిల్లులు పేరుకుపోతున్నాయని సర్పంచులు, ఇతర శాఖల అధికారులు అంటున్నారు. 2013 వరకు గత ప్రభుత్వం మొత్తం బిల్లులను చెల్లించిందని, వాటిని కూడా బకాయిలుగా చూపుతున్నారన్నారు. గత రెండు విడతలుగా 14వ ఆర్థిక సంఘం నుంచి 30శాతం నిధులు విద్యుత్తు శాఖలో జమ చేస్తున్న ఇప్పటి వరకు చెల్లించినట్లు రసీదులు ఇవ్వలేదని వారు అన్నారు. పైగా బకాయిల మొత్తం ఎంత ఉందనేది కూడా చెప్పడం లేదని, నెల వారీగా బకాయిలు, గత సర్పంచిలు ఎంత చెల్లించారనే లెక్కలు లేవని వారు చెప్పారు. చాలాచోట్ల విద్యుత్తు మీటర్లు నడవడం లేదని వాటికి కూడా నెల నెల బిల్లులు వేశారని, వాటి వల్లనే పెద్ద మొత్తంలో బకాయిలు పేరుకుపోయాయని అంటున్నారు. పంచాయతీల వారీగా వాస్తవ రీడింగ్, మీటర్ల పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి లెక్కలు తేల్చాలని వారు అన్నారు. తప్పులు సవరించి బకాయిలు చూపితే బిల్లులు చెల్లింపు సక్రమంగా ఉంటుందని వారు అన్నారు.

బకాయిలపై దృష్టి పెట్టాం

- జైవంత్‌రావు చౌహాన్ పర్యవేక్షక ఇంజినీర్

పంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పేరుకుపోయిన బిల్లులను వసూలు చేయడంపై దృష్టి సారించాం. గతంలో బకాయిలు చెల్లిస్తే వాటిపై ఉన్న వడ్డీ మాఫీ చేశారు. అప్పట్లో కొన్ని పంచాయతీలు బిల్లులు చెల్లించాయి. తాజాగా 14వ ఆర్థిక సంఘం నుంచి 30 శాతం నిధులు చెల్లించాలని ప్రభుత్వం ఆదేశించిన కొన్ని పంచాయతీలు చెల్లించడం లేదు. పంచాయతీల వారీగా బిల్లులను అందించే ఏర్పాట్లు చేస్తున్నాం.

పులి చర్మం మాయం?

విచారణ జరుపుతున్న అటవీ అధికారులు

కాగజ్‌నగర్, న్యూస్‌టుడే : కుమురం భీం జిల్లా కాగజ్‌నగర్ అటవీ డివిజన్ పరిధిలోని బెజ్జూరు రేంజిలో గతేడాది స్వాధీన పర్చుకున్న పులి చర్మం మాయమైనట్టు విశ్వసనీయ సమాచారం. ఈ విషయంలో అటవీ అధికారులు గుట్టుచప్పుడు కాకుండా విచారణ చేపడుతున్నట్టు తెలిసింది. 2016 నవంబరు 21వ తేదీన బెజ్జూరు రేంజి పరిధిలోని హెటిగూడ సమీపంలో ద్విచక్ర వాహనంపై పులి చర్మాన్ని తరలిస్తుండగా అటవీ అధికారులు స్వాధీన పర్చుకున్నారు. ఇద్దరు వ్యక్తులను కూడా అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. మహారాష్ట్రలోని ఆలపల్లి నుంచి పులి చర్మాన్ని ఆ ఇద్దరు వ్యక్తులు తీసుకు వచ్చినట్టు అధికారుల విచారణలో తేలింది. మహారాష్ట్ర అటవీ ప్రాంతంలో ఆ పులిని హతమార్చిన 13 మందిపై మహారాష్ట్ర అటవీ అధికారులు అప్పట్లో కేసు నమోదు చేశారు. ఆ పులి చర్మాన్ని బెజ్జూరు రేంజి అధికారుల పరిధిలోనే భద్రపర్చారు. ఆ చర్మం గత కొన్ని రోజులుగా కన్పించడం లేదని తెలిసింది. అటవీ అధికారులు సంబంధిత అధికారులు, సిబ్బందిని సమగ్ర విచారణ జరుపుతున్నారు. ఈ విషయమై బెజ్జూరు రేంజి అధికారి రామ్మోహన్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా ఆ పులి చర్మం విషయమై సిబ్బందితో విచారణ జరుపుతున్నట్టు వివరించారు. ఏ ఉద్యోగి భద్రపర్చారో వివరాలను సేకరిస్తున్నామని సమాధానమిచ్చారు.



అటవీ అధికారులు స్వాధీన పర్చుకున్న పులి చర్మం(పాతచిత్రం)

శాంతిని పరిరక్షించే బాధ్యత పోలీసులదే

ఎస్పీ విష్ణు ఎస్ వారియర్

ఇంద్రవెల్లి: ప్రజలు శాంతియుతంగా ఉండాలన్నదే పోలీసుల లక్ష్యమని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటూ శాంతిని పరిరక్షించే బాధ్యత తమ శాఖపై ఉందని జిల్లా ఎస్పీ విష్ణు ఎస్ వారియర్ అన్నారు. గురువారం స్థానిక పోలీసు స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. ఆదివాసీలు భారీ ర్యాలీ నిర్వహించుతున్నట్లు తమ శాఖ అధికారులు డీఎస్పీ వెంకటేశ్, ఎస్సై గంగారాం, ఏఎస్సై మెస్రం చంద్రభాన్‌లు గుర్తించి, భారీ ర్యాలీ నిర్వహించకుండా ఆదివాసీలకు అవగాహన కల్పించడంతో ర్యాలీ జరగలేదని అన్నారు. డీఎస్పీ, ఎస్సైల కృషి వల్ల ర్యాలీ జరగకుండా ఆదివాసీలను ఒప్పించారని జిల్లా పోలీసు శాఖ ద్వారా అభినందనలు తెలుపుతున్నానని ఎస్పీ అన్నారు. మండల కేంద్రంలో ర్యాలీ ఉన్నట్లు తమ శాఖ ద్వారా ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకు రక్షణ కల్పించడం తమ శాఖ ముఖ్య బాధ్యత అని, ప్రజలు పోలీసులకు అన్ని విధాలుగా సహకరించాలన్నారు. ప్రజలు తమ శాఖకు సహకరిస్తే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగవని గుర్తు చేశారు. అయనతో పాటు ర్యాపిడ్ యాక్షన్ కమాండెంట్ కె.వై. ప్రశాంత్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్, ఎస్సై గంగారాం, ఏఎస్సై చంద్రభాన్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ విష్ణుఎస్ వారియర్

నేడు దుప్పట్లు పంపిణీ..

ఉట్నూరు డీఎస్పీ ఎన్.వెంకటేశ్ ఆధ్వర్యంలో గుర్తించిన పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నారని ఎస్పీ విష్ణు ఎస్.వారియర్ అన్నారు. శుక్రవారం సాయంకాలం కేస్లాపూర్ నాగోబా ఆలయం వద్ద దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

తల్లి కటకటాలపాలు.. తండ్రి కానరాని లోకాలకు

- మామను చంపిన కేసులో జైలుకు..
- తండ్రి బలవన్మరణంతో అనాథలుగా మారిన పిల్లలు
- పచ్చని సంసారంలో చిచ్చుపెట్టిన వివాహేతర సంబంధం
- సీతానగర్‌లో అలుముకున్న విషాద ఛాయలు

కాగజ్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే: అక్రమ సంబంధం ఓ పచ్చని సంసారాన్ని నిప్పుల కుంపటిగా మార్చేసింది. అభం శుభం తెలియని పిల్లలను అనాథలను చేసింది. గ్రామంలోని ఓ వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకున్న వివాహిత తమ కార్యకలాపాలకు అడ్డుగా ఉన్నాడని ఏకంగా మామను అతి దారుణంగా హత్య చేసిన సంఘటన జరిగి 35 రోజులు గడిచిపోయింది. ఈ సంఘటనతో మానసికంగా కుంగిపోయి హత్యకు గురైన వృద్ధుని కుమారుడు పురుగుల మందు తాగి బుధవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో వారి పిల్లలు రోడ్డున పడ్డారు. ఈ సంఘటనతో కాగజ్‌నగర్ మండలంలోని సీతానగర్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



మౌల్కర్ మోహన్(పాత చిత్రం)

గ్రామస్థులు, పోలీసుల కథనం ప్రకారం.. సీతానగర్ గ్రామానికి చెందిన మౌల్కర్ మోహన్ (30) బుధవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గురువారం ఉదయం ఈ విషయం వెలుగు చూసింది. స్వయంగా తన భార్య చేతిలో హత్యకు గురికావడం, ఆమె జైలు పాలుకావడంతో మానసికంగా కుంగిపోయిన మోహన్ మద్యానికి బానిసై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగజ్‌నగర్ గ్రామీణ సీఐ ప్రసాద్‌రావు, ఎస్ఐ సుధాకర్ సంఘటన స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మోహన్ తండ్రి మౌల్కర్ రాజయ్య(70) స్వయాన పెద్ద కోడలు అమృత, ఇదే గ్రామానికి చెందిన ఎం.శంకర్ చేతిలో గత నెల 1న దారుణంగా హత్యకు గురయ్యాడు. అమృతకు ఇదే గ్రామానికి చెందిన ఎం.శంకర్ అనే వ్యక్తితో అక్రమ సంబంధం గత కొన్నేళ్లుగా కొనసాగుతుండగా వృద్ధుడు మౌల్కర్ రాజయ్య అడ్డుగా నిలుస్తున్నాడనే కారణంతో హత్య చేసిన విషయం తెలిసిందే. అమృత, శంకర్‌లపై పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించారు.

గుండె పగిలేలా రోదిస్తున్న పిల్లలు...

మామను హత్య చేసిన సంఘటనలో తల్లి అమృత కటకటాల పాలుకాగా మానసిక వేదనను భరించలేక తండ్రి మౌల్కర్ మోహన్ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ దంపతులు ముగ్గురు సంతానం శ్రీవాణి(12) సిర్పూరు(టి) కస్తూర్బా పాఠశాలలో 7వ తరగతి, శ్రీకాంత్(11) 6వ తరగతి, శ్రీకర్(1) యూకేజీ స్థానిక పాఠశాలల్లో చదువుకుంటున్నారు. సరిగ్గా 35 రోజుల వ్యవధిలోనే పిల్లలు అమ్మానాన్నల ప్రేమకు దూరమై అనాథలయ్యారు. బిత్తర చూపులతో తండ్రి శవం వద్ద పిల్లలను చూసిన పలువురు కంటతడి పెట్టుకున్నారు. జడ్పీటీసీ సభ్యుడు మౌల్కర్ లక్ష్మణ్, సర్పంచి బోగమ లేష్, ఉపసర్పంచి నారాయణలు సంఘటన స్థలాన్ని సందర్శించి కుటుంబీకులను పరామర్శించారు.



అనాథలైన పిల్లలు

కడసారి చూపునకు నోచుకోని భార్య

మూడుముళ్లు వేసి ఏడడుగులు నడిచి అగ్ని సాక్షిగా కలకాలం తోడు ఉండాల్సిన భార్య అమృత తాను చేసిన తప్పిదం వల్ల భర్త మౌల్కర్ మోహన్‌ను కడసారి చూపు చూసుకోలేక పోయింది. ఆసిఫాబాద్ జైలులో రిమాండ్ ఖైదీగా మగ్గుతున్న అమృతను జైలు నుంచి తీసుకు రాలేని పరిస్థితి నెలకొన్నందున చివరి చూపునకు దూరమైంది. ఓ అక్రమ సంబంధం పిల్లలను అనాథలను చేసిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.



పాలనాప్రాంగణం ఎదుట ధర్నా చేస్తున్న ఆదివాసీ నాయకులు

లంబాడాలకు కుల ధ్రువపత్రాలు ఇవ్వొద్దు

ఆదివాసీల ఆందోళన

పాలనాప్రాంగణం, న్యూస్‌టుడే: లంబాడాలకు ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు, ఏజెన్సీ ధ్రువపత్రాలు ఇవ్వొద్దంటూ గురువారం పాలనాప్రాంగణం ఎదుట తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఆదివాసీలు ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా ఆ సమితి రాష్ట్ర కార్యదర్శి దుర్వనగేష్ మాట్లాడుతూ లంబాడా సామాజిక వర్గానికి ఎస్టీగా చట్టబద్ధలేదని, వారి ఎస్టీ గుర్తింపు హోదాను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమంగా వలస వచ్చి అసలైన ఆదివాసీ తెగల ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కొల్లగొడుతున్నారని పేర్కొన్నారు. ఏజెన్సీలో భూములను కొనుగోలు చేసి అక్రమంగా పట్టాలు చేసుకున్నారని తెలిపారు. సంబంధీకుల కులధ్రువీకరణ పత్రాలను రద్దు చేసి అక్రమంగా పొందిన భూపట్టాలు, ధ్రువపత్రాలను రద్దు చేయాలన్నారు. ఈమేరకు వివిధ జీవోలకు సంబంధించిన ప్రతులను ఆదిలాబాద్ అర్బన్ తహసీల్దార్‌కు అందించారు. కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు గోడం గణేష్, నాయకులు సలాం జంగుపటేల్, కుమ్ర శ్యాంరావ్, గేడం మనోహర్, ఆనక బైరు, కుమ్ర రాజుపటేల్, శరత్‌రావ్, హీరూపటేల్ తదితరులు పాల్గొన్నారు.

శాలసిద్ధిలో వందశాతం పూర్తి

రాష్ట్రంలో అగ్రస్థానికి ఎగబాకిన జిల్లా ★ నిధుల రాకకు మార్గం సుగమం

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: పాఠశాలల సమగ్ర సమాచారం సేకరించడంలో అధికారులు విజయవంతమయ్యారు. పాఠశాలల వివరాల నమోదుకు ప్రవేశపెట్టిన శాలసిద్ధిలో రాష్ట్రంలో జిల్లా అగ్రస్థానానికి ఎగబాకింది. మొన్నటి వరకు వివరాల నమోదులో వెనుకబడి 21వ స్థానంలో నిలవడంతో విమర్శలు వచ్చాయి. జిల్లాలో గత కొన్ని రోజులుగా అంతర్జాల సమస్యలు వేధిస్తుండటం.. ఏజెన్సీ ప్రాంతంలో నుంచి పాఠశాలల వివరాలు సరైన సమాయానికి రాకపోవడంతో వెబ్‌సైట్‌లో ఆయా పాఠశాలల వివరాలు నమోదు చేయడంలో ఇబ్బందులు వచ్చాయి. ఏజెన్సీ మండలాల్లోనే చాలా వరకు పెండింగ్ ఉండటం.. వెబ్‌సైట్‌లో పాఠశాలలకు సంబంధించిన సమగ్ర సమాచారం క్రోడీకరించకపోతే సర్కారు బడులకు నిధులు దూరమయ్యే పరిస్థితి వచ్చింది. ఈ విషయమై కిందటేడాది డిసెంబర్ 31న 'శాలసిద్ధిలో వెనుకబాటు' అనే శీర్షికన ఈనాడులో కథనం వచ్చింది. దీనికి స్పందించిన అధికారులు వివరాల నమోదులో వెనుకబడిన మండలాల అధికారులతో సమావేశమయ్యారు. అంతర్జాల సమస్యలు ఉన్న ప్రాంతాలకు చెందిన ఎంఐఎస్ కోఆర్డినేటర్లను జిల్లా కేంద్రానికి రప్పించారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు 1440 ఉండగా వీటిన్నింటి వివరాలను సంబంధిత ప్రొఫార్మా ఆధారంగా వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపర్చారు. ఉదయం, రాత్రి వేళల్లోనూ ఆయా మండలాలకు చెందిన పాఠశాలల సమగ్ర సమాచారాన్ని వెబ్‌సైట్‌లో నమోదు చేశారు. దీంతో ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 31 జిల్లాలో ఆదిలాబాద్ జిల్లా అగ్రస్థానికి చేరుకుంది. రెండో స్థానంలో 99శాతంతో మంచిర్యాల నిలవగా.. 96శాతంతో యాదాద్రి జిల్లా తృతీయ స్థానంలో ఉంది. నిర్మల్ జిల్లా 16వ స్థానంలో ఉండగా.. ప్రస్తుతం ఏజెన్సీలో నెలకొన్న పరిస్థితి కారణంగా కొమురంభీం జిల్లా అన్నింటికంటే చివరి స్థానంలో నిలిచింది. ఈ నెల 30వతేదీలోపు ఆయా పాఠశాలల వివరాలను కచ్చితంగా శాలసిద్ధి వెబ్‌సైట్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. ఆయా పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతులు, లేనివి తదితర పూర్తి వివరాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలుస్తాయి. వీటి ఆధారంగానే సర్కారు బడులకు నిధులు అవసరమైన నిధులు విడుదల చేసేందుకు ఆస్కారం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.



శాలసిద్ధిలో జిల్లాల స్థానాన్ని పరిశీలిస్తున్న సెక్టోరియల్ అధికారి గజేందర్, సిబ్బంది

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి

పాలనాప్రాంగణం, న్యూస్‌టుడే: అంధులకు చదువుకునేందుకు లిపిని కనుగొన్న లూయిస్ బ్రెయిలీ 209వ జయంతి వేడుకలను పాలనాప్రాంగణ సమావేశ మందిరంలో వికలాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకొన్నారు. ఈ వేడుకల్లో సంయుక్తపాలనాధికారి కె.కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అంధ చిన్నారుల చేత కేకును కోయించి అందరికి పంచిపెట్టారు. అంధులైన ఉపాధ్యాయులను సత్కరించారు. జేసీ మాట్లాడుతూ అంధులకు అన్ని విధాలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. జిల్లాలో అంధపాఠశాల ఏర్పాటుతో పాటు సదరం ధ్రువపత్రాల జారీకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు సీట్లు కేటాయించేలా తగు ఆదేశాలిస్తామని తెలిపారు. సమావేశంలో ప్రస్తావించిన అంశాలను పాలనాధికారిణి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. వికలాంగుల సంక్షేమశాఖ అధికారిణి మిల్కా మాట్లాడుతూ త్వరలో సదరం శిబిరాల్లో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి రిమ్స్ ఆసుపత్రిలో వైద్యులు, అధికారులతో కలసి సమావేశం ఏర్పాటుచేస్తామన్నారు. అంధ ఉపాధ్యాయులు సందీప్‌రెడ్డి, సతీష్, ఇంటర్ విద్యార్థి గంగాధర్ అంధులు ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరువు పెట్టారు. అనంతరం అందరికి భోజనం పెట్టారు. ఈ వేడుకల్లో పాలనాప్రాంగణ పర్యవేక్షకులు అరవింద్‌కుమార్, వికలాంగుల సంక్షేమ కార్యాలయ పర్యవేక్షకులు అంజలి, సర్వశిక్షఅభియాన్ సెక్టోరల్ అధికారి కందుల గజేందర్, వికలాంగ సంక్షేమ సంఘ నాయకులు పాల్గొన్నారు.



అంధచిన్నారి చేత కేకు కోయించి తినిపిస్తున్న ఐసీడీఎస్ పీడీ మిల్కా, చిత్రంలో జేసీ కృష్ణారెడ్డి

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

బోథ్: ఈ నెల 12న వివేకానంద జయంతి సందర్భంగా ప్యూపిల్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన మండలంలోని అన్ని పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలను నిర్వహించనున్నట్లు సొసైటీ సభ్యులు గురువారం తెలిపారు. స్థానిక ప్రగతి విద్యానికేతన్ పాఠశాలలో ఉదయం 9.30 గంటలకు పోటీలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రాజకీయాల్లో యువత పాత్రపై వ్యాసరచన పోటీలు, కుల వృత్తులు అంశంపై చిత్రలేఖనం పోటీలు ఉంటాయన్నారు. ఆసక్తి గల విద్యార్థులు సెల్.90143-04418, 95336-50208 నెంబర్‌లను సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి

24 గంటలు ఉచిత విద్యుత్తు అందరికి ఇవ్వాలి

ఆదిలాబాద్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు 24 గంటలు ఉచిత విద్యుత్తు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్తు అంటున్న ప్రభుత్వం సామాన్య ప్రజలపైనే భారం వేస్తుందన్నారు. అవసరం లేనప్పుడు ఉచిత విద్యుత్తు ప్రకటించడం ఎందుకని ప్రశ్నించారు. ఇదంతా వచ్చే ఎన్నికల కోసమేనని పేర్కొన్నారు. నిజంగా ప్రభుత్వానికి ధైర్యం ఉంటే ప్రతి ఇంటింటికి 24 గంటలు ఉచిత విద్యుత్తు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. పంటలకు గిట్టుబాటు ధర చెల్లించలేక, వందశాతం రుణమాఫీ చేయలేక రైతులకు అన్యాయం చేసిందన్నారు. ఈ కారణాలతోనే రాష్ట్రంలో 3,500 మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. సమావేశంలో పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు కుంటాల రాములు, బెజ్జంకి నర్సిములు, జిల్లా కార్యవర్గ సభ్యులు అరుణ్‌కుమార్, బుర్రి సట్వాజీ పాల్గొన్నారు.

పాఠశాలలు మూతపడకుండా చూడాలి: పాలనాధికారిణి

ఆదిలాబాద్ పాలనాప్రాంగణం, న్యూస్‌టుడే: జిల్లాలో ఆదివాసీ, గిరిజన విద్యార్థులు చదువుకునే పాఠశాలలు మూతపడకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ఆదిలాబాద్ పాలనాధికారిణి దివ్య పేర్కొన్నారు. గురువారం తన ఛాంబరులో విద్యాశాఖ, అధికారులతో వేర్వేరుగా సమీక్ష సమావేశాలు నిర్వహించారు. జిల్లాలో ఎక్కడెక్కడ పాఠశాలల్లో బోధనకు ఆటంకం కలుగుతుందో మండలాలు, యాజమాన్యాల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా పదోతరగతి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆయా గ్రామాలు, తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని సూచించారు. బోధనకు ఇబ్బందులు తలెత్తకుండా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ఉపాధ్యాయులను సర్దుబాటు చేసి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఈవో రవికాంత్, ఉపవిద్యాధికారి శ్యాంరావు, గిరిజన సంక్షేమ శాఖ డీడీ పోశం, ఆయా మండలాల ఎంఈవోలు పాల్గొన్నారు.



విద్యాశాఖఅధికారులతో మాట్లాడుతున్న పాలనాధికారిణి దివ్య

మత సామరస్యాన్ని చాటిన ముస్లిం నాయకుడు

అయ్యప్ప స్వాములకు మహాభిక్ష

సిరికొండ: సిరికొండ మండల కేంద్రంలో అయ్యప్ప స్వాములకు ఓ ముస్లిం నాయకుడు అన్నదానం చేసి మత సామరస్యాన్ని చాటారు. మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బషీర్ గురువారం అయ్యప్ప స్వాములకు హనుమాన్ ఆలయంలో మహాభిక్ష ఏర్పాటు చేశారు. ముస్లీం యువకులు, పెద్దలు స్వయంగా స్వాములకు వడ్డించారు. అనంతరం తాంబూలాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మతాల సారం ఒక్కటేనని, భక్తి మార్గంతోనే మనిషికి మంచి నడవడికతో పాటు ఆ దైవ కృప, సమాజంలో ఉత్తముడిగా ఉండేందుకు ఎంతో ఉపకరిస్తుందన్నారు. కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షుడు రాజన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు షబ్బీర్, బాబు, సునిల్, కైలాష్, యువకులు సాదిక్, నజీర్, జాహుల్, ఎండీ రసూల్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు



స్వాములకు తాంబూలం అందజేస్తున్న బషీర్



బంద్ ప్రభావంతో మూసి ఉంచిన వ్యాపార దుకాణాలు

జిల్లా బంద్ ప్రశాంతం

విద్యా, వ్యాపార కేంద్రాల మూసివేత ★ దళితులపై దాడులను సహించం ★ ర్యాలీ నిర్వహించిన నేతలు

శాంతినగర్: దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 71 సంవత్సరాలు అవుతున్నా దళితులపై అగ్రవర్ణాల దాడులు ఇంకా కొనసాగుతున్నాయని వాటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆదిలాబాద్ జిల్లా బంద్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. దళిత సంఘాల నాయకులు మొదటగా అంబేడ్కర్ కూడలికి చేరుకొని పంచశీల జెండా ఆవిష్కరించి బౌద్ధవందనం సమర్పించారు. అనంతరం నాయకులు దళితవర్గాలను ఉద్దేశించి మాట్లాడుతూ మహర్‌లు బ్రాహ్మణ పీష్వాలతో పోరాడి విజయం సాధించిన నేపథ్యంలో మహారాష్ట్రలోని బీమా కోరెగావ్ గ్రామంలో ఈనెల 1వ తేదీన దళితులు శాంతియుతంగా శౌర్యదివస్ నిర్వహించుకుంటే వారిపై దాడికి దిగి దళిత యువకుని ప్రాణాలను బలిగొనటం అమానుషమన్నారు. శాంతియుతంగా నిర్వహించే కార్యక్రమంలో అగ్రవర్ణాల వారు దాడులకు దిగడం అప్రజాస్వామిక మన్నారు. దళితుల సహనాన్ని పరీక్షిస్తే తగిన మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం దళిత సంఘాల నాయకులు, యువకులు జిల్లా కేంద్రంలో ర్యాలీగా తిరుగుతూ వ్యాపార దుకాణాలు, విద్యాసంస్థలను మూసివేయించారు. కొన్ని చోట్ల వ్యాపార దుకాణాల వారికి దళిత యువకులకు కొంత వాగ్వాదం జరగ్గా పోలీసులు కలుగజేసుకొని గొడవను సద్దుమణిగించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దుకాణాలు తెరవకపోగా నిత్యావసర వస్తువుల కోసం ప్రజలు కొంత ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇదిలా ఉండగా జిల్లాలోని ఉట్నూరు, ఇంద్రవెల్లి, తాంసి, జైనథ్, బేల ప్రాంతాల్లో ముందస్తు సమాచారం మేరకు వ్యాపార దుకాణాలు, విద్యాసంస్థలను బంద్ చేయించారు. ఇచ్చోడలో దళితవర్గాలు అంబేడ్కర్ చౌక్‌లో కూర్చుని నిరసన తెలిపారు. కాగా బోథ్‌లోని కొన్ని ప్రాంతాల్లో శుక్రవారం బంద్‌కు పిలుపునిచ్చారు. పోలీసులు ఎప్పటికపుడు దళిత సంఘాల నేతలను అనుసరిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో దళిత వర్గాల నేతలు రత్నజాడే ప్రజ్ఞకుమార్, దీపక్‌వాఘ్మారే, రాంచందర్ మహాత్మే, రవిజబాడే, శైలేందర్ వాఘ్మారే, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో మాట్లాడుతున్న దళిత సంఘాల నేతలు

అంగన్‌వాడీలు సమయపాలన పాటించాలి

బజార్‌హత్నూర్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీలు సమయపాలన పాటించాలని ఐసీడీఎస్ ఆదిలాబాద్, నిర్మల్ జిల్లా సమన్వయకర్త కస్తాల ప్రేమల అన్నారు. గురువారం ఆమె బజార్‌హత్నూర్ మండలంలోని దిగ్నూర్, గంగాపూర్, బొస్రా, దేగామ, గిర్నూర్, బజార్‌హత్నూర్‌లోని జవహార్‌నగర్ కేంద్రాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల రికార్డులు, సరుకుల తీరును పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందజేయాలని సూచించారు. అంగన్‌వాడీ మండల పర్యవేక్షకులు గైర్హాజరు కావడంతో ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీలత, స్థానిక అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

ఆదిలాబాద్

వైభవంగా బాజీరావుబాబా పుణ్యతిథి వేడుకలు

బేల, న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక గురువు, సంత్ బాజీరావు మహరాజ్ పుణ్యతిథి వేడుకలను గురువారం మశాల(బి)లో భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. గ్రామంలో మహరాజ్ పల్లకీ ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. ఇంటింటా బాబా పల్లకీకి పూజలు నిర్వహించారు. అనంతరం బాబా ముఖ్య శిష్యులు ఆధ్యాత్మిక ప్రవచనాలు చేశారు. కాళదహిహండీ నిర్వహించి అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు బండి సుజాత, గ్రామస్థులు, శిష్యులు బూబన్ దశరత్, గంభీర్, ఈశ్వర్‌దోటే, రమేష్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పిస్తున్న వైద్యురాలు విజయభార్గవి

జూనియర్ కళాశాలలో వైద్యశిబిరం

బేల, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురువారం బేల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేతృత్వంలో ఉచితవైద్య శిబిరం నిర్వహించారు. వైద్యురాలు విజయభార్గవి బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన విద్యార్థులకు మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య సంరక్షణ సదస్సులో ఆమె మాట్లాడారు. నిత్య జీవితంలో బాలికలు ఎదుర్కొనే శారీరక, ఆరోగ్య సమస్యల పై అవగాహన కల్పించారు. వారి సందేహాలను నివృత్తి చేయడంతో పాటు విలువైన సలహాలు, సూచనలు చేశారు. అనంతరం అధ్యాపకులకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సూర్యప్రకాష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గోకరూపోందర్‌రెడ్డి, అధ్యాపకురాలు రామాంజని, ఎఎన్ఎం లలిత, ఆరోగ్య మిత్ర రేఖ, ఆరోగ్య కార్యకర్తలు శీనివాస్, బాసిక్, బాలికలు పాల్గొన్నారు.



కాలనీలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

స్వచ్ఛతపై ముమ్మర ప్రచారం

ఆదిలాబాద్ అర్బన్: స్వచ్ఛసర్వేక్షణ్ కార్యక్రమాన్ని పురపాలకంలో అధికారులు ముమ్మరం చేశారు. ఈ నెల 8న ఆదిలాబాద్‌కు దిల్లీ నుంచి పరిశీలన బృందాలు రానున్న దృష్ట్యా పట్టణాన్ని స్వచ్ఛతగా ఉంచేందుకు కార్యాచరణ రూపొందించారు. ఇందులో భాగంగా గురువారం పట్టణంలోని రణదీవెనగర్ కాలనీలో అధికారులు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. కాలనీలో ర్యాలీగా ఇంటింటికి వెళ్లి స్వచ్ఛత గురించి వివరించారు. కార్యక్రమంలో కాలనీ కౌన్సిలర్ గేడం కవిత, పురపాలక కమిషనర్ మారుతి ప్రసాద్, ఆర్ఐ వెంకటేష్, సీఓలు గంగన్న, పండరి, పన్నాలాల్, సునీత, ఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీల అభివృద్ధికి పాటు పడాలి

శాంతినగర్, న్యూస్‌టుడే: ఆదివాసీ ప్రధాన్ విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు పాలనాధికారి దివ్యను గౌరవపూర్వకంగా కలిసారు. గురువారం జిల్లాకేంద్రంలోని కార్యాలయంలో ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తాము ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాల, సొసైటీ పనితీరు గురించి ఆమెకు విన్నవించారు. జిల్లాలో ఆదివాసీలు వెనుకబాటు తనంలో ఉన్నారని అర్హులైన వారికి ప్రభుత్వ ఫలాలు అందించి వారి అభివృద్ధికి పాటుపడాలని కోరారు. పాలనాధికారిని కలిసిన వారిలో సంఘం జిల్లా అధ్యక్షుడు కోవ మనోహర్, ప్రధానకార్యదర్శి తొడసం శాంతారావు, నాయకులు మెస్రం సత్యనారాయణ, కోవ పాండురంగ్, సిడాం భీంరావు తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో క్రీడాపోటీలు

ఆదిలాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: స్వామి వివేకానంద 155వ జయంతిని పురస్కరించుకొని ఈనెల 8 నుంచి 10వ తేదీవరకు క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మనోజ్ పవార్, జిల్లా నాయకులు కర్ణ, ప్రశాంత్, నిఖిల్, సచిన్ తెలిపారు. కబడ్డీ, ఖోఖో, రంగోలి, వ్యాసరచనలలో ఈ పోటీలు ఉంటాయని వివరించారు. ఆదిలాబాద్ పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

‘లంబాడాలకు ఏజెన్సీ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయొద్దు’

బేల: వలస లంబాడాలకు ఏజెన్సీ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయవద్దంటూ గురువారం తుడుం దెబ్బ ఆధ్వర్యంలో తహసీల్దార్ నందకిశోర్‌కు వినతి పత్రం అందజేశారు. ఎస్టీ కులధ్రువీకరణ, ఏజెన్సీ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం నిలిపివేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సలాందేవ్‌రావు, కార్యదర్శి మడావి జంగు, వివిధ ఆదివాసీ సంఘాల నాయకులు పూసం రాజేశ్వర్, అడ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అడుగడుగునా సమస్యలు


కుమార్‌పేట్ కాలనీలో శిథిలావస్థకు చేరుకొని ప్రమాదకరంగా మారిన సీసీ రోడ్డు

- శిథిలమైన రహదారులు, మురుగుకాల్వలు
- అవస్థలు పడుతున్న ప్రజలు
- కుమార్‌పేట్ కాలనీ దుస్థితి ఇది

కాలనీ సంఖ్య:	08
పేరు:	కుమార్‌పేట్
నివాసగృహాలు:	1000
జనాభా:	3500
ఓటర్లు:	1600
తాగునీటి నల్లాలు:	వెయ్యి

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే:

ఒకప్పటి ఆదిలాబాద్ ఇది. పురాతన పట్టణం అనగానే ఒకటిరెండు కాలనీలు గుర్తుకొస్తాయి. అందులో ఈ కాలనీ ఒకటి. పట్టణ నడిబొడ్డున ఉన్న కుమార్‌పేట్ కాలనీ. ఘనమైన చరిత్ర ఉన్న ఈ కాలనీలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. పేరుగొప్ప.. ఊరు దిబ్బ అన్న చందంగా మారింది. అనేక ఏళ్ల క్రితం నిర్మించిన సీసీ రహదారులు, మురుగుకాల్వలు శిథిలావస్థకు చేరాయి. అస్తవ్యస్తమైన రహదారులతో నడకే ఇబ్బందిగా మారిన ఈ కాలనీలో వాహనదారులు మరింత ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో నెలకొన్న సమస్యలపై ‘న్యూస్‌టుడే’ కథనం.

ఆదిలాబాద్ పట్టణంలోని అశోక్ రోడ్ నుంచి ఈ కాలనీ గుండా శివాజీచౌక్ వచ్చే ప్రధాన సీసీ రహదారిని ముప్పై ఏళ్ల క్రితం నిర్మించారు. అప్పట్నుంచి కొత్త రోడ్డుకు నోచుకోలేకపోయింది. దీంతో ప్రస్తుతం ఆ సీసీ రహదారి అనేక గుంతలు పడి దుర్భేద్యంగా తయారైంది. రోడ్డు మధ్యలో చీలికలు రావడంతో అటుగా వెళ్తున్న వాహనదారులు కింద పడుతున్న సందర్భాలున్నాయని కాలనీవాసులు చెబుతున్నారు. ఇప్పటికే చాలా మంది ఈ రోడ్డుపై నుంచి వెళ్తూ కిందపడిపోయారని.. చాలా ప్రమాదకరంగా మారిందని పేర్కొన్నారు. దీనికి తోడు పురాతన మురుగుకాల్వలు సైతం పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. నివాసాలకు దట్టంగా మురుగుకాల్వలు ఉండటం, వాటి నిర్మాణాలు కూలిపోవడంతో ఇళ్లలోకి మురుగునీరు వెళ్తోంది. దీంతో ఇళ్ల పునాదులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పలువురు చెబుతున్నారు. ఇప్పటికైన పట్టణంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

పలుమార్లు చెప్పినా పరిష్కరించడం లేదు



- అబ్దుల్‌రహమాన్, కాలనీవాసి

అశోక్ రోడ్ నుంచి శివాజీచౌక్ వెళ్లే సీసీ రోడ్డు చాలా ఏళ్ల క్రితం నిర్మించారు. దీంతో పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని ప్రమాదకరంగా మారింది. ఎగుడుదిగుడుగా ఉండటంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. కొత్తగా సీసీ రహదారి నిర్మించాలని పలుమార్లు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లాం. కానీ ఇప్పటి వరకు పరిష్కారం కావడం లేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఈ రోడ్డును బాగుచేయాలి.

ఇళ్లలోకి మురుగునీరు వస్తోంది



- రవి, కాలనీవాసి

కాలనీలో నిర్మించిన మురుగుకాల్వలు చాలా పురాతనమైనవి. ప్రస్తుతం అవి శిథిలావస్థకు చేరుకున్నాయి. ఈ నాళా ఇళ్లకు దట్టగా ఉండటంతో దానికి నిర్మించిన బండలు ఊడిపోయి మురుగునీరు ఇళ్లలోకి వస్తోంది. దీంతో చాలా ఇబ్బందులు పడాల్సివస్తోంది. కొత్తగా మురుగుకాల్వలు నిర్మించాలని ఇది వరకే ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లాం. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొత్తగా మురుగుకాల్వలు నిర్మించాలి.

నిధులు రాగానే పనులు చేపడుతాం



- జనగం సంగీత, కాలనీ కౌన్సిలర్

కాలనీలో మంత్రి జోగురామన్న సహకారంతో ఇప్పటికే కొన్ని సీసీ రహదారులు నిర్మించాం. మరికొన్ని రహదారులు, మురుగుకాల్వలు శిథిలావస్థకు చేరుకున్న మాట వాస్తవమే. వీటి స్థానంలో కొత్తగా నిర్మించేందుకు అధికారులకు ప్రతిపాదనలు సమర్పించాం. త్వరలోనే నిధులు వస్తాయి. అవి రాగానే నూతనంగా రోడ్లు, మురుగుకాల్వలు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషిచేస్తాం.

బయోమెట్రిక్ విధానం ద్వారానే సరకుల పంపిణీ

ఆదిలాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: వచ్చే నెల నుంచి చౌకధరల దుకాణాల్లో బయోమెట్రిక్ విధానం ద్వారానే సరకులు పంపిణీ చేయాలని మండల తహసీల్దార్ ప్రభాకర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఉప తహసీల్దార్ గజానన్ అన్నారు. గురువారం జైనథ్ తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రతి నెల 25 తారీఖు లోపు డీడీలు కట్టుకోవాలన్నారు. డీలర్లు మాత్రమే రావాలన్నారు. ఈ నెల 17న జిల్లా కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో పీఓఎస్ మిషన్లు అందజేస్తారన్నారు. డీలర్లు మాత్రమే రావాలన్నారు. వారికి పీఓఎస్ మిషన్లపై శిక్షణ కార్యక్రమం ఉంటుందని, అవగాహన కల్పిస్తారని చెప్పారు. ప్రతి నెల 16న మండల కేంద్రంలో డీలర్లకు సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ సమీర్ అహ్మద్, ఆర్ఐ సుదర్శన్, డీలర్లు పాల్గొన్నారు.


రేషన్ డీలర్లతో మాట్లాడుతున్న తహసీల్దార్ ప్రభాకర్

బేలలో బంద్ ప్రశాంతం

బేల, న్యూస్‌టుడే: మహారాష్ట్రలోని పుణెలో చెలరేగిన హింసాత్మక ఘటనను నిరసిస్తూ గురువారం దళిత సంఘాలు ఇచ్చిన బేల బంద్ పిలుపునకు స్పందన లభించింది. వ్యాపాలు స్వచ్ఛందంగా తమ దుకాణాలు మూసి మద్దతు ప్రకటించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు నాయకులు వెళ్లి వాటి మూయించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు బంద్ ప్రశాంతంగా కొనసాగింది. ఏలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టిబందోబస్తు నిర్వహించారు. అంబేడ్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు మస్కేతేజారావు మాట్లాడుతూ సామాజికంగా దళితులపై జరిగిన దాడి అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. శాంతియుతంగా దర్శనాలకు వెళ్లి యాత్రికుల పై దాడి చేయడం అమానుషమన్నారు. కార్యక్రమంలో సమతా సైనిక్‌దల్ సభ్యులు దుర్వస్ గౌండే, సుబోద్ కాంబ్లే, అంబెడ్కర్ మెమోరియల్ అసోసియేషన్ నాయకులు వికాష్‌కాంబ్లే, గజానన్‌మోడక్, మిలింద్‌కాంబ్లే, అజయ్ కాంబ్లే, దీపక్‌కాంబ్లే, సుబోద్‌కాంబ్లే, సిద్ధార్థముక్ పాల్గొన్నారు.


బేలలో మూసి ఉన్న దుకాణాలు

దళితులపై దాడులను నిరసిస్తూ రాస్తారోకో

బేల, న్యూస్‌టుడే: మహారాష్ట్రలో దళితులపై దాడులను నిరసిస్తూ జైనథ్ మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో గురువారం అంతర్రాష్ట్ర రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. మాల మహానాడు మండల అధ్యక్షుడు దాన్‌పెల్లి శ్రీకాంత్, పంచశీల అధ్యక్షుడు కె.భీంరావ్‌లు మాట్లాడుతూ మహారాష్ట్రలో చోటుచేసుకున్న ఘటనకు కారకులైన వారిని అరెస్టు చేయాలన్నారు. దళితులపై దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అంతకుముందు మండలంలో విద్యాసంస్థలను మూసివేయించారు. బంద్‌కు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాల సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఉదయ్ భాస్కర్, గ్రామ అధ్యక్షుడు చిల్క చిన్నన్న, దళిత సంఘాల నాయకులు కె. మనోజ్, హర్షవర్ధన్, శాలిక్, రత్నపాల్, సంజీవ్, చిల్క చిన్నన్న తదితరులు పాల్గొన్నారు.


అంతర్రాష్ట్ర రహదారిపై ధర్నా చేస్తున్న దళిత సంఘాల నాయకులు

ఆదిలాబాద్

నేటి నుంచి టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీలు

ఆదిలాబాద్ పట్టణం: సూరం అనసూయ స్మారకార్థం కచికంటి గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో అంబేడ్కర్ సంఘం, కాలనీవాసుల ఆధ్వర్యంలో టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మొదటి బహుమతి రూ.20 వేలు, రెండో బహుమతి రూ.10వేల అందించనున్నట్లు వివరించారు. పోటీలో పాల్గొనే జట్లు ఆటవస్తువులు తెచ్చుకోవాలని పేర్కొన్నారు.

సత్యసాయి నిలయంలో హోమియో సేవలు

★ ప్రతి ఆదివారం ఉచిత వైద్యశిబిరం

పాలనాప్రాంగణం, న్యూస్‌టుడే:

ఇప్పటికే రిమ్స్ ఆసుపత్రిలో నిత్యాన్నదానం, ప్రతి సోమవారం పాలనాప్రాంగణ ప్రజావాణి విభాగంలో అల్పాహారం పంపిణీ వంటి సేవలు చేపడుతున్న సత్యసాయి సేవా సమితి మరో సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పట్టణ శివారులోని కైలాస్‌నగర్‌లో ప్రతి ఆదివారం ఉచిత హోమియో వైద్యసేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రత్యేక వైద్యుల సహకారంతో వ్యాధులు తెలుసుకుని ఉచితంగా మందులు, మాత్రల పంపిణీ మొదలు పెట్టింది. మెల్ల మెల్లగా రోగుల సంఖ్య పెరుగుతున్నా ఈ సేవలను మరింత మంది సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.


కైలాస్‌నగర్‌లోని సత్యసాయిసేవానిలయం

ఎవరు సంప్రదించవచ్చంటే..

ప్రముఖహోమియో వైద్యులు డా.ప్రసాద్ వైద్యశిబిరం నిర్వహిస్తున్నారు. ప్రధానంగా ఈశిబిరంలో పార్శ్వపు తలనొప్పి, ముక్కుదిబ్బడ, రక్తహీనత, అస్తమా, మలబద్ధకం, కడుపులో మంట, కీళ్ల వాతం వంటి జబ్బులతో బాధపడేవారికి చికిత్సలు అందిస్తున్నారు. సంబంధిత రోగులకు అవసరమైన మందులు, మాత్రలు ఇస్తూ ఆరోగ్యపరిరక్షణకు ఉపయోగపడే సలహాలు, సూచనలు ఇస్తున్నారు. ఆయా వ్యాధులతో బాధపడేవారెవరైనా ఈ శిబిరానికి వయస్సులకతీతంగా రావచ్చని వైద్యులు చెబుతున్నారు. ఆయా సమస్యలతో బాధపడే వారు ప్రతి ఆదివారం సత్యసాయి సేవా నిలయానికి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగే వైద్యశిబిరానికి హాజరుకావచ్చు.

ఉచితంగా మందులిచ్చారు



- బి.కేశవ్‌రెడ్డి, కైలాస్‌నగర్

ఇంటికి దగ్గరలోనే సత్యసాయి సేవా కేంద్రం ఉండటం.. వైద్యశిబిరం నిర్వహిస్తున్నారని తెలిసి ఇక్కడకు వచ్చాను. కీళ్లనొప్పులు ఉన్నాయని తెలపగా. డాక్టరు పరీక్షించి మందులు, మాత్రలు ఉచితంగా ఇచ్చారు. ఆ మందుల ప్రభావంతో ఫలితం కనిపిస్తోంది. ఇకపై హోమియో వాడాలనుకుంటున్నాను. సత్యసాయివారి సేవలు బాగున్నాయి.

త్వరలో మరిన్ని సేవలు



- బొల్లు విలాస్, సత్యసాయిసేవాసమితి, కన్వీనర్

సేవా దృక్పథంతోనే ప్రజలకు ఉపయోగపడాలని హోమియోవైద్య సేవలను ప్రారంభించాం. వైద్యుడు ప్రసాద్ సైతం ఉచితంగా సేవలందించేందుకు ముందురావడం అభినందనీయం. ఇదే స్ఫూర్తితో త్వరలో ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీషు, పోటీ పరీక్షల తరగతులు ప్రారంభిస్తాం. సత్యసాయిభక్తుల, సమితి సభ్యులందరి సమిష్టి కృషి వల్లనే ఆయా సేవాకార్యక్రమాలను నిర్వహించగలుగుతున్నాం.

ఎలాంటి ఇబ్బందులు ఉండవు



- డా.ప్రసాద్, హోమియోవైద్యులు

హోమియో వైద్యంతో ఎలాంటి దుష్పరిణామాలు ఉండవు. అల్లోపతి వైద్యంతో పోల్చుకుంటే ఆయా వ్యాధులు నయం అయ్యేందుకు కొంత సమయం తీసుకున్నా... శాశ్వతంగా సమస్యలు లేకుండా చూసుకోవచ్చు. సత్యసాయి వారు చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో తనవంతుగా సహకారం అందించేందుకు ముందుకొచ్చాను. మా సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవచ్చు.


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తానాజీ

లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తానాజీ

ఆదిలాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్రంలో లంబాడ సామాజిక వర్గ కులానికి చట్టబద్ధత లేదని, ఎస్టీ గుర్తింపు హోదాని రద్దుచేయాలని తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుర్సింగె తానాజీ పేర్కొన్నారు. గురువారం జైనథ్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలకు చెందిన ఆదివాసీలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తహసీల్దార్ కార్యాలయం వరకు చేరుకొని తహసీల్దార్ ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తానాజీ మాట్లాడుతూ లంబాడా సామాజిక వర్గ కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చనందున వారి కుల, ఏజెన్సీ ధ్రువీకరణ పత్రాలను నిలుపుదల చేయాలని కోరారు. పాలక ప్రభుత్వాలు, అధికారులు జరిగిన తప్పిదాలను గుర్తించి దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎస్టీ జాబితా నుంచి తొలగించే వరకు పోరాటం సాగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గిరిజన మోర్చ అధ్యక్షులు ఉద్దె కిష్టు, రాయిసెంటర్ సార్‌మేడి కుమ్ర ఆనంద్‌రావ్, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం అధ్యక్షులు అర్క భీంరావ్, సర్పంచి పెందూర్ మోహన్, సంఘం నాయకులు నైతం సోము, మేస్రం రాంచందర్, కినాకే సత్యనారాయణ, మడావి ధర్మ, పర్చాకే శ్రీనివాస్, పెందూర్ భారత్, మడావి సోనేరావ్, తదితరులు పాల్గొన్నారు.


అంతర్రాష్ట్రీయ రహదారిపై ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మంద కృష్ణను విడుదల చేయాలి

శాంతినగర్, న్యూస్‌టుడే: ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపకుడు మందకృష్ణను విడుదల చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు జైనథ్ మండల కేంద్రంలో ప్రయాణ ప్రాంగణం చౌరస్తా అంతర్రాష్ట్రీయ రహదారిపై గురువారం ధర్నా నిర్వహించారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షుడు ఇరిగెల గంగన్న మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలుకు నోచుకోకపోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణమన్నారు. తెరాస ప్రభుత్వం అఖిల పక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. 23 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం సాగిస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మందకృష్ణను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నెల రాజలింగం, దుమాల దేవన్న, కొడిచెర్ల సుదర్శన్, బిక్కి సంతోష్, దుమాల రాకేష్, దుమాల స్వామి, కొడిచెర్ల లస్మన్న, కొడిచెర్ల స్వామి, ఇరిగెల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కంకర రహదారితో అవస్థలు

బేల, న్యూస్‌టుడే: మండలంలోని కరోణి(కె),(బి) గ్రామాలకు వెళ్లే రహదారి అధ్వానంగా తయారైంది. కంకర లేచి పోవడంతో రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. రహదారి గుండా ప్రయాణించాలంటే నిత్యం అవస్థలు పడాల్సి వస్తోందని ఆయా గ్రామాల గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్ని గ్రామాలకు రహదారులు నిర్మిస్తున్నట్లు మా గ్రామాలకు బీటీ రహదారికి నిధులు మంజూరు చేయాలని వారు కోరారు.


కంకర లేచిన కరోణి రహదారి

పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం కోసం కృషి

పుర అధ్యక్షురాలు రంగినేని మనీష

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: ఆదిలాబాద్ పురపాలకాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్న పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషిచేస్తామని పురపాలక అధ్యక్షురాలు రంగినేని మనీష అన్నారు. గురువారం పురపాలక కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కార్మికులకు ప్రత్యేక స్వచ్ఛ దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికులకు విధి నిర్వహణలో భాగంగా ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రతి నెలా సక్రమంగా వేతనాలు వచ్చేలా చర్యలు చేపడుతామని భరోసా ఇచ్చారు. కార్మికులకు అవసరమైన సౌకర్యాలు, మౌలిక వసతులన్నింటిని సమకూర్చుతామని హామీనిచ్చారు. చెత్త సేకరణకు త్వరలోనే కొత్త వాహనాలు వస్తాయని వివరించారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా ఈ నెల 8న పరిశీలన బృందాలు రానున్నాయని ప్రతి ఇంటికి స్వచ్ఛతపై అవగాహన కల్పించాలని సూచించారు. ఆయా వార్డులు, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పురపాలక ఉపాధ్యక్షుడు ఫారుఖ్‌అహ్మద్, పురపాలక కమిషనర్ మారుతి ప్రసాద్, ఈఈ వీరభద్రం, శానిటరి ఇన్స్‌పెక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



కార్మికులకు స్వచ్ఛ దుస్తులను అందజేస్తున్న పురపాలక అధ్యక్షురాలు మనీష, అధికారులు

రబీ పంటల్లో తెగుళ్ల యాజమాన్యంపై ఫోన్‌ఇన్

శాంతినగర్, న్యూస్‌టుడే: ఆకాశవాణి ఆదిలాబాద్ కేంద్రం ద్వారా 'రబీ పంటల్లో తెగుళ్ల యాజమాన్యం'పై వివరిస్తూ శుక్రవారం ఫోన్‌ఇన్ కార్యక్రమం ప్రసారమవుతుందని కేంద్రం కార్య నిర్వహణాధికారి రామేశ్వర్ కేంద్రె ఒక ప్రకటనలో తెలిపారు. కిసాన్‌వాణిలో భాగంగా రాత్రి 7.15 నుంచి 7.45 వరకు కార్యక్రమం ఉంటుందన్నారు. శ్రోతలు ఫోన్‌ద్వారా అడిగే ప్రశ్నలకు ఆదిలాబాద్ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) సాంకేతిక సహాయ మేనేజర్ ఎస్.కార్తీక్‌రెడ్డి సమాధానాలిస్తారన్నారు. రైతు శ్రోతలు 08732-230081, 230082 నెంబర్లకు ఫోన్‌చేసి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు.

గురుకుల విద్యార్థినికి అంబేడ్కర్ మెరిట్ స్కాలర్‌షిప్

● రూ.5వేల చెక్కును అందజేసిన కళాశాల ప్రిన్సిపల్

శాంతినగర్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో చదివిన విద్యార్థిని దుర్గం లావణ్యకు 2017 సంవత్సరానికి అంబేడ్కర్ మెరిట్ ఉపకార వేతనం అందుకుంది. గురువారం అందుకు సంబంధించిన రూ.5వేల చెక్కు, ప్రశంసాపత్రాన్ని ఆమె తండ్రి దుర్గం అమృత్‌రావుకు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎ.లక్ష్మి, వైస్‌ప్రిన్సిపల్ ప్రభుజ్యోతి అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ జన్నారం మండలం తపాల్‌పూర్‌కు చెందిన దుర్గం లావణ్య తమ పాఠశాలలో 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివిందన్నారు. 2016 సంవత్సరంలో రాసిన పదోతరగతి పరీక్షల్లో ఆమె 9.5 పాయింట్లు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. ఇందుగ్గాను అంబేడ్కర్ మెరిట్ స్కాలర్‌షిప్ స్వచ్ఛంద సంస్థ ఆమెను ఎంపిక చేసి నగదు బహుమతిని అందించినట్లు తెలిపింది. ప్రస్తుతం ఆమె హైదరాబాద్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఐఐటీ, నీట్ బైపీసీ మొదటిసంవత్సరం చదువుతోంది. విద్యార్థినులు ఉత్తమ ప్రతిభతో కళాశాలకు పేరు తెచ్చిందని కొనియాడారు.


విద్యార్థిని తండ్రికి రూ.5వేల చెక్కు, ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న ప్రిన్సిపల్ ఎ.లక్ష్మి


పాలనాధికారి చేతుల మీదుగా కాలసూచీని ఆవిష్కరిస్తున్న నాల్గవ తరగతి ఉద్యోగులు

నాల్గవ తరగతి ఉద్యోగుల కాలసూచీ విడుదల

శాంతినగర్, న్యూస్‌టుడే: తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లాశాఖ కాలసూచీ-2018ను ఆసంఘ నాయకులు గురువారం పాలనాధికారి దివ్య ఆవిష్కరించారు. మొదటగా పాలనాధికారికి సంఘ నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు మాట్లాడుతూ నాల్గవ తరగతి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. సంయుక్త పాలనాధికారి కృష్ణారెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండూరి గంగాధర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , జిల్లా అధ్యక్షుడు బి.నర్సింలు, ఉపాధ్యక్షులు రహ్మోతుల్లాఖాన్, సంతోష్, ఆనంద్‌రావు జిల్లా కార్యదర్శి ఎల్.సత్యనారాయణ, బి.నరేందర్, తదితరులు ఉన్నారు.

పాలనాధికారిణిని కలసిన తెలంగాణ జాగృతిసభ్యులు

పాలనాప్రాంగణం: పాలనాధికారిణి దివ్యను తెలంగాణ జాగృతి సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ జాగృతి జిల్లాఅధ్యక్షులు రంగినేని శ్రీనివాస్‌రావ్ జాగృతి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాల గురించి పాలనాధికారిణి వివరించారు. ఆమెను కలసినవారిలో జాగృతి సభ్యులు గోలి శంకర్, గంట ప్రమోద్, సాయి కృష్ణ, నూర్‌సింగ్ ఉన్నారు.

లంబాడీలను తొలగించే వరకు శాంతియుత ఉద్యమం

ఆదివాసీ సంఘాల నాయకుల స్పష్టీకరణ

ఇంద్రవెల్లి, న్యూస్‌టుడే: రాజ్యాంగం ప్రకారం ఆదివాసీ గిరిజన తెగలకు అందాల్సిన ప్రభుత్వ ఫలాలు, ఉద్యోగాలను దొడ్డిదారిన ఎస్టీ జాబితాలోకి వచ్చిన లంబాడీలను తొలగించే వరకు ఆదివాసీల ఉద్యమం శాంతియుతంగా కొనసాగిస్తామని ఆదివాసీల సంఘాల నాయకులు ప్రకటించారు. గురువారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద ఆదివాసీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల నాయకులు అర్క కమ్ము, కుడే కైలాస్, పుర్క బాపురావు, కోట్నాక్ బారిక్‌రావు, సీడాం తుల్సీరాం, మెస్రం నాగ్‌నాథ్, ఆత్రం భీంబాయి, మెస్రం తానుబాయి తదితరులు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన జీఓల ప్రకారం లంబాడీలు ఎస్టీ కాదని, వారిని వెంటనే ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించేవరకు తమ ఉద్యమం ఆగదని, ఆదివాసీలు శాంతియుతంగా ఉద్యమం చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ రోజు అమరవీరుల స్మారక స్థూపం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ఐదువేల మందితో ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించామని, ఉట్నూరు డీఎస్పీ, ఎస్సైల సూచనల మేరకు ర్యాలీని రద్దుచేసుకున్నామని గుర్తు చేశారు. ఈ రోజు నుంచి లంబడాలకు ఎస్టీ ధ్రువపత్రాలు, ఏజెన్సీ ధ్రువపత్రాలు జారీ చేయవద్దని 63 పేజీలతో కూడిన వినతిపత్రాన్ని అమరవీరుల స్తూపం వద్ద తహసీల్దార్ మామిడి శివరాజ్‌కు అందచేశారు. స్తూపం వద్ద డీఎస్పీ వెంకటేశ్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.


అమరవీరుల స్తూపం వద్ద ఆదివాసీలు

ఫలించిన పోలీసుల కృషి..

ఆదివాసీ గిరిజనులు భారీ సంఖ్యలో హాజరై లంబాడాలకు ఎస్టీ కుల ధ్రువపత్రాలు జారీని నిలిపివేయాలని చేపట్టే భారీ ర్యాలీ పోలీసుల కృషి వల్ల ర్యాలీ నిలిచిపోయింది. ఉట్నూరు డీఎస్పీ వెంకటేశ్, ఎస్సై గంగారాంలు ఆదివాసీల నాయకులు, పటేల్‌లతో ప్రత్యేకంగా మాట్లాడి 5 వెలకు పైగా వచ్చిన వందల మంది హాజరైనా సమస్య ప్రభుత్వ దృష్టికి వెళ్తుందని, అందుకోసం ర్యాలీ విరమించుకోవాలని కోరడంతో ఆదివాసీలు వారి మాటలకు విలువ ఇచ్చి ర్యాలీని విరమించుకోవడంతో పోలీసుల కృషి ఫలించిందని ఆదివాసీలు అన్నారు.

లంబాడీలకు కుల ధ్రువపత్రాలు నిలిపివేయాలి

ఇంద్రవెల్లి: గిరిజన తెగలోకి దొడ్డదారిన వచ్చిన లంబాడీలకు ఎస్టీ కుల ధ్రువపత్రాలు, ఏజెన్సీ ధ్రువపత్రాలు జారీ చేయొద్దని ఆదివాసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద తహసీల్దార్ మామిడి శివరాజ్ కు 63 పేజీల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 1950 నుంచి 1976 వరకు జారి చేసిన జీఓల తో పాటు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ప్రధాన్ సేవా సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి అర్క కమ్ము, ఉమ్మడి జిల్లా రాయిసెంటర్‌ల కోషాధికారి సీడాం తుల్సీరాం,ఆంద్ సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుడే కైలాస్, ఉమ్మడి జిల్లాల అమరవీరుల ఆశయ సాధన కమిటీ అధ్యక్షుడు పుర్క బాపురావు, జై ఆదివాసీ యువశక్తి జిల్లా అధ్యక్షుడు కోట్నాక్ బాపురావు, మండల శాఖ అధ్యక్షుడు మెస్రం నాగ్‌నాథ్, మహిళ నాయకురాళ్లు ఆత్రం భీంబాయి, తానుబాయిలు మాట్లాడుతూ ఆదివాసీలకు ప్రభుత్వం కల్పించిన జీఓలను రెవెన్యూ శాఖ అధికారులు డబ్బులకు కక్కుర్తి పడి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. తాము అన్ని జీఓలతో వినతిపత్రం అందచేస్తున్నామని, ఇక నుంచి కుల ధ్రువపత్రాలు, ఏజెన్సీ ధ్రువపత్రాలను జారీచేస్తే జరగబోయే సంఘటనలకు ప్రభుత్వంతో పాటు జిల్లా పాలనాయంత్రాంగం బాధ్యత వహించాల్సి ఉంటుందని డిమాండ్ చేశారు.

సహాయ నిరాకరణ ఉద్యమాన్ని ఆపేది లేదు

ఉట్నూరులో ఆదివాసీల నిరసన

ఉట్నూరు: లంబాడీ గిరిజనులను ఎస్టీ జాబితా నుంచి తొలగించేవరకు తాము చేపట్టిన సహాయ నిరాకరణ ఉద్యమాన్ని ఆపేది లేదని తుడుందెబ్బ రాష్ట్ర నాయకుడు వెడ్మబొజ్జు అన్నారు. ఈ మేరకు గురువారం ఆ సంఘం ఆధ్వర్యంలో ఉట్నూరు తహసీల్దార్ విశ్వనాథ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారులతో సమావేశాలు నిర్వహించింది కానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. ఇకనైనా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో తమ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. శాంతియుతంగానే తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. ఎవరు ఎంత రెచ్చగొట్టినా రెచ్చిపోకుండా ఉద్యమిస్తామన్నారు. ఏజెన్సీలో ఖాళీగాఉన్న పోస్టులను అర్హులైన ఆదివాసీలతోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మధు, గంగాధర్, హన్మంతు, భాగుబాయి, తిరుపతి, తొడసం రాధాబాయి, మరపబాదిరావు, వెడ్మభీంరావు, భీంబాయి, రాణి, మహేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.


సహాయ నిరాకరణ ఉద్యమంలో భాగంగా తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆదివాసీలు

కాలినడకన జంగుబాయి మాత వద్దకు

★ మొక్కులు తీర్చుకునేందుకు బయల్దేరిన భక్తులు

ఉట్నూరు గ్రామీణం, న్యూస్‌టుడే : సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట వేసే ఆదివాసీ గిరిజనులు తమ ఆరాధ్యదైవమైన జంగుబాయి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు కాలినడకన ప్రయాణమయ్యారు.


పూజలు నిర్వహిస్తున్న రాయిసిడాం వంశస్థులు

గురువారం ఉట్నూరు మండలంలోని లక్కారంకు చెందిన రాయిసిడాం వంశస్థులు కెరమెరి సరి హద్దుల్లోని జంగుబాయి దేవతకు పూజలు నిర్వహించేందుకు బయలుదేరారు. ముందుగా రాయిసిడాం వంశస్థులు లక్కారంలోని వారి ఇంటి ఆవరణలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వారందరూ సామూహికంగా పూజకు సంబంధించిన సామగ్రితో డోలు వాయిద్యాలతో కాలినడకన వెళ్లారు. ఈ కార్యక్రమంలో రాయిసిడాం ఇంద్రు, గోవింద్‌రావ్, శ్రీనివాస్, కిరణ్, రఘునాథ్‌తో పాటు పలువురు ఉన్నారు.


జంగుబాయి పూజల కోసం కాలినడకన వెళుతున్న ఆదివాసీలు

వైభవంగా పెన్‌గంగ జాతర

ఆదిలాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దుగా ఉన్న పెన్‌గంగా జాతర జనసంద్రంగా మారింది. ఏటా స్వామి రామానందమహారాజ్, యాదవ్‌రావు మహారాజ్‌ల స్మృత్యర్థం పుష్యమాస పౌర్ణమి సందర్భంగా ఐదురోజుల పాటు నిర్వహించే జాతర బుధవారం ప్రారంభమైంది. రథోత్సవం గురువారం కన్నుల పండువగా జరిగింది. జిల్లాలోని ఆదిలాబాద్, జైనథ్, బేల, భీంపూర్, తాంసి, తలమడుగు మండలాలతో పాటు మహారాష్ట్రప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. నదిలో పుణ్యస్నానాలు ఆచరించి మొక్కులు చెల్లించుకున్నారు. జాతర నిర్వహిస్తున్న మహారాష్ట్ర వైపున పిప్పల్‌కోటి పరిధిలో భక్తులు సేదతీరారు. అక్కడే గంగమ్మకు నైవేద్యం సమర్పించారు. పిల్లలు రంగురట్నాల్లో కేరింతలు కొడుతూ గిరికీలు కొట్టారు. సంప్రదాయంగా చెరుకు గడలు కొని రుచిచూశారు.. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో జాతర ప్రాంగణం కిక్కిరిసిపోయింది. నదీ తీరమంతా భక్తజనసంద్రంగా మారింది.

7న పీఆర్టీయూ జిల్లా సమావేశం

నర్సాపూర్(జి)(కుంటాల), న్యూస్‌టుడే: పీఆర్టీయూ జిల్లా కార్యనిర్వాహకవర్గ సమావేశం ఈ నెల 7న ఖానాపూర్‌లోని జేకే ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు నర్సాపూర్(జి) మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కార్గం ప్రవీణ్‌కుమార్, బారె శ్రీనివాస్‌లు తెలిపారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.వి.రమణరావు, నరేంద్రబాబుల ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశానికి ఎమ్మెల్సీలు పూల రవీందర్, జనార్దన్‌రెడ్డి, పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సరోత్తంరెడ్డి, చెన్నకేశవ్‌రెడ్డిలు హాజరవుతారని చెప్పారు.

నిరుద్యోగులకు శిక్షణతో పాటు ఉద్యోగం

బోథ్, న్యూస్‌టుడే: బోథ్ మండల పరిధిలోని ఆయా గ్రామాల నిరుద్యోగ యువతీ, యువకులకు తుల సుభాష్‌వెల్ఫేర్ సొసైటీ, ఆపోలో మెడిసిన్ సంస్థ ఆధ్వర్యంలో వృత్తి విద్యా కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు సొసైటీ అధ్యక్షుడు తుల అరుణ్‌కుమార్, సంస్థ ప్రతినిధి ప్రవీణ్‌లు గురువారం తెలిపారు. సామాన్య విధులు, ఫార్మసీ సహాయకులు, తదితర అంశాలపై అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ ఇచ్చి వసతి, భోజన సౌకర్యాలను ఉచితంగా కల్పించినట్లు పేర్కొన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు వందశాతం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. వివరాలకు సంస్థ ప్రతినిధి సెల్.79950-15045 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

జిల్లాలో పశుగణాభివృద్ధి వారసత్వ కేంద్రం

(మొదటిపేజీ తరువాయి) ప్రభుత్వ వాటా రూ.125 కోట్లు కాగా రాష్ట్ర ప్రభుత్వం రూ.40 కోట్లు వెచ్చించాల్సి వస్తుంది. అంకుశ్ అనే స్వచ్ఛంద సంస్థ మరో రూ.20 కోట్లు భరించేందుకు ముందుకు వచ్చింది. దీనికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని, కేంద్రం అనుమతితో పాటు నిధులు మంజూరు చేస్తే తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలో ఏర్పాటు చేయాలని మంత్రి జోగు రామన్న కేంద్ర మంత్రిని కలిసి ప్రణాళికను అందించారు.

అడవుల జిల్లాగా పేరుగాంచిన ఆదిలాబాద్ అంటే వాస్తవానికి అనేక రకాల పక్షులు, వివిధ జంతువులు ఉండాలి. కాని రోజు రోజుకు జంతువులు అంతరించి పోతున్నాయి.. కనువిందు చేసే పక్షులు, పరుగెత్తే జింకలు కనింపించకుండా పోయాయి. భూ విస్తీర్ణంలో అటవీ ప్రాంతం 33 శాతం ఉంటే మిగతా ప్రాంతంలో వాతావరణం పరిస్థితి ఒకేలా ఉంటుంది. అయితే మన జిల్లాలో ఒకప్పుడు 43 శాతం (7.15 లక్షల హెక్టార్లు) అటవీ విస్తీర్ణం ఉండేది. ప్రస్తుతం తగ్గిందని లెక్కలు చెబుతున్నాయి. చెట్లు ఎక్కువగా ఉంటే గాలిని శుభ్రం చేయడంతో పాటు వాతావరణ సమతుల్యాన్ని కాపాడతాయి. దీంతో పాటు నేలకోత, కాలుష్యాన్ని వరదలను తగ్గించే అవకాశం ఉంది. జంతుజాలం స్వేచ్ఛగా జీవించే అవకాశం ఈ మేరకు పర్యావరణ పరిరక్షణకు హరితహారం పథకం కింద ఇప్పటికే ప్రభుత్వం విడతల వారీగా కోట్ల మొక్కలు నాటించేందుకు నిధులు కేటాయించడంతో పాటు నాటించడం మొదలుపెట్టారు.

జంతు జాల పరిరక్షణలో ఉమ్మడి జిల్లా

పులుల పరిరక్షణకు ఇప్పటికే 892 ఎకరాల్లో కవ్వాల్ అభయరణ్యం ఏర్పాటు చేశారు. 136 ఎకరాల్లో ప్రాణహిత, 29 ఎకరాల్లో శివ్వారం అభయరణ్యాలు ఉన్నాయి. దీంతో పాటు అంతరించి పోయిన రాబందుల జాతి అంతరించిపోకుండా చర్యలు తీసుకున్నారు. పెంచికల్‌పేట మండలంలోని నందిగామ సమీపంలో వీటి ఉనికి కనబడటంతో వెంటనే వాటి రక్షణకు అటవీ శాఖ చర్యలు తీసుకుంది. దీంతో గతంలో అయిదారు ఉండే రాబందులు ఇప్పుడు 32కు చేరుకున్నాయని అధికారులు తెలిపారు. దీంతో పాటు జింకలు, దుప్పులు, తదితర వాటి సంరక్షణకు జన్నారంలో జింకల శరణాలయం కేంద్రం ఏర్పాటు చేశారు. జిల్లా మొత్తంలో 10వేలకు పైగా పలు రకాల జంతువులు ఉన్నాయి. వీటి సంరక్షణకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కేంద్రం సానుకూలంగా స్పందించి జిల్లాలో పశుగణాభివృద్ధి వారసత్వ కేంద్రం ఏర్పాటు చేస్తే మరిన్ని జంతువులను సంరక్షించేందుకు అవకాశం ఏర్పడుతుంది.

నగదు కష్టం.. మళ్లీ స్పష్టం

(మొదటిపేజీ తరువాయి) చెల్లిస్తున్నారు. మిగిలిన బ్యాంకులకు డబ్బుల సరఫరా కాకపోవడంతో అక్కడి ఖాతాదారులకు మరింత కష్టంగా ఉంది.

నెలరోజులుగా..

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని శివాజిచౌక్‌లో ఎస్‌బీఐ ప్రధాన కార్యాలయం నుంచే అన్నిబ్యాంకులకు నగదు సరఫరా అవుతుంది. ప్రస్తుతం ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలో కలిపి దాదాపు 183 వరకు బ్యాంకులు ఉంటాయి. ఈ బ్యాంకులన్నింటికి ఆదిలాబాద్ నుంచే నగదు సరఫరా అవుతుంది. రోజుకు రెండు జిల్లాలో కలిపి బ్యాంకులు, ఏటీఎంల ద్వారా దాదాపు రూ.35 కోట్ల వరకు నగదు లావాదేవీలు జరుగుతాయి. కాని వారం రోజులుగా నగదు కొరత తీవ్రంగా ఉండడంతో బ్యాంకుల్లో డిమాండ్‌కు సరిపడా నగదు ఇవ్వడం లేదు. నెల రోజులుగా పైనుంచి జిల్లాకు డబ్బులు సరఫరా ఆగిపోయిందని, ప్రత్యామ్నాయంగా హైదరాబాద్, మహరాష్ట్రలోని నాగ్‌పూర్ వంటి ప్రాంతాల నుంచి ఆదిలాబాద్‌కు నగదు తెప్పిచ్చుకొని ఖాతాదారుకు అందిస్తున్నామని బ్యాంకు అధికారులు పేర్కొంటున్నారు. అయితే కొన్ని బ్యాంకుల్లో మాత్రమే నగదు లభ్యమవుతోంది. కొరత దృష్ట్యా చాలాబ్యాంకులకు ఎస్‌బీఐ ప్రధాన కార్యాలయం నుంచి నగదు పంపిణీ కాకపోవడంతో ఇది ఆ బ్యాంకు ఖాతాదారులకు చుక్కలు చూపెడుతోంది. గురువారం నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో కొన్ని బ్యాంకుల్లో నగదు లభ్యమైంది. డిమాండ్‌కు సరిపడా కాకున్నా ఎంతో కొంత ఇచ్చి సర్ది చెప్పి పంపించారు. కొన్ని బ్యాంకులు ఇతర జిల్లాల నుంచి నేరుగా నగదు తెప్పిస్తు తమ ఖాతాదారులకు కొంతవరకు సహాయపడ్డాయి. కానీ చాలా బ్యాంకులు డబ్బుల్లేక ఖాళీగానే ఉన్నాయి.

ఏటీఎంలన్నీ ఖాళీ..

రెండు జిల్లాలో ఎక్కడ చూసినా ఏటీఎం ఖాళీగానే కనిపిస్తోంది. వారం రోజులుగా ఏటీఎం లలో డబ్బులు పెట్టకపోవడంతో జనం వచ్చి నిరాశతో తిరిగి వెళ్లిపోతున్నారు. ఆదిలాబాద్ పట్టణంలో 30కుపైగా ఏటీఎంలు ఉండగా ఏ ఒక్కదాంట్లోనూ డబ్బులు లేక మూసివేశారు. పట్టణంలోని శివాజీచౌక్‌లో ఎస్‌బీఐ ప్రధాన కార్యాలయం ఏటీఎంలో కొంత డబ్బువేసినా గంటకే అది అయిపోయింది. దీంతో డబ్బులు కోసం అక్కడ విపరీతమైన రద్దీనెలకొనగా కొందరికే నగదు అందడంతో మిగితా వారు నిరాశతో వెనుతిరిగారు.



నగదు లేదని ఏటీఎం నుంచి వచ్చిన చీటీలు బుట్టలో పడేసిన దృశ్యం



జైనూర్ మండలం కమ్మగూడ, పంగిడి నుంచి కిసాన్‌క్రెడిట్‌కార్డులతో ఆదిలాబాద్‌కు వచ్చి నగదు లేక నిరాశతో ఉన్న గిరిజన రైతులు

ఒకే వ్యాపారిపై ప్రేమ..

ఆదిలాబాద్ పట్టణంలోని రెండు పెద్ద బ్యాంకుల్లో వారం రోజులుగా ఒకే వ్యాపారికి రూ.కోట్ల డబ్బులు ఇస్తుండడంతో ఇతర ఖాతాదారులకు నరకంగా మారింది. పత్తి, స్థిరాస్తి వ్యాపారంలో పేరుగాంచిన ఈ వ్యాపారి బ్యాంకు అధికారులతో సఖ్యతగా ఉంటారనే ప్రచారం ఉంది. రెండేళ్ల కిందట నిర్మించిన తన పెద్దభవనంలో ఒక భాగాన్ని బ్యాంకుకు అద్దెకిచ్చి గత కొన్నిరోజులుగా అందరికంటే ఎక్కువగా రూ.కోట్ల నగదు ఇదే వ్యాపారి తీసుకుంటుడడంతో ఇతర ఖాతాదారులు డబ్బులు దొరకక ఇక్కట్లకు గురవుతున్నారని సమాచారం. పట్టణంలో పేరుగాంచిన ప్రధాన బ్యాంకులోనూ ఇదే వ్యాపారి రూ.కోట్ల నగదు డ్రా చేస్తున్నారని తెలిసింది. ఒక్కరికే ఇవ్వకుండా అందరికి కొంత కొంత ఇస్తే న్యాయం జరిగే అవకాశం ఉన్నా బ్యాంకులు ఆయనపై ఎందుకనో ప్రేమ కనబరుస్తున్నాయి. బ్యాంకర్ల తీరుతోనే ప్రజలు నగదు దొరక్క అష్టకష్టాలు పడుతున్నారనే విమర్శలున్నాయి. బ్యాంకర్లపై ఉన్నతాధికారుల అజమాయిషి లేకపోవడంతోనే మేనేజర్ల ఇష్టారాజ్యంగా మారిందని వినియోగదార్లు ఆరోపిస్తున్నారు.

రిజర్వు బ్యాంకులోనే నగదు కొరత..



ఈ విషయమై ఎస్‌బీఐ ఆదిలాబాద్ ప్రధాన కార్యాలయ చీఫ్ మేనేజర్ సునిల్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా రిజర్వు బ్యాంకు నుంచే నగదు సరఫరా ఆగిపోయిందని వివరించారు. అయినా కొన్ని రోజులుగా ఇతర ప్రాంతాల నుంచి నగదు తెప్పిస్తు ఖాతాదారులకు కొంత వరకు ఇబ్బంది లేకుండా చూస్తున్నామని తెలిపారు. వచ్చిన వారికి ఎంతో కొంత నగదు ఇస్తున్నామని వివరించారు. వారం రోజులుగా ఏటీఎంలలోనూ డబ్బులు కొరత ఉందన్నారు. రిజర్వుబ్యాంకు నుంచి నగదు వస్తే సమస్య తీరిపోతుందని తెలిపారు.

ఇంటి ఖర్చులకు డబ్బులు లేవు



సిరికొండ నర్సయ్య, విశ్రాంత ఉద్యోగి

మూడురోజులుగా తిరుగుతున్నా ఒక్క ఏటీఎంలో డబ్బులు లేవు. ఇంటి ఖర్చుకు డబ్బులు అవసరమని తిరుగుతున్నా. ఆదిలాబాద్ పట్టణమంతా తిరిగినా నిరాశే మిగిలింది.

పనులు ఆగిపోయాయి



గంద్రత్ ఆశన్న, కప్పర్ల, తాంసి

గ్రామంలోని ఇంట్లో వడ్రంగి పని చేయిచేస్తున్నాను. రోజువారిగా చెల్లింపులు చేయాలి. కాని ఏటీఎంలలో డబ్బులు లేకపోవడంతో పనులు ఆగిపోయాయి.

కిసాన్ క్రెడిట్‌కార్డులు వృథాగా మారాయి



విఠల్, లాండసాంగ్వి, ఆదిలాబాద్

నాకు కిసాన్‌క్రెడిట్‌కార్డు, ఏటీఎం ఉన్నా వృథాగా మారాయి. డబ్బులు లేకపోవడంతో చేన్లలో కూలీలకు డబ్బులు ఇవ్వలేకపోతున్నాం. దీనివలన కూలీలు లేక పత్తి తియ్యకపోవడంతో అమ్మలేకపోతున్నాం. ఇలా ఎన్నిరోజులు తిప్పలు పెడతారో అర్థం కాకుండా ఉంది.

రాయితీ యంత్రం రాదేమి?

(మొదటిపేజీ తరువాయి) చేస్తున్నట్లు పేర్కొనడంతో మండల వ్యవసాయాధికారులు నేరుగా రైతుల నుంచి దరఖాస్తులు తీసుకుంటున్నారు. ఇతర పరికరాలకు మాత్రం దరఖాస్తులు తీసుకోవడం లేదు. వాస్తవంగా ఆధునిక పరికరం కావాలనుకునే రైతులు ముందుగా దరఖాస్తు ఫారం నింపి, కావల్సిన పత్రాలతో మండల వ్యవసాయాధికారికి ఇవ్వాలి. ఆయన వాటిని పరిశీలించి సంతకం చేసి తిరిగి రైతులకు ఇస్తారు. వాటిని తీసుకెళ్లి సమీప మీసేవ కార్యాలయం ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి. మీసేవలో నమోదు చేసుకున్న తరువాత మీసేవ రశీదు జత చేసి తిరిగి దరఖాస్తును మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో కానీ, సంబంధిత డీలర్లకు కాని అందివ్వాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, ఏడీకి, తరువాత జేడీకి పంపిస్తారు. దరఖాస్తులు పరిశీలించి ఉత్తర్వులు మంజూరు చేయాల్సి ఉంటుంది. సంబంధిత డీలర్ల నుంచి లేదా ఒకేసారి మండల కేంద్రం నుంచి లబ్ధిదారులకు పరికరాలు పంపిణీ చేస్తారు. నిధులు విడుదల చేయకపోవడంతో అధికారులు సైతం పథకం గురించి పెద్దగా పట్టించుకోవడం లేదు.

భారీ యంత్రాలకే నిధులు

ప్రభుత్వ పథకాల అమలుకు కేటాయించిన నిధుల ఖర్చు మార్చి నుంచి మార్చి నెల వరకు (ఆర్థిక సంవత్సరం) ఉంటుంది. సీజన్ ప్రారంభంలో నిధులు కేటాయిస్తే, ఇప్పటి వరకు దీనిపై స్పష్టత రాకపోవడంతో నిధుల వ్యయంపై సందేహం నెలకొంది. ఏటా నిధులు మంజూరులో జాప్యం జరుగుతుండటంతో లక్ష్యం సాధనలో వెనుకబడిపోయి నిధులు మిగులుతున్నాయి. ఈ ఏడాది కేటాయించిన నిధులు ఇప్పటి వరకు విడుదల కాకపోవడం, వీటిలో ఎక్కువగా వ్యవసాయ యంత్ర పరికరాల సేవా కేంద్రాలకు (సీహెచ్‌సీ) కేటాయించడంతో లక్ష్యం పూర్తి అయ్యే అవకాశాలు తక్కువగా ఉంది. సి.ఎచ్.సి కింద ఆధునిక పరికరాలు పొందాలంటే బ్యాంకు రుణం తప్పనిసరి. మొత్తం యూనిట్ వ్యయంలో రాయితీ పోను మిగిలిన మొత్తం బ్యాంకు నుంచి తీసుకోవల్సి ఉంటుంది. ప్రభుత్వం విడుదల చేసే రాయితీని బ్యాంకు ఖాతాలకు విడుదల చేస్తారు. కేటాయించిన నిధుల్లో రూ.25 కోట్లు సిఎచ్‌సి లకే ఉన్నాయి. గత ఏడాది ఆర్థిక సంవత్సరం ముగింపులో నిధులు కేటాయించడంతో లక్ష్యం పూర్తి చేయడంలో అధికారులు హైరానా పడ్డారు. ఆర్‌కేవీవై నిధులు అసలు విడుదలనే కాలేదు.

పేరుకే కమిటీలు

లబ్ధిదారుల ఎంపికలో ఉన్నతాధికారుల నుంచి మొదలు శాస్త్రవేత్తల వరకు ఉన్నా.. ట్రాక్టర్ల మంజూరులో పైరవీలు చోటు చేసుకుంటున్నాయి. ఆయా మండలాల్లో పార్టీల నేతలకే మంజూరు అవుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గతంలో మండలానికి రెండు, మూడు మంజూరు కావడంతో వాటిని నేతలే తీసుకున్నారు. తక్కువ యూనిట్లు ఉన్న సందర్భంలో దరఖాస్తుదారులు ఎక్కువగా ఉంటే, లాటరీ పద్ధతిన మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు. కాని అధికారులు నేతల ఒత్తిళ్లకు తలొగ్గి వారు సూచించిన వారికే రాయితీ పరికరాలు ఇవ్వడం వల్ల రైతులు మండిపడుతున్నారు. ఈ ఏడాదైనా పరికరాల పంపిణీ పారదర్శకంగా చేపట్టాలని రైతులు కోరుతున్నారు. నిధులు కేటాయించినట్లుగా, ధరలు, రాయితీ ఖరారు, నిధుల విడుదల, తదితర వాటిని విడుదల చేస్తే.. సీజన్ ముగిసే లోగా నిర్దేశించిన లక్ష్యం మేరకు పరికరాలు రైతులకు పంపిణీ చేసే వీలుంది.

పరికరాలపై జీఎస్‌టీ ప్రభావం

ఆధునిక యాంత్రీకరణ పథకం కింద రైతులకు రాయితీపై పంపిణీ చేసే పరికరాలపై జీఎస్‌టీ ప్రభావం పడనుంది. ఈ కారణంగా ధరల నిర్ణయంలో జాప్యం జరుగుతోంది. ప్రధానంగా ట్రాక్టర్లు, ఇతర పరికరాలు కొన్ని 18 శాతం పన్ను పరిధిలోకి రాగా, ప్రధాన ముడి పదార్థాలన్నీ 28 శాతంలో ఉండటంతో ధరల పెంపు భారీగా ఉండే వీలుంది. ట్రాక్టరుతో పాటు, దానికి అనుబంధంగా వాడే పరికరాల ధరల్లో పెరుగుదల ఉండే అవకాశముంది. ఒక్కో పరికరంపై రూ.4వేల నుంచి 20 వేల వరకు పెరిగే అవకాశం ఉంది. వరి నూర్పిడి యంత్రం ధర లక్ష రూపాయిలు ఉండేది. ఇప్పుడు అది రూ.1.70 లక్షల వరకు చేరుకునే వీలుంది. రైతులకు ఇచ్చే ప్రతి యంత్రపరికరం ధరలు పెరిగే అవకాశం ఉండటం వల్ల రాష్ట్ర స్థాయిలో ధరల ఖరారు, రాయితీపై అధికారులు తర్జన భర్జన పడుతున్నారు. ఇప్పటికే బిందు, తుంపర్ల సేద్య పరికరాల ధరలు పెరగడం, పెంపు భారం రైతులపైనే మోపడంతో రైతులు పరికరాలు పొందడానికి ఆసక్తి చూపడం లేదు.

మీసేవ ద్వారానే

ఆశాకుమారి, జిల్లా వ్యవసాయాధికారి, ఆదిలాబాద్

జిల్లాల విభజన తరువాత తొలిసారిగా యాంత్రీకరణకు భారీగా నిధులు కేటాయించారు. గతంలో ఉమ్మడి జిల్లా మొత్తానికి రూ.13-15 కోట్లు వచ్చేవి కావు. అలాంటిది ఈ ఏడాది రూ.40 కోట్లు కేటాయించారు. నిధులు విడుదలలో జాప్యమైంది. పరికరాలకు సంబంధించి మీసేవ ద్వారా దరఖాస్తులు తీసుకుంటాం. ఇంకా కొంత స్పష్టత రావాల్సి ఉంది. సీహెచ్‌సి కేంద్రాలకు పరికరాలు ఇవ్వడం వల్ల గ్రామంలో ఉండే రైతులందరు ఉపయోగించుకునే వీలుంది.

ప్రతిభావంతులు.. ప్రభుత్వ పాఠశాల పిల్లలు



- సత్తా చాటి రాష్ట్ర, జాతీయ స్థాయిలకు ఎంపిక
- పలు అంశాల్లో రాణిస్తున్న లోకేశ్వరం విద్యార్థులు

లోకేశ్వరం, న్యూస్‌టుడే

వీరంతా 'పది' లోపు చదువుకుంటున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు. మొదటి నుంచి కార్పొరేటు పాఠశాలల్లో ఉన్నట్లు అన్ని వసతులతో కూడిన విద్యనభ్యసించలేదు. అయినా తమకు వచ్చిన విద్య, ఆట, పాటలపై మమకారాన్ని ఏనాడూ చంపుకోలేదు. వారిలో ఉన్న జిజ్ఞాసను పసిగట్టిన ప్రభుత్వ ఉపాధ్యాయులు వారిని అదే అంశంలో రాటుదేల్చి వదిలారు. అంతే వారు తమ సత్తాను చాటుతూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలకు ఎంపికవుతూ శభాష్ అనిపించుకుంటున్నారు. లోకేశ్వరం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులపై స్ఫూర్తి కథనం.



రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైన అవార్డు తీసుకుంటున్న విద్యార్థిని శ్రీనిష

ఆట కొత్తదైనా.. జాతీయ స్థాయికి ఎంపికైన 'శ్రీనిష'

ఆదా పరికరంతో ఆకట్టుకున్న ప్రశాంత్, సవిన్‌లు



విజ్ఞానమేళలో ఉపాధ్యాయుడు రాజేశ్వర్‌తో విద్యార్థులు ప్రశాంత్, సవిన్

కోణమాపినితో ఆకర్షింపజేస్తున్న రాణి, అవినయలు



విజ్ఞానమేళలో ఉపాధ్యాయుడు శేఖర్, నవీన్‌లతో విద్యార్థులు రాణి, అవినయలు

గణితంలో ప్రతిభ చాటిన 'సంతోష్'



తెలుగులో గొంతెత్తిన 'ఫయీమున్నీసా'



ఫయీమున్నీసాను అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

చీకటికి వెలుగయ్యారు.. అంధత్వాన్ని అధిగమించారు..!



చాయ్ తయారుచేస్తున్న ఫహీం

- ఒకరికొకరు అండగా.. కుటుంబానికి చేదోడుగా
- స్ఫూర్తిదాయకం.. అంధ సోదరుల ఆత్మవిశ్వాసం

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే

ఆ అన్నదమ్ములను చూసి చీకటే చిన్నబోయింది. వారి కంటిపాప నుంచి దూరమైన వెలుగు వారిలోని ఆత్మవిశ్వాసంతో సొబగులద్దుకుంది. కళ్లులేవనే చింతను వీడి ఒకరికొకరు అండగా నిలిచారు. కుటుంబానికి కంటిపాపయ్యారు. అందరూ కలిసి తమ తండ్రికి చేదోడుగా ఉంటూ హోటల్ నిర్వహణలో పాలుపంచుకుంటున్నారు. చిన్నచిన్న కారణాలను సాకుగా చూపి జీవితాలను నిర్లక్ష్యం చేస్తూ, కాలం వృథా చేస్తున్నవారికి తమ పనితీరుతో స్ఫూర్తిగా నిలుస్తున్నారు. వైకల్యాన్ని అధిగమిస్తూ ముందుకు సాగుతున్న అంధ సోదరులపై 'ఈనాడు- ఈటీవీ' కథనం.

ముగ్గురూ అంధులే..

అన్ని పనులూ వేసేస్తారు



గ్లాసులు శుభ్రం చేస్తూ..

ప్రభుత్వం ఆదుకోవాలి: ఫహీం



అంధులైన అన్నదమ్ములు వీరే..



అంధులు నిర్వహిస్తున్న హోటల్

చాలా ఏళ్లుగా పనిచేస్తున్నారు



విజయవర్ధన్, సానికుడు



- చూపులేకపోయినా.. పనులు చక్కబెడ్తున్నారు
- ఉద్యోగాల్లో రాణిస్తున్నారు

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే

మనం రోజూ నివసించే ఇంట్లోనే ఒక నిమిషం పాటు కళ్లుమూసుకొని నడవమంటే తత్తరపడతాం. ఏది ఎక్కడుందో గుర్తించలేక డీలాపడతాం. బాబోయ్.. చూపు లేకపోతే ఎలా పనిచేస్తామని ఆవేదన చెందుతాం. కాని వారు అంధత్వాన్ని చూసి బెంబేలెత్తిపోలేదు. ధైర్యంగా దాన్ని అధిగమించారు. ఉన్నత చదువులు అభ్యసించారు. ఉద్యోగాలను సాధించి తమ విధులను చక్కబెడ్తున్నారు. అంధత్వ పితామహుడు లూయీ బ్రెయిలీని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగుతున్న అంధ ఉద్యోగులపై 'న్యూస్‌టుడే' అందిస్తున్న కథనం.

వింటూ.. చేసేస్తారు



చెబుతూ పనిచేయిస్తారు

అవగాహన పెంచుకొని..



వ్యవసాయం ఆయనకో పండగ!

- 'పాలీహౌస్' పద్ధతుల్లో పంటల సాగు
- బిందు సేద్యం, సేంద్రీయ ఎరువులతో అధిక దిగుబడులు

దిలావర్‌పూర్, న్యూస్‌టుడే

సాగు నష్టాలను మిగిలుస్తూ ఎంతో మంది రైతుల ఉసురు తీస్తున్న తరుణమిది. వ్యవసాయం దండగా అంటూ నిట్టూరుస్తున్న పరిస్థితుల్లో కాలంతో పాటు మనం మారి ఆధునిక పద్ధతులను అవలంబిస్తే వ్యవసాయం ఓ పండగ అంటూ నిరూపించారు మండలంలోని గుండంపల్లి గ్రామానికి చెందిన రైతు కొమ్ముల బుచ్చారెడ్డి. ఆ రైతు విజయంపై 'న్యూస్‌టుడే' కథనం.

ఒకే చోట ఉన్న తన పదిహేను ఎకరాల వ్యవసాయ భూమిలో అన్ని రకాల పంటలను సాగు చేస్తూ ఉద్యానవన క్షేత్రంగా మార్చాడు. రసాయన ఎరువుల వాడకం వల్ల భూమిలో భూసారం తగ్గిపోతోందని గ్రహించి సేంద్రీయ ఎరువుల వినియోగంపై దృష్టి సారించి సత్ఫలితాలు పొందుతున్నారు. వర్మీ కంపోస్టు ఎరువు ... బడులు పొందుతున్నారు. ఇక రాయితీపై అందిస్తున్న బిందు సేద్యం, తుంపర్ల సేద్యం పరికరాలను ఈ విధానానికి మరింత ఉపయుక్తంగా మారుతాయి. దీంతో పాటే షెడ్డుపై భాగంలోంచి పొగమంచు మాదిరిగా తేమను అందించే ఫాగర్స్ సూక్ష్మ బిందు పరికరాలు అమర్చి ఉండటం చేత పంటలకు కావాల్సిన రీతిలో తేమ శాతాన్ని ఎప్పటికప్పుడు అందించే వీలుంది. ఈ పద్ధతుల్లో గత మూడు నెలలుగా టమాట, పాలకూర, మెంతి, కొత్తిమీర, మిర్చి, ...



పాలీహౌస్ వద్ద రైతు బుచ్చారెడ్డి

మంచి దిగుబడులు..

- కొమ్ముల బుచ్చారెడ్డి, రైతు గుండంపల్లి



పాలీహౌస్‌లో ఆకు కూరలు, టమాట పంటలు

సుమను గమనించారా..?



సృష్టి చక్కగా వ్యాఖ్యానం చేస్తుంది..



భయం వీడితే.. వేదిక మనదే..!



మామడ, న్యూస్‌టుడే

కొందరు చక్కగా పుస్తకాలు రాస్తారు. పెద్ద గ్రంథాలు రచిస్తారు. తెలియని విషయమంటూ ఉండదు. అందరిలో చక్కగా కలిసి పోతారు. అలాంటి వారిలోనూ కొంతమందికి వేదికపై ప్రసంగించమంటే చెమటలు పట్టేస్తాయి. రాజకీయాల్లో ఉన్న వారికి ఈ పరిస్థితి ఉంటే మహాకష్టం. యువతకైతే అదో పెద్ద నీరసమైన అంశం. ఈ వేదిక భయం(స్టేజ్ ఫియర్) పోవాలంటే కష్టమేం కాదు. మాట్లాడితే అనుకూల అంశాలు..మాట్లాడేందుకు భయపెట్టే ప్రతికూల అంశాలను దూరమయ్యేందుకు అనుభవజ్ఞుల అభిప్రాయాలతో 'న్యూస్‌టుడే' కథనం..

విద్యార్థి దశ నుంచే అలవాటు చేసుకోవాలి..

నిర్మల్‌కు చెందిన మడిపల్లి ...

వేదిక మీద భయం లేకుండా మాట్లాడాలంటే విద్యార్థి దశ నుంచే మాట్లాడటం అలవాటు చేసుకోవాలి. ...



దక్షిణామూర్తిని సన్మానిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్

- దక్షిణామూర్తి, -ఆకాశవాణి రేడియో సీనియర్ వ్యాఖ్యాత

సాధన చేస్తే అందరికీ సాధ్యమే..



-మురళీధర్, వ్యక్తిత్వ వికాస నిపుణుడు

ప్రస్తుతం చక్కగా మాట్లాడుతూ అందరి మన్ననలు అందుకునే వ్యాఖ్యాతలంతా ఆరంభంలో మైకు పట్టుకున్నప్పుడు చేతులు వణికిన వారే ఉంటారు. బాగా మాట్లాడటం అనేది పుట్టుకతో వచ్చే ప్రతిభేం కాదు. సాధన చేస్తే అందరికీ సాధ్యమే. సాధారణంగా మాట్లాడే ప్రతి ఒక్కరూ వేదిక నెక్కి ప్రసంగించొచ్చు. మంచి వక్తగా మారాలంటే ముందుగా ఏం మాట్లాడాలోనన్న విషయం తెలిసుండాలి. ఎలా మాట్లాడాలోనన్న పద్ధతి తెలియాలి. ఇతరులు బతిమాలితే బలవంతంగా వేదికనెక్కడం కాకుండా తమకు తాముగా వెళ్లాలన్న తపన ఉండాలి.

యువతకు కలిసొచ్చే అంశం...



... ఏదైనా ఉద్యోగానికి సంబంధించి ముఖాముఖిలో భయం కనిపించకుంటే.. అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పగలిగితే అధికారులను ఆకట్టుకోగలుగుతారు. ... వేదిక మీద వ్యాఖ్యాతగా రాణించేందుకు ... ఎంతో ఉపయోగపడుతాయి.

- అలవాటు చేసుకుంటే తడబాటు ఉండదు
- విద్యార్థి దశ నుంచే మొదలైతే 'మాట్లాడటం' సులువే



మామడ ప్రభుత్వ మాధ్యమిక కళాశాలలో వంద మంది విద్యార్థుల్లో మాట్లాడుతామని నిర్భయంగా ముందుకొచ్చిన వారు ఈ ఏడుగురే..

చూడండి ఎంత మందికి భయమో...

అవకాశం వస్తే వేదిక మీద మాట్లాడుతారా అని విద్యార్థులు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు కొందరిని ప్రశ్నిస్తే అబ్బో మావల్ల కాదన్న వారే 90 శాతానికి పైగా ఉన్నారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.

వంద మంది విద్యార్థులను అడిగితే..
- మా వల్ల కాదు..90
- మాట్లాడుతాం..07
- ప్రయత్నిస్తాం..03

50 మంది ఉద్యోగులను అడిగితే..
- భయంగానే ఉంటుంది..35
- మాట్లాడుతాం..10
- మాట్లాడేందుకు వెళ్లినా కాస్త తడబడుతాం..05

30 మంది రాజకీయ నాయకులను అడిగితే..
- బాగా మాట్లాడుతాం..15
- అసలే మాట్లాడలేం..12
- మామూలుగా మాట్లాడగలం..03



రాష్ట్రంలో ఎన్ఆర్ఐ పాలసీ అమలుచేయాలి

గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక ఆధ్వర్యంలో దీక్ష ★ మద్దతు తెలిపిన తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు రమణ

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: గల్ఫ్ బాధితుల సంక్షేమం కోసం అన్ని చర్యలు తీసుకుంటాం. కేరళ రాష్ట్రం తరహాలో ప్రత్యేకంగా మంత్రిత్వశాఖను ఏర్పాటు చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ దాన్ని ఆచరణలో విస్మరించారని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ ఆరోపించారు. రాష్ట్రంలో ఎన్ఆర్ఐ పాలసీని అమలుచేయాలని డిమాండ్ చేస్తూ గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని నటరాజ్‌నగర్ వైఎస్సార్ ఫంక్షన్‌హాల్‌లో గురువారం నిర్వహించిన ఒకరోజు దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేపట్టిన దీక్ష న్యాయబద్ధమైందని, ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. పాలసీని అమలుచేస్తే ఉపాధికోసం గల్ఫ్‌కు వెళ్లినవారు నష్టపోయినా, సమస్యల్లో చిక్కుకున్నా, ప్రాణాలు కోల్పోయినా, మోసపోయినా, ఆరోగ్య సమస్యలేర్పడినా న్యాయం జరుగుతుందన్నారు. ప్రత్యేకంగా గల్ఫ్ వలసల సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ. 1,000 కోట్లు కేటాయించాలన్నారు. దేశంలోనే ఆదర్శవంతమైన రాష్ట్రం, ప్రభుత్వమని చెప్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చే మార్చిలోపు ఈ నిధులను కేటాయించి చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. లేనిపక్షంలో కలిసివచ్చే పార్టీలతో రానున్న ఎన్నికల్లో తెదేపా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి ఈ నిధులను కేటాయిస్తుందని, గల్ఫ్ బాధితుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటుందని చెప్పారు. బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి పాటుపడే పార్టీ తెదేపాయే అన్నారు. తొలుత గల్ఫ్ దేశాల్లో మృతిచెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ మౌనం పాటించారు. సంఘ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గల్ఫ్‌కార్మికుల అవగాహన వేదిక అధ్యక్షుడు దొనికెని కృష్ణ మాట్లాడుతూ ఎన్ఆర్ఐ పాలసీ అమలైతే గల్ఫ్ బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం టామ్‌కామ్ ఆధ్వర్యంలో ఉద్యోగ నియామకాలు చేపట్టాలని సూచించారు. అందరికీ రేషన్‌కార్డులు, ఓటరు, ఆధార్‌కార్డులు కేటాయించాలని, గల్ఫ్‌లో ఉన్నారన్న కారణంతో తొలగించవద్దని పేర్కొన్నారు. గల్ఫ్‌లో మృతిచెందినవారి మృతదేహాలను స్వదేశానికి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని, ప్రత్యేకంగా అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని చెప్పారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక వ్యవస్థను ఏర్పాటుచేయాలన్నారు. ఈ డిమాండ్ సాధనకై చేపట్టిన ఈ ఆందోళన ప్రారంభమేనని, వీటిని మరింత ఉద్ధృతం చేస్తామన్నారు. జస్వంత్‌రెడ్డి, దొనికెని చిన్నయ్య, కోటపాటి నర్సింహనాయుడు, చాంద్‌పాషా, లోలం శ్యాంసుందర్, అయ్యన్నగారి భూమయ్య, మల్లారెడ్డి, పుప్పాల కృష్ణకుమార్, రాజన్న పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు రమణ

ప్రగతిభవన్ వీడితే ఇబ్బందులు తెలుస్తాయి

కార్యక్రమం అనంతరం స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రగతి భవన్, వ్యవసాయ ఫాంహౌజ్‌ను వీడితే ప్రజల కష్టాలు తెలుస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కుటుంబపాలన అమలవుతోందని, పలితంగా అభివృద్ధి అధోగతిలో ఉందన్నారు. రెండుపడకగదుల ఇళ్లు కేటాయిస్తామన్న ప్రభుత్వం ఇప్పటివరకు ఎంతమందికి ఇచ్చారో స్పష్టంచేయాలని సూచించారు. పూటకోమాట చెప్తూ కాలం వెళ్లదీస్తున్నారే తప్ప ప్రజా సమస్యలను పట్టించుకోవటం లేదని విమర్శించారు. అంతకుముందు జిల్లా నాయకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాతో సత్కరించారు. సమావేశంలో తెదేపా జిల్లా అధ్యక్షుడు లోలం శ్యాంసుందర్, పట్టణాధ్యక్షుడు గండ్రత్ రమేశ్, నాయకులు పూదరి నరహరి, షౌకత్, పూదరి బిట్టు తదితరులున్నారు.

గల్ఫ్ కార్మికుల సంక్షేమ పాలసీని తక్షణమే ప్రకటించాలి

– భాజపా కార్యవర్గ సభ్యుడు ధర్మపురి అరవింద్

నిర్మల్ పట్టణం: గల్ఫ్ కార్మికుల కోసం వెంటనే సంక్షేమ పాలసీని ప్రకటించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధర్మపురి అరవింద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రాత్రి జిల్లా కేంద్రంలో ఎన్ఆర్ఐ పాలసీ సాధన దీక్షలో ఉన్న దొనికెన కృష్ణకి నిమ్మరసం అందించి దీక్షను విరమింపజేశారు. దురదృష్టవశాత్తు గల్ఫ్‌లో మరణించిన వారి మృతదేహాలను వారి స్వస్థలాలకు చేర్చేందుకు వీలుగా శంషాబాద్ విమానాశ్రయంలో ప్రత్యేక వాహనాన్ని అందుబాటులో ఉంచుతానని పేర్కొన్నారు.


దీక్ష విరమింపజేస్తున్న అరవింద్

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

జైనథ్, న్యూస్‌టుడే: మద్యం మత్తులో పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటన జైనథ్ మండలం సాంగ్వి(కె) గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. ఎస్సై పుల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం.. సాంగ్వి(కె) గ్రామానికి చెందిన చుక్కటొట్ల మోహన్ (25) అదే గ్రామానికి చెందిన ఏనుగు గంగారెడ్డి వద్ద పనిచేస్తున్నారు. మోహన్ మద్యానికి బానిసయ్యారు. పెళ్లి కావాల్సి ఉందని మద్యం తాగొద్దని పలుమార్లు కొడుకుకు తండ్రి లస్మన్న నచ్చజెప్పారు. మోహన్ రోజులాగే గురువారం ఉదయం పనికి పోతున్నానని చెప్పి ఇంట్లో నుంచి బయలుదేరారు. తండ్రి సైతం కిరాణ దుకాణంలోకి వెళ్లారు. ఉదయం బయటకు వెళ్లిన మోహన్ మద్యం మత్తులోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడి ఇంటి ముందు పడి ఉన్నాడు. గమనించిన కుటుంబసభ్యులు ప్రైవేటు వాహనంలో రిమ్స్‌కు తరలించారు. అప్పటికే మృతి చెందారు. శవానికి పంచనామా నిర్వహించి, తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై వివరించారు.


మోహన్ మృతదేహం

లోక భూమారెడ్డిని కలిసిన కుర్సం నీలాబాయి

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు లోక భూమారెడ్డిని నూతనంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలిగా నియమితులైన కుర్సం నీలాబాయి మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం జిల్లా కేంద్రంలోని డెయిరీ కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర పదవి రావడం పట్ల ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.


పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుర్సం నీలాబాయి


కుంటాలలో గీతా యజ్ఞంలో పాల్గొన్న మహిళలు

ఘనంగా గీతా యజ్ఞం

కుంటాల, న్యూస్‌టుడే: మండల కేంద్రం కుంటాలలోని శ్రీకృష్ణవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో గురువారం గీతా యజ్ఞం ఘనంగా నిర్వహించారు. మహిళలు సామూహికంగా భగవద్గీతలోని 18 అధ్యాయాలను పఠించి పారాయణం చేశారు. అర్చకుడు మోనాజీ ఆధ్వర్యంలో పూర్ణాహుతి, యజ్ఞంతోపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు ఉపవాస దీక్షలు పాటించి పూజలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ సమితి అధ్యక్షుడు మురళి, గ్రామపెద్దలు గాండ్ల బాబు, గంగారాం తదితరులు పాల్గొన్నారు.


తాంసిలో మహిళ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు, ప్రత్యేకాధికారిణులు అలెక్య, రజని

మహిళలకు సావిత్రిబాయి పూలే ఆదర్శం

తాంసి, న్యూస్‌టుడే: సామాజిక కార్యకర్తగా, మహిళల చదువు కోసం నిరంతరం కృషి చేసిన సావిత్రిబాయి పూలే మహిళలకు ఆదర్శమని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా నాయకులు సూర్యకుమార్, కిష్టన్న అన్నారు. టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రం తాంసిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. బాలికలు చదువుపై దృష్టి సారించి, జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. అనంతరం మహిళ ఉపాధ్యాయురాళ్లను శాలువా, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల కార్యవర్గ సభ్యులు ఆశన్న, గంగాధర్, ప్రత్యేకాధికారిణులు అలెక్య, రజని తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చోడకు చేరుకున్న దిగంబర్ సాధు యాత్ర

ఇచ్చోడ: మధ్యప్రదేశ్ సోనగిరి నుంచి కర్నాటకలోని శ్రావణబెళగళంలో నిర్వహిస్తున్న జైన్‌మేళాకు యాత్ర చేపట్టిన దిగంబర సాధు సుధర్మ్ సాగర్ యాత్ర గురువారం ఇచ్చోడకు చేరింది. ఇక్కడ పలువురు సాధును దర్శించుకున్నారు. శ్రావణ బెళగళంలో 12 సంవత్సరాలకు ఒకమారు నిర్వహించే జైన్‌మేళాకు తరలివెళుతున్నట్లుగా ఆయన పేర్కొన్నారు. సైకిల్ రథయాత్ర వెనుక భాగంలో కూర్చుని గత నెల్లన్నర రోజు కిందట యాత్ర ప్రారంభించినట్లుగా తెలిపారు. మరో నెల రోజుల వరకు చేరుకుంటామన్నారు.


ఇచ్చోడకు చేరుకున్న దిగంబర సుధర్మ్‌సాగర్ సాధు

ఉత్సాహంగా 4కె రన్

పాల్గొన్న సినీ హీరో ప్రిన్స్ ✦ గ్రంథాలయాన్ని ప్రారంభించిన డీఈఓ

దస్తురాబాద్(కడెం), న్యూస్‌టుడే: గ్రామీణ్ సపోర్ట్ ఫౌండేషన్, దస్తురాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం ఉదయం నిర్వహించిన 4కె రన్ కార్యక్రమం సందడిగా సాగింది. సినీ హీరో ప్రిన్స్ ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ఫౌండేషన్ కన్వీనర్ నరేష్ కడారి, ఫౌండేషన్ సభ్యులు కడెంకు చెందిన ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ సేవకులు, దస్తురాబాద్, కడెం మండలాల విద్యార్థులు, యువకులు, గ్రామస్థులు ప్రిన్స్‌కు ఘనస్వాగతం పలికారు. మొదటగా ఫౌండేషన్ కృషితో ఏర్పాటుచేసిన గ్రంథాలయాన్ని నిర్మల్ జిల్లా విద్యాధికారిణి ప్రణీత హీరో ప్రిన్స్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం గోండుగూడకు 4కె పరుగును ప్రారంభించారు. యువతతో కలిసి హీరో ఈ పరుగులో పాల్గొన్నారు. దారిలేని గోండుగూడకు దస్తురాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో దారి ఏర్పాటైంది. గోండుగూడలో గిరిజనులు సంప్రదాయ గుస్సాడితో హీరో ప్రిన్స్, తదితరులకు స్వాగతం పలికారు. అక్కడ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యుల కృషితో గత రెండు నెలలుగా పాఠశాలకు వెళుతున్న ముగ్గురు విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు, దుస్తులను ప్రిన్స్, నరేష్ కడారి, గూడెంకు దారి వసతి కల్పించేందుకు భూమిని విరాళంగా ఇచ్చిన పేగంటి కుటుంబానికి చెందిన అన్నదమ్ముల చేతులమీదుగా అందజేశారు. గ్రామీణ్ సపోర్ట్ ఫౌండేషన్ కృషితో ఈగూడెం సమస్యలు వెలుగులోకి రావడం, గ్రామానికి దారి ఏర్పాటవడం, నీటివసతి తీరడం, పిల్లలు బడికి వెళ్లే అవకాశం కలుగడం సంతోషకరమని హీరో ప్రిన్స్ ఈసందర్భంగా అన్నారు. గూడెం పిల్లలు బాగా చదువుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం దస్తురాబాద్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో డీఈఓ ప్రణీత మాట్లాడుతూ.. గ్రామీణ్ సపోర్ట్ ఫౌండేషన్ ఛైర్మన్ కడారి నరేష్ విద్యాసంబంధ సమస్యలు తీర్చేందుకు, వసతుల కల్పనకు చేస్తున్న కృషిని అభినందించారు. సినీ హీరో ప్రిన్స్ సైతం నరేష్ కడారిని అభినందించారు. యువత మంచి మార్గాలను ఎంచుకోవాలన్నారు. పాఠశాల విద్యార్థులు, యువకుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపజేశాయి. ఎవరెస్టును అధిరోహించిన మాలావత్ పూర్ణ రావల్సి ఉన్నా చివరి నిమిషంలో రాలేకపోయారు. కార్యక్రమంలో సర్పంచి గంగామణి, ఎంఈఓ గోపాల్, ఎస్సై శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యుడు మల్లేష్ రెడ్డి, ఉప సర్పంచి కమలాకర్ గౌడ్, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా నాయకుడు భుక్యా రమేష్, ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాస్, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


గోండు గూడెం 4కె రన్‌లో పాల్గొన్న సినీ హీరో ప్రిన్స్

ఆనందమానందమాయె..

చిత్రంలో రెండు చేతులు జోడించి పట్టలేని ఆనందంతో నవ్వుతున్న వృద్ధుని చూశారా.. గురువారం దస్తురాబాద్ పంచాయతీ గోండుగూడెంకు వచ్చిన సినీ హీరో ప్రిన్స్ తమ మనుమరాలికి పుస్తకాలు, దుస్తులు అందజేసే చేతిలో చేయివేసి పలకరించడంతో ఈగిరిజన వృద్ధుని మోములో ఆనందం చిగురించింది. తమ గూడెనికి వసతులు మెరుగుపడడం, ఓ హీరో తమ గూడెంకు రావడం, చిన్నారులను చదివించేలా ప్రోత్సహిస్తుండడంతో గూడెం పెద్ద సోము పటేల్, గిరిజనులు ఇలా సంతోషం వ్యక్తంచేస్తు కనిపించారు.

– న్యూస్‌టుడే, దస్తురాబాద్ (కడెం)


చిన్నారి హీరో చేతిలో చేయి కలుపడంతో గిరిజన పెద్ద మోములో ఆనందం(తలపాగా వ్యక్తి)


ప్రిన్స్‌తో కలిసి గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న డీఈఓ ప్రణీత

గుట్ట మీది గ్రామం.. సమస్యల రాజ్యం

- మౌలిక వసతులు లేక తల్లడిల్లుతున్న పల్లెలు
- దశాబ్దాలుగా తీరని గిరిగ్రామాల కష్టాలు



గుట్టపై ఉన్న గిరిజన గ్రామం గిర్జాయి

బజార్‌హత్నూర్, న్యూస్‌టుడే

గిరిజన గ్రామాల ప్రగతి గాడిలో పడడం లేదు. గుట్టలపై ఉన్న గోండు గూడేలు, మధురా తండాల కష్టాలు వర్ణనాతీతం. మౌలిక సదుపాయాలు కరవై సమస్యలు రాజ్యమేలుతున్నాయి. మనకెందుకులే అన్నట్లుగా పాలకులు కేవలం ఎన్నికల సమయంలో వచ్చి హామీల వర్షం కురిపించి పదవులు పొందాక గ్రామాల మొహం చూడడం లేదు. అధికారులు నామమాత్రంగానే చుట్టపు చూపుగా వచ్చి వెళుతుంటారు. దీంతో పల్లె ప్రజల జీవనశైలిలో ఏమాత్రం మార్పు కనిపించడం లేదు. జిల్లాలోని గుట్టమీద ఉన్న గిరిజన గ్రామాలపై 'న్యూస్‌టుడే' కథనం.

బజార్‌హత్నూర్ మండలం భూతాయి(కె) పంచాయతీలోని ఉమార్డ గ్రామానికి చెందిన గిరిజనులు నిత్యావసర సరకులకు దాదాపు ఐదు కిలోమీటర్లు నడుచుకుంటూ గుట్ట దిగి కిందికి వచ్చి తీసుకెళ్తారు. అత్యవసర సమయంలో ఆసుపత్రికి వెళ్లాలంటే ఎడ్లబండ్లే వారికి అంబులెన్సులు అవుతాయి. నిత్యావసర సరకులే కాకుండా ఎలాంటి వస్తు సామగ్రి అయినా తీసుకెళ్లాలన్నా ఇదే పరిస్థితి. వేసవిలో నీటిఎద్దడి, వైద్యసేవల పరిస్థితి అంతంతే.





ఈ చిత్రం తలమడుగు మండలం రాత్నాపూర్ గ్రామ రహదారి. దాదాపు దశాబ్దకాలంగా ఈ గుట్ట మీది గ్రామానికి రహదారి సౌకర్యం లేక పోవడంతో పలు అవసరాల దృష్ట్యా ఇక్కడి గిరిజనులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. దాదాపు నాలుగు కిలోమీటర్లు నడుచుకుంటూ వచ్చి పనులు చేసుకొని తిరిగి మరో నాలుగు కిలోమీటర్లు నడిచివెళ్లాల్సిన పరిస్థితి వీరిది.

జిల్లాలోనే అత్యంత మారుమూల ప్రాంతాల్లో ఒకటి బజార్‌హత్నూర్ మండలం వాటి పల్లెలు, తండాలు. మహారాష్ట్రను ఆనుకుని ఉన్న మండలమిది. మహారాష్ట్రకి దగ్గరగా ఉండడం వల్ల మొదటి నుంచి మౌలిక వసతులు కరవయ్యాయి. ఇక గిరిజన గూడేలా సంగతి చెప్పనక్కర్లేదు. మారుమూల తండాలు కనీస సౌకర్యాలు లేక అల్లాడుతున్నాయి. విద్య, వైద్యం, విద్యుత్తు కనీస సదుపాయాలు, అవసరాలు తీరక గ్రామాల ప్రజలు ఆధునిక యుగంలో నాగరికతకు దూరమవుతున్నాయి.

కనీస వసతులు కరవు

మనిషి సుఖంగా బతకాలంటే మౌలిక వసతుల కల్పన అవసరం. తాగునీరు పరిశుభ్ర వాతావరణం, రహదారి, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాలు లేని గ్రామాలు బజార్‌హత్నూర్ మండలంలో ఇప్పటికి ఉన్నాయి. వినడానికి నమ్మశక్యంగా లేకపోయిన ఇది నిజం. మండలంలో ఇలాంటి గ్రామాలలో సుమారు 3 వేల మంది జనాభా ఉంటారు. ఏదైనా అత్యవసరం ఏర్పడితే అంతే సంగతులు.

గుట్టలెక్కని అధికారులు, నేతలు.

ఇన్ని అసౌకర్యాల మధ్య ప్రజలు జీవనం సాగిస్తున్నా పట్టించుకునే వారు లేరు. అధికారులు, నేతలు ఎన్నడు గుట్టలు ఎక్కిన దాఖలాలు లేవు. ఈ మధ్య రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గ్రామజ్యోతి పథకంలో భాగంగా బోథ్ శాసన సభ్యుడు రాఠోడ్ బాపురావ్ భూతాయి(కె) గ్రామపంచాయతీని దత్తత తీసుకోవడం విశేషం. అయినా వాటి స్థితిగతులు మారడం లేదు. రోగులు, గర్భినులు అత్యవసర చికిత్స అవసరమైన వారు రహదారులు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం వచ్చిందంటే కొండలు, కొనలు, వాగులు దాటుతు రావాల్సిందే.

సత్వర పరిష్కారానికి కృషి చేస్తున్నాం

- జగదీశ్వర్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి

మండలంలోని గిరిజన గ్రామాల స్థితిగతులపై అధ్యయనం చేస్తున్నాం. మా దృష్టికి వచ్చిన సమస్యలను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి(పీఓ) విన్నవించి సత్వరమే పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. త్వరలోనే రహదారుల అభివృద్ధి పథకాలను అమలు పరుస్తాం.

అడవుల జిల్లా ఆదిలాబాద్‌లో గుట్టలపై ఉండే గ్రామాలు

మండలం	గుట్టమీద గ్రామాలు
బజార్‌హత్నూర్	గిర్జాయి, డేడ్రా, ఉమార్డ, ఇంద్రానగర్, ఉమార్డ, బద్దునాయక్‌తాండ, మాన్కాపూర్
సిరికొండ	నేరడిగొండ(జి), చిన్నగొదుమల్లె, బురిసి గుట్ట, దర్మన్నపేట
ఇచ్చోడ	గుబ్బా
తలమడుగు	రత్నాపూర్
నేరడిగోండ	కొరిటికల్ మధురాతాండ, గొవింద్‌పూర్,
ఆదిలాబాద్ గ్రామీణం	ఖండలా, లోహర, కొత్తగూడ, రాజుగూడ

సిరికొండ మండలం బురుసిగుట్ట ధర్మన్నపేట వెళ్లే గ్రామాల దుస్థితి ఇదీ. ఈ గుట్టమీది గ్రామాలకు సరైన రహదారి సౌకర్యం లేక నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం ద్విచక్ర వాహనాలు వెళ్లలేని అధ్వాన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రానికి వారసంతకు రావాలంటే సుమారు మూడు కిలోమీటర్లు కాలినడకన రావాల్సిన పరిస్థితి.



వైభవంగా సువర్చలా హనుమత్ కల్యాణం



సువర్చలా హనుమత్ కల్యాణాన్ని జరిపిస్తున్న సనాతన భాగవత భక్త సమాజం

ఆదిలాబాద్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: మావల మండలం కైలాస్‌నగర్‌లోని భగవాన్ శ్రీసత్యసాయి మందిర్ ప్రాంగణంలో దేవతా కల్యాణ మహోత్సవాలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సనాతన భాగవత భక్త సమాజం గురువారం దంపతులచే సువర్చలా హనుమత్ కల్యాణాన్ని వైభవంగా జరిపించారు. అంతకుముందు సీతారామ, లక్ష్మణ, అంజనేయ ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ప్రభాత సేవ, వేదపారాయణం, తరంగములు, త్యాగరాజ కీర్తనలు, సుందరకాండ పారాయణం, మహాలింగార్చన, సూర్య నమస్కారాలు పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. మహోత్సవానికి కాలనీవాసులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. శుక్రవారం పార్వతి పరమేశ్వర కల్యాణం ఉంటుందని సమితి నాయకులు పేర్కొన్నారు.



కల్యాణాన్ని నిర్వహిస్తున్న దంపతులు

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

ఆదిలాబాద్ ఎల్‌డీఎం ప్రసాద్



కజ్జర్లలో మహిళలకు శిక్షణ పత్రాలను అందజేస్తున్న ఎల్‌డీఎం ప్రసాద్

తలమడుగు, న్యూస్‌టుడే: ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళాలు అన్నిరంగాల్లో రాణించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆదిలాబాద్ ఎల్‌డీఎం(లీడ్‌బ్యాంకు మేనేజర్) ప్రసాద్ అన్నారు. ఉట్నూర్ స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధిశిక్షణ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని కజ్జర్లలో మహిళ సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మహిళ సంఘ సభ్యులనుద్దేశించి ప్రసంగించారు. అగర్ బత్తి తయారీపై పది రోజులుగా శిక్షణ నిర్వహించడం అభినందనీయమన్నారు. శిక్షణతో మహిళలు ఐకేపీ ద్వారా మంజూరయ్యే స్త్రీనిధి రుణాలతో వ్యాపారం నిర్వహించి ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. ఇందులో శిక్షణ పొందిన ప్రతి మహిళకు బ్యాంకు ద్వారా రుణాలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తర్వాత శిక్షణకు సంబంధించిన పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి వెల్మ నారాయణరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు శార్దస్వామి, సంస్థ డైరెక్టర్ మంగీలాల్, ఆశన్న, సతీష్, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

సృష్టిలో అన్ని ప్రశ్నలకు జవాబు భగవద్గీత

ముగింపు సత్సంగంలో సతీష్‌భాయ్

ఆదిలాబాద్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మురళీకృష్ణ ధ్యాన మందిరంలో సత్సంగ్ అయోజన్ సేవాసమితి ఆధ్వర్యంలో గత మూడురోజుల నుంచి జరుగుతున్న సత్సంగం గురువారం సాయంత్రం ముగిసింది. ఈ సందర్భంగా సంత్ ఆసారాంబాపూ శిష్యుడు సతీష్‌భాయ్ భక్తులనుద్దేశించి ప్రవచించారు. ఈ సృష్టిలో అన్ని ప్రశ్నలకు భగవద్గీతలో జవాబులు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతిఒక్కరు భగవద్గీత పఠనాన్ని అలవాటు చేసుకోవాలని, జీవితంలో ఎదురయ్యే సమస్యలన్నింటిని అధిగమించే శక్తి కేవలం ఒక్క భగవద్గీతకే ఉందన్నారు. ఈ గ్రంథాన్ని రోజూ పఠించడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చన్నారు. మనసుకు ప్రశాంతతతో పాటు సమాజంలో ఒక మంచి వ్యక్తిగా గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం గీతలోని శ్లోకాలు పఠించి దాని భావార్థాలు వివరించారు. యోగ వేదాంత సమితి అధ్యక్షుడు పోచయ్య, సభ్యులు బి.దయాకర్, సత్యం, నర్సింగ్, వై.మాధవ్ రావు, బిపిన్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.





ప్రవచిస్తున్న సంత్ ఆసారాంబాపూ శిష్యుడు సతీష్‌భాయ్, హాజరైన భక్తులు

ముస్లిం వ్యక్తిగత చట్టంలో జోక్యం అంగీకరించం

7న పర్సనల్ లా కమిటీ బహిరంగ సభ



మాట్లాడుతున్న సభ నిర్వాహక కమిటీ అధ్యక్షుడు సయ్యద్ బషీర్‌అహ్మద్‌ఖాస్మి

ఎదులాపురం, న్యూస్‌టుడే: ముస్లిం వ్యక్తిగత చట్టంలో ప్రభుత్వాల జోక్యంను ఏ మాత్రం అంగీకరించమని ముస్లిం పర్సనల్‌లా బోర్డు కమిటీ అధ్యక్షుడు, కన్వీనర్‌లు సయ్యద్ బషీర్‌ఖాస్మి, మొహ్మద్ ఫారూఖ్‌అహ్మద్ ప్రకటించారు. స్థానిక పాత్రికేయ ప్రాంగణంలో వారు గురువారం మాట్లాడుతూ ఈ వ్యక్తిగత చట్టంలో ఎటువంటి మార్పులను ముస్లిం సమాజం సహించదన్నారు. త్రిపుల్ తలాఖ్ విషయంలో కేంద్ర ప్రభుత్వం చేయదలుచుకున్న చట్టం ముస్లింల మనోభావాలు దెబ్బతీసేలా ఉందని మండిపడ్డారు. ఈ విషయమై ఈనెల 7న ఈద్గామైదానంలో జరపతలపెట్టిన బహిరంగ సభను మావల పంచాయతీలోని చిలుకూరి గార్డెన్‌లోకి మార్చినట్లు, సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ మార్పును గమనించాలని సూచించారు. ఈ బహిరంగ సభలో ముస్లిం పర్సనల్‌లా కమిటీ రాష్ట్ర చైర్మన్ అసదుద్దీన్ ఓవైసీ, ఇతర ముస్లిం మతపెద్దలు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. దీనికి ఉమ్మడి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవడానికి అందరూ ఐక్యంగా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో హాజీ యూనుస్, మౌలానా అబూబకర్, షాహిద్‌ఖాన్, సయ్యద్ కలీమ్, మొహ్మద్ రోహిత్, సలీమ్‌ఉద్దీన్, మున్నా ఖాజీ, హాఫీజ్ మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

BANK EXAMS
REASONING

After the introduction of prelims and mains, the regular models in the above said scoring topics were shifted to prelims. Very few questions, that too new and different questions from these topics were given in the mains. Thus making it very difficult for the students to score in this reasoning section. Today, let us discuss about the latest changes in the reasoning section.

CODED INEQUALITIES

(Old Pattern):

Model-I:

Some statements given followed by two or three conclusions. For example:

1. Statement: E > A = B ≥ C ≤ H > N

Conclusions: I. E > N II. C < E

Solution:

As two opposite symbols are there between E and N, no relation can be established between E and N. So, I does not follow. From the statements as E > C is true, obviously C < E also follows. So, only conclusion II follows.

Model-II:

In this model, the meanings for the symbols will be given. First we should convert the symbols according to their meanings and then start solving the questions.

For example:

A@B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A # B means 'A is neither greater nor smaller than B'

A $ B means 'A is not smaller than B'

A © B means 'A is neither smaller nor equal to B'

1. Statements: E$V, K#V, K©P, W@P, W#X

Conclusions: (i) X ★ V (ii) W # K

Solution:

Here @ stands for ≤, ★ stands for <, # stands for =, $ stands for ≥, © stands for >.

Statements: E ≥ V, K = V, K > P, W ≤ P, W = X.

Conclusions: (i) X < V (ii) W = K

By combining the above statements, we get

E ≥ V = K > P ≥ W = X

From this as V > X follows ⇒ X < V also follows

As K > W follows W = K does not follow.

New Pattern

Now let us discuss in detail about the new patterns in this topic. The major differences between the old pattern and new pattern is that in the old pattern we used to have a set of 5 questions but where as in the new pattern each question is of a different type and that to at the most only 2 or 3 questions used to be given.

For example:

1. Which of the following elements replace the question marks in that order in the given expressions to make the expressions A ≤ B and B > C definitely true?

? ≤ ? = ? < ? ≥ ? ≥ ?

1) D, A, C, E, B, F 2) F, B, E, C, A, D

3) C, D, E, B, F, A 4) D, C, B, E, A, F

5) D, C, E, F, B, A

Solution:

For these type of questions students should always go through each choice, making it time consuming.

In the last few years reasoning section has seen major changes. The difficulty level in reasoning section has tremendously increased, and it has been increasing year on year by introducing new models. Earlier this section used to be considered as the scoring area where in students could easily score around 20 questions from these topics which were regular feature in the paper. (Coded inequalities (5), Coding decoding (5), Input and output (5), Syllogisms (5)).

ప్రతిభ

'yap lap map' would mean...?



Writer:
G.Shashi Kumar
Subject Expert

From Choice (1) A ≤ B is false as there are two opposite symbols between A and B it cannot be the answer.

Choice (2) if false, as two opposite symbols are there, no relation can be established.

Choice (3), C ≤ D = E < B ≥ F ≥ A, from this A ≤ B as well as B > C both follow.

Ans: Choice (3)

2. Which of the following symbols replace the question marks in that order in the given expressions to make expressions K < V and Z ≥ S definitely true?

U ? W ? S ? K ? Z ? V

1) >, ≥, =, <, ≤ 2) ≤, <, =, ≥, <

3) ≥, >, =, ≤, < 4) <, ≤, =, ≥, <

5) =, ≤, <, ≥, >

Solution:

From Choice (1), K < V is true but Z ≥ S is false.

From Choice (2) no relation can be established between K and V

From Choice (3), both the conclusions K < V and Z ≥ S are true.

Ans: Choice (3)

3. Which of the following set of symbols should replace the question marks in that order in the given expression in order to make the expressions X > S and A ≤ X are definitely false?

"T ≥ S ? V ≥ X; S = L ≤ D ? A"

1) >, = 2) ≥, > 3) <, ≥

4) ≥, = 5) None

Solution:

From Choice (1), we have

T ≥ S > V ≥ X, S = L ≤ D = A

Combining the two statements

X ≤ V < S = L ≤ D = A

From this both the conclusions X > S and A ≤ X are definitely false.

Ans: Choice (1)

Set - 1

This model is a combination of model-II of the old pattern and model-I of new pattern.

For example:

A @ B means 'A is not greater than B'

A ★ B means 'A is neither greater than nor equal to B'

A $ B means 'A is neither smaller than nor equal to B'

A % B means 'A is not smaller than B'

A # B means 'A is neither greater than nor smaller than B'

1. Which symbol should come in place of question mark (?) in the given expression so as to make the conclusion D ★ O definitely true?

N $ O % M ? P % D ★ Q

1) # 2) % 3) $ 4) ★ 5) @

Solution:

In this @ means ≤, ★ means <, $ means >, % means ≥ and # means =



First one should convert the statements according to the information given,

N ≥ O ≥ M ? P ≥ D < Q

D ★ O means D < O, in order to make D < O true the symbol that has to be replaced is $.

Ans: Choice (3)

2. In which of the following statements both the conclusions A $ D and F @ B definitely false?

1) B % M # F ★ A $ Q # D

2) D $ F # A $ L # K % B

3) M $ F @ D @ B # K ★ A

4) D % Q $ F # A @ B @ T

5) None of these

Solution:

The conclusions A > D and F ≤ B should be definitely false.

From (1), we have A > D is true. So (1) cannot be the answer.

From (2), we have A < D and F > B, hence the conclusions A > D and F ≤ B definitely false.

Ans: Choice (2)

CODING & DECODING

(Old Pattern):

In this topic one can witness huge variation from one exam to the next examination. Some surprise element is being introduced every time, let us have a glance through these changes.

Earlier this model used to be a regular feature in the bank exams where the students can rely upon this model for five marks.

For example:

According to a certain code,

	Sentences	Codes
1	focus on your goal	lap tap cap gap
2	successful people have goal	sap pap lap zap
3	people depends on happiness	gap sap yap map
4	your happiness have memories	pap nap tap yap

1. 'Focus have memories' would be written as

1) sap pap tap 2) cap lap yap

3) pap map cap 4) map zap nap

5) pap nap cap

Solution:

Comparing (1) & (2), the code for 'goal' is 'lap'. From (1) & (3), the code for 'on' is 'gap'. From (1) & (4) the code for 'your' is 'tap'. From (1) the code for 'focus' is 'cap'.

Similarly, we can find the codes for the other words. The codes for the remaining words is as follows: people-sap, have-pap, successful-zap, happiness-yap, depends-map, memories-nap.

The code for 'Focus have memories' is 'cap pap nap'.

Ans: Choice (5)

2. 'yap lap map' would mean

1) happiness on goal

2) people goal happiness

3) successful depends focus

4) goal depends happiness

5) None of these

Solution:

'yap lap map' is the code for 'happiness goal depends'.

Ans: Choice (4)

Condition based:

This model is frequently given in clerical examinations.

In this some elements will be given in row-I, and their corresponding codes in row-II.

Below this table some conditions will be given followed by questions.

Study the following information carefully and answer the questions given below it.

Digits in the numbers are to be coded as follows:

Digit	4	7	1	8	2	6	0	9	3	5
Code	W	R	Q	M	D	U	K	E	Z	I

Following conditions are to be observed:

(i) If the first digit is even and the last digit is odd-prime, they are to be coded as # and © respectively.

(ii) If the first digit is odd and the last digit is zero, then they are coded as & and @.

(iii) If '0' is preceeded by even and followed by prime then '0' is coded as ★ and the codes of first and last digits in the number will interchange.

(iv) If '0' is preceeded by odd (non-prime) and followed by even (non-prime) then '0' is coded as '$' and the codes of first and last digits in the number will interchange.

Note:

★ 0 (Zero) is not considered as either even or odd.

★ If no condition is being followed then the codes for the digits are according to the given table.

1. 20375826

1) #KZRIMD© 2) U★ZRIMDD

3) UKZRIMDD 4) D★ZRIMDU 5) None

Solution:

This satisfies condition (iii), hence the code for 20375826 is U★ZRIMDD.

Ans: Choice (2)

2. 35724910

1) ZIRDWEQ& 2) @IRDWEQ&

3) &IRDWEQ@ 4) &IRDWEQK 5) None

Solution:

This satisfies condition (ii), hence the code for 35724910 is &IRDWEQ@.

Ans: Choice (3)

(To be continued...)

టీఆర్‌టీ-2017

సోషల్ (చరిత్ర)

ప్రతిభ

★ సిక్కు జాతి రాజ్య స్థాపకుడు?
1) రంజిత్ సింగ్ 2) అర్జున్ సింగ్
3) గోవింద్ సింగ్ 4) గురునానక్ **జవాబు: 4**

★ జహంగీర్ చేతిలో ప్రాణాలు పోగొట్టుకున్న సిక్కు మత గురువు?
1) తేజ్‌బహదూర్ 2) అర్జున్‌సింగ్
3) గోవిందసింగ్ 4) గురు అంగద్ **జవాబు: 2**

అక్బర్ రూపొందించిన సైనిక విధానం ఏది..?

మొగలుల సామ్రాజ్యం

1. బాబర్‌కి, రాణా సంగ్రామ్‌సింగ్‌కి మధ్య జరిగిన యుద్ధం ఏది?
1) చందేరి యుద్ధం 2) మొదటి పానిపట్టు యుద్ధం
3) గోగ్రా యుద్ధం 4) కాణ్వా యుద్ధం

2. భారతదేశంలో మొగలుల పరిపాలనా కాలాన్ని గుర్తించండి.
1) క్రీ.శ. 1526-1857 2) క్రీ.శ. 1206-1526
3) క్రీ.శ. 1605- 1857 4) క్రీ.శ. 1556-1707

3. బాబర్‌ను భారతదేశంపై దండయాత్రకు ఆహ్వానించిన పంజాబ్ గవర్నర్ ఎవరు?
1) ఇబ్రహీం లోడి 2) మహ్మద్ లోడి
3) నస్రత్ షా 4) దౌలత్‌ఖాన్ లోడి

4. బాబరునామా గ్రంథ రచయిత?
1) అబ్దుల్ హమీద్ లహరీ 2) గుల్‌బదన్ బేగం
3) అబుల్ ఫజల్ 4) బాబర్

5. బాబర్ భారతదేశంపైకి దండెత్తేనాటికి దక్షిణ భారతదేశంలో ఉన్న గొప్ప హిందూ రాజ్యం ఏది?
1) విజయనగరం 2) యాదవ
3) రెడ్డి రాజులు 4) కాకతీయులు

6. హుమయూన్ జీవిత చరిత్ర 'హుమయూన్ నామా' గ్రంథ రచయిత?
1) అబ్దుల్ హమీద్ లహరీ 2) హుమయూన్
3) అబుల్ ఫజల్ 4) గుల్‌బదన్ బేగం

7. క్రీ.శ.1526 లో బాబర్ భారతదేశంపై దండెత్తేనాటికి ఢిల్లీని పరిపాలిస్తున్న సుల్తాన్?
1) ఇబ్రహీంలోడి 2) మహ్మద్ లోడి
3) సికిందర్ లోడి 4) దౌలత్‌ఖాన్ లోడి

8. బాబర్ ఏ యుద్ధాన్ని జీహద్‌గా ప్రకటించాడు?
1) కాణ్వా యుద్ధం 2) మొదటి పానిపట్టు యుద్ధం
3) గోగ్రా యుద్ధం 4) చందేరి యుద్ధం

9. షేర్షా అసలు పేరు?
1) ఫరీద్ 2) జహీరుద్దీన్
3) ఘాజీమాలిక్ 4) జునాఖాన్

10. హుమాయూన్ అంటే..?
1) అదృష్టవంతుడు 2) పండితుడు
3) తెలివైనవాడు 4) గొప్పవీరుడు

11. క్రీ.శ. 1564 లో అక్బర్‌తో వీరోచితంగా పోరాటంచేసి మరణించిన గోండ్వానా పాలకురాలు?
1) రాణి దుర్గావతి 2) రాణి పద్మిని
3) రాణి భాయి 4) చాంద్‌బీబీ

12. షేర్షా క్రీ.శ 1545 లో ఏ దుర్గాన్ని ముట్టడించే యత్నంలో మరణించాడు?
1) కలింజర్ 2) గ్వాలియర్ 3) చౌసా 4) కనౌజ్

13. షేర్షా తన రాజ్యాన్ని ఏ విధంగా విభజించాడు?
1) సర్కార్ 2) ఇక్తా 3) మిజిలీ 4) సుభా

14. రైతులకు పట్టాలిచ్చి, రైతుల నుంచి కబూలియత్‌లను స్వీకరించిన ముస్లిం పాలకుడు?
1) హుమయూన్ 2) బాబర్
3) అక్బర్ 4) షేర్షా

15. పరిపాలనలో అక్బర్‌కి మార్గదర్శకుడు?
1) షేర్షా 2) బాబర్
3) రాజా బీర్బల్ 4) సముద్రగుప్తుడు

16. ప్రభుత్వ ఉద్యోగులను బదిలీ చేసే ఆచారాన్ని ప్రవేశపెట్టింది?
1) షేర్షా 2) అల్లావుద్దీన్ ఖిల్జీ
3) మహ్మద్ బిన్ తుగ్లక్ 4) అక్బర్

17. భారతదేశంలో పౌర పరిపాలన విధానానికి రూపకల్పన చేసిన తొలి భారతీయ ముస్లిం చక్రవర్తి?
1) అక్బర్ 2) బాబర్
3) షేర్షా 4) షాజహాన్

18. అక్బర్ తన తండ్రి హుమయూన్ మరణించే నాటికి ఏ ప్రాంతానికి గవర్నర్‌గా ఉన్నాడు?
1) పంజాబ్ 2) సింధు 3) దక్కన్ 4) బెంగాల్

19. అక్బర్ ఎవరిని 'ఖాన్ బాబా' అని ప్రేమగా పిలిచేవాడు?
1) షేర్ సలీం చిష్టి 2) సలీం
3) రాజా బీర్బల్ 4) బైరాంఖాన్



రచయిత
అమరనేని కృష్ణ
విషయ నిపుణులు

20. షేర్షా ప్రవేశపెట్టిన భూమిశిస్తు విధానం ఏది?
1) రైత్వారీ విధానం 2) జబ్తి పద్ధతి
3) మహల్వారీ విధానం 4) జమీందారీ విధానం

21. అక్బర్ కాలం నాటి సంగీత విద్వాంసుల్లో "మేఘ్ మల్హార్"లో గానం చేసి వర్షాలు కురిపించగల వ్యక్తి?
1) తాన్‌సేన్ 2) బాజ్ బహదూర్
3) అబ్దుల్ హమీద్ లహరీ 4) అమీర్ ఖుస్రూ

22. అక్బర్ రూపొందించిన సైనిక విధానం?
1) మున్సబ్‌దారీ 2) సుబేదారీ
3) జబ్తి పద్ధతి 4) బందోబస్తు విధానం

23. హిందువులపై జిజియా పన్నును అక్బర్ తొలగించిన సంవత్సరం?
1) 1563 2) 1562 3) 1564 4) 1565

24. అక్బర్ క్రీ.శ. 1582 లో దీన్ - ఇ - ఇలాహి అనే మతాన్ని స్థాపించి, దానికి ప్రధానాచార్యుడిగా ఎవరిని నియమించాడు?
1) అబుల్ ఫజల్ 2) అబ్దుల్ లతీఫ్
3) షేక్ ముబారక్ 4) అబుల్ ఫైజీ

25. రసగంగాధరం అనే అలంకార శాస్త్రాన్ని, గంగానదిని స్తుతిస్తూ గంగాలహరి అనే మహాకావ్యాన్ని రచించింది ఎవరు?
1) కవి ఆచార్య సరస్వతి 2) దారాషుకోవ్
3) సుందర దాస్ 4) జగన్నాథ పండితుడు

26. క్రీ.శ. 1611 లో మెహరున్నీసాను వివాహమాడిన జహంగీర్ ఆమెకు ఏమని పేరు పెట్టాడు?
1) నూర్జహాన్ 2) జోదాభాయ్
3) మన్‌బాయి 4) ముంతాజ్ బేగం

27. షాజహాన్ పరిపాలన కాలాన్ని స్వర్ణయుగంగా వర్ణించిన చరిత్రకారులు?
1) ఎలిఫెన్‌స్టన్ 2) హంటర్
3) 1, 2 4) వి.ఎ.స్మిత్

28. సింహాసనం అధిష్టించిన వెంటనే ప్రజలకు ఉపయోగపడే 12 రాజాజ్ఞలు జారీచేసి, ఆగ్రాలో న్యాయగంటను ఏర్పాటు చేసింది?
1) అక్బర్ 2) హుమయూన్
3) జహంగీర్ 4) షాజహాన్

29. షాజహాన్ కుమారుల్లో పారశీక, సంస్కృత భాషల్లో గొప్ప పాండిత్యం ఉన్న వ్యక్తి?
1) మురాద్ 2) దారాషుకోవ్
3) ఔరంగజేబ్ 4) షుజా

30. పరిశుద్ధ శాసనాలు జారీచేసిన నాణేలపై ఖలీమా ముద్రించి, జరోకా దర్శనాలను రద్దు చేసిన మొగల్ చక్రవర్తి?
1) బాబర్ 2) అక్బర్
3) ఔరంగజేబ్ 4) హుమయూన్

31. ప్రస్తుతం పాత ఢిల్లీగా పేర్కొంటున్న నగరాన్ని నిర్మించింది?
1) అక్బర్ 2) బాబర్
3) ఔరంగజేబ్ 4) షాజహాన్

32. విగ్రహారాధనకు ఆలవాలమైన భారతదేశాన్ని ముస్లిం రాజ్యంగా మార్చడమే తన విధానమని ప్రకటించిన మొగల్ చక్రవర్తి?
1) జహంగీర్ 2) బాబర్
3) హుమయూన్ 4) ఔరంగజేబ్

33. షాజహాన్ ఆస్థాన చరిత్రకారుడు?
1) ఇనాయత్ ఖాన్ 2) అబ్దుల్ హమీద్ లహరీ
3) 1, 2 4) అబుల్ హసన్

34. షాజహాన్ 22 సంవత్సరాలు శ్రమించి తాజ్‌మహల్ నిర్మాణాన్ని పూర్తి చేయించాడు. దీని ప్రధాన శిల్పి?



1) ఉస్తాద్ అహ్మద్
2) ఉస్తాద్ ఉమర్
3) ఉస్తాద్ రహమాన్ 4) ఉస్తాద్ షఫీ

35. ఔరంగజేబ్ సమాధి ఎక్కడ ఉంది?
1) ఔరంగాబాద్ 2) దౌలతాబాద్
3) కల్యాణి 4) బీజాపూర్

36. అక్బర్ సంరక్షకుడు ఎవరు?
1) దాదాజీ కొండదేవ్ 2) మాలిక్ కాఫర్
3) బైరాంఖాన్ 4) అబుల్ ఫజల్

37. ఔరంగజేబ్ మత విధానానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన రాజపుత్ర నాయకుడు?
1) దుర్గాదాసు 2) రాణా ప్రతాప్
3) రాజా జైసింగ్ 4) రాణా అమర్ సింగ్

38. శివాజీతో ఔరంగజేబ్ సేనాని రాజా జైసింగ్ చేసుకున్న ఒప్పందం?
1) పూనా ఒప్పందం 2) ఆగ్రా ఒప్పందం
3) సూరత్ సంధి 4) పురంధర్ సంధి

39. ఔరంగజేబ్ ఏ సిక్కు మత గురువును చంపించాడు?
1) గురుతేజ్ బహదూర్ 2) గురు అర్జున్‌సింగ్
3) గురునానక్ 4) గురుగోవింద్ సింగ్

40. షాజహాన్ అసలు పేరు?
1) ఖుర్రం 2) సలీం 3) ఫరీద్ 4) అలంగీర్

41. ఔరంగజేబ్‌కి వ్యతిరేకంగా పోరాడిన మహారాష్ట్రులకు నాయకత్వం వహించింది?
1) దుర్గాదాసు 2) శివాజీ
3) గీతాదాసు 4) రామదాసు

42. మొగలుల చరిత్రలో ఎవరి పాలనా కాలాన్ని స్వర్ణయుగంగా పేర్కొంటారు?
1) అక్బర్ కాలం 2) షాజహాన్ కాలం
3) హుమయూన్ కాలం 4) ఔరంగజేబ్ కాలం

43. మొగల్ చక్రవర్తుల వరుసక్రమం?
1) బాబర్, హుమయూన్, అక్బర్, జహంగీర్
2) బాబర్, అక్బర్, హుమయూన్, జహంగీర్,
3) బాబర్, హుమయూన్, జహంగీర్, అక్బర్
4) అక్బర్, బాబర్, హుమయూన్, జహంగీర్

44. ప్రజల నైతిక జీవనాన్ని గమనించడానికి 'ముతావాసిబ్' అనే అధికారులను నియమించింది ఎవరు?
1) షాజహాన్ 2) అక్బర్
3) ఔరంగజేబ్ 4) షేర్షా

45. భూమి శిస్తు విధాన రూపకల్పనలో అక్బర్‌కు సహాయపడింది?
1) రాజా మాన్‌సింగ్ 2) రాజా జైసింగ్
3) రాజా అమర్‌సింగ్ 4) రాజా తోడర్‌మల్

46. ఫతేపూర్ సిక్రీలో సర్వమతాల వారి కోసం నిర్మించిన ప్రార్థనా మందిరం ఏది?
1) పంచమహల్ 2) జోద్‌భాయ్ భవనం
3) బులంద్ దర్వాజా 4) ఇబాదత్ ఖానా

47. ఢిల్లీలో పురానా ఖిల్లా నిర్మాత?
1) హుమయూన్ 2) షేర్షా
3) ఔరంగజేబ్ 4) షాజహాన్

48. గ్రాండ్ ట్రంక్ రోడ్లను నిర్మించింది?
1) అక్బర్ 2) షేర్షా 3) ఔరంగజేబ్ 4) బాబర్

49. షేర్షా సమాధి ఎక్కడ ఉంది?
1) ఢిల్లీ 2) ఫతేపూర్ సిక్రీ
3) లాహోర్ 4) సస్రాం

50. షాజహాన్ ముంతాజ్ మహల్ జ్ఞాపకార్థం నిర్మించిన తాజ్‌మహల్ ఏ నది ఒడ్డున ఉంది?
1) యమునా 2) గంగా 3) సోన్ 4) సరస్వతి

51. మొగలుల కాలం నాటి పరిశ్రమ కేంద్రాల్లో సరైనవి గుర్తించండి.
1) రాగి పరిశ్రమ - ఢిల్లీ
2) ఇత్తడి పరిశ్రమ - బెనారస్
3) వస్త్ర పరిశ్రమ - ఢాకా, అహ్మదాబాద్
4) పైవన్నీ

52. మొగల్ కట్టడాల లక్షణాలు?
1) గుండ్రటి డోమ్‌లు, స్తంభాలు
2) ఇస్లాం మతస్థుల వాస్తు - హిందువుల శిల్పకళ
3) కట్టడం ముందు ఖాళీ స్థలాలు 4) పైవన్నీ

53. అక్బర్ హాల్దీఘాట్ యుద్ధంలో ఎవరిని ఓడించాడు?
1) రాణా సంగ్రామసింగ్ 2) రాణా ప్రతాప్‌సింగ్
3) రాణా అమర్‌సింగ్ 4) రాణా ఉదయ్‌సింగ్

54. నిరక్షరాస్యుడైన మొగల్ చక్రవర్తి?
1) అక్బర్ 2) బాబర్
3) ఔరంగజేబ్ 4) జహంగీర్

55. బాబర్‌కు సమకాలీనుడైన విజయనగర రాజు?
1) రెండో దేవరాయలు 2) మొదటి దేవరాయలు
3) అళియ రామరాయలు 4) శ్రీకృష్ణ దేవరాయలు

56. శివాజీ రాజ్యానికి ఏమని పేరు?
1) స్వరాజ్యం 2) మహారాష్ట్ర
3) మైదానం 4) మహారాజ్యం

57. జహంగీర్ అసలు పేరు?
1) ఫరీద్ 2) ఖుర్రం 3) ఖుస్రూ 4) సలీం

58. ఆగ్రా కోటలో ధర్మగంటను ఏర్పాటు చేసిన మొగల్ రాజు?
1) జహంగీర్ 2) షాజహాన్ 3) అక్బర్ 4) బాబర్

59. శివాజీ సమకాలీకుడైన మొగల్ చక్రవర్తి ఎవరు?
1) షాజహాన్ 2) అక్బర్
3) జహంగీర్ 4) ఔరంగజేబ్

60. శివాజీ ఏ దుర్గంపై తొలి దండయాత్ర చేశాడు?
1) తోరూ 2) పురంధర్ 3) కొంకణ 4) చకన్

61. శివాజీ మంత్రి మండలి పేరు?
1) అష్ట ప్రధానులు 2) అష్ట దిగ్గజాలు
3) అష్ట నాయకులు 4) అష్ట దివానులు

62. శివాజీ క్రీ.శ. 1674 లో ఛత్రపతిగా పట్టాభిషేకం చేసుకున్న ప్రదేశం?
1) రాయగఢ్ 2) పురంధర్
3) సింహగఢ్ 4) ప్రతాప్‌గఢ్

63. మరాఠీ భాష ద్వారా మహారాష్ట్రులను ఏకం చేసిన వారు?
1) తుకారాం, వామన్ పండిట్ 2) ఏక్‌నాథ్
3) నామదేవ్, సమర్థ రామదాసు 4) పై వారందరూ

జవాబులు

1-4	14-4	27-3	40-1	53-2
2-1	15-1	28-3	41-2	54-1
3-4	16-1	29-2	42-2	55-4
4-4	17-3	30-3	43-1	56-1
5-1	18-1	31-4	44-3	57-4
6-4	19-4	32-4	45-4	58-1
7-1	20-1	33-3	46-4	59-4
8-1	21-1	34-1	47-2	60-1
9-1	22-1	35-2	48-2	61-1
10-1	23-3	36-3	49-4	62-1
11-1	24-1	37-1	50-1	63-4
12-1	25-4	38-4	51-4	
13-1	26-1	39-1	52-4	


హాయ్! బుజ్జీ!!

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.


honest - ఆనెస్ట్

honor - ఆనర్





ఈ చెట్లకు సిగ్గెక్కువ!



నేలపై నెర్రలు ఏర్పడటం చూశాం కానీ ఇదేంటీ చెట్ల మధ్య పగుళ్లు కనిపిస్తున్నాయి' అనుకుంటారు ఈ ఫొటోల్ని చూసినవారెవరైనా. దీనికి కారణం చెట్లకున్న ఓ గమ్మత్తయిన తీరు. దీన్ని 'క్రౌన్ షైనెస్' అని పిలుస్తారు.

✦ ఈ స్వభావం వల్లే చెట్లు ఒకదాన్నొకటి 'అంటను ముట్టను' అన్నట్లు భలేగా పెరుగుతాయి. గుబుర్లు గుబుర్లుగా, చెట్ల కొమ్మలన్నీ దట్టమైన ఆకులతో ఉన్నా పక్క చెట్టుకు తగలకుండా ఉంటాయి. అందుకే ఈ వృక్షాల పందిర్లపైన చివర్లో సన్నని కాలువల్లా ఖాళీ స్థలం కనిపించేస్తుంది. చూడ్డానికి ఎవరో గీసిన చిత్రలేఖనంలా గమ్మత్తుగా అనిపిస్తుంది. అందుకే ఫొటోగ్రాఫర్లు కూడా కింది నుంచి వీటి అందాల్ని కెమెరాల్లో బంధించడానికి ఆసక్తి చూపిస్తుంటారు.

✦ ఎక్కువగా మలేషియా, ఇండోనేషియా దేశాల్లోని అడవుల్లో డ్రయోబలనొప్స్, యూకలిప్టస్ వంటి కొన్ని రకాల జాతి చెట్లలో చూడొచ్చు ఈ తీరు.

✦ మొదటిసారిగా 1920లో చెట్లలోని ఈ క్రౌన్ షైనెస్ గురించి ప్రపంచానికి తెలిసింది.

✦ టచ్ మి నాట్ అన్నట్టు చెట్లలో ఈ వింతేంటో అన్న దానిపై భిన్నమైన కారణాలున్నాయి అంటూ చెబుతున్నారు పరిశోధకులు. ఒకటేమో... ఆకులు తినే ఓ రకమైన పురుగులు ఒక చెట్టు నుంచి మరో చెట్టుపైకి చేరకుండా ఉండటానికే ఈ చెట్లు ఇలా ఖాళీ స్థలాల్ని వదులుతూ పెరుగుతాయని. రెండోదేమో ఒక చెట్టు ఆకులు మరో చెట్టుకు తగలకుండా, చెట్ల కిరణజన్యసంయోగ క్రియకు అడ్డు రాకుండా ఉండటానికేనని.

✦ కారణం కచ్చితంగా తెలియకపోయినా ఈ స్వభావంతో అందర్నీ ఆకట్టుకుంటున్నాయీ చెట్లు.

సబ్జెక్ట్ ల్యాబ్ - సోషల్

కనుక్కోండి!


ఒకే దేశం ఉన్న ఏకైక ఖండం ఆస్ట్రేలియా మాత్రమే అని మనకు తెలుసు. ఇక్కడున్న మ్యాప్‌ను సరిగ్గా చూడండి. మన దేశం కింద శ్రీలంక ఎలా ఉంటుందో, సరిగ్గా ఆస్ట్రేలియా కింద కూడా ఓ భూభాగం ఉంది. అయితే ఇది ప్రత్యేక దేశం కాదు. ఆస్ట్రేలియాలోని ఓ రాష్ట్రం. అయితే దాని పేరేంటో చెప్పుకోండి?



పూర్తి చేస్తారా?

గడుల సాయంతో మిగతా బొమ్మని పూర్తి చేసి రంగులేయండి





మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?

స్కూల్ సవాల్

1. హరిత విప్లవ పితామహుడెవరు?

2. ఆర్య సమాజాన్ని స్థాపించిందెవరు?

3. మన దేశం తయారు చేసిన మొదటి ఉపగ్రహం?



- ఆకెల శ్రీధాత్రి, తొమ్మిదో తరగతి



- ఎంఎస్‌వితిఆర్ ఉత్తేజ్, ఏడో తరగతి, కె.వి.ఎస్, విజయనగరం

జవాబులు: స్కూల్ సవాల్: 1. ఎంఎస్ స్వామినాథన్ 2. స్వామి దయానంద సరస్వతి 3. ఆర్యభట్ట సబ్జెక్ట్ ల్యాబ్ - సోషల్: టాస్మేనియా

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు ప్రధాన కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501512
email: hb.eenadu@gmail.com

ఆణిముత్యం

మన సుగుణం మనల్ని రాజును చేస్తే, మన మూర్ఖత్వం మనల్ని బానిసల్ని చేస్తుంది

– ఆస్కార్ వైల్డ్

అవునా!



● హిప్పోలు మనిషికంటే వేగంగా పరిగెడతాయి.



● కప్పలు నీరు తాగవు. వాటి చర్మం నుంచే దాన్ని లోపలికి గ్రహిస్తాయి.



● అంత శరీర ఆకారంతో ఉండే ఏనుగులకు చిన్న తేనెటీగల్ని చూస్తే చెప్పలేనంత భయమట.

● కొన్ని ఉడుతలు పిల్లల్ని వదిలి పెట్టేస్తుంటాయి. అలాంటప్పుడు వేరే ఉడుత వాటి బాధ్యత తల్లి తీసుకుంటుంది.





● సాలీళ్లు ఎగరలేవు, దూకుతాయంతే.

సేంద్రీయ సాగుపై అవగాహన కల్పించాలి

పాలనాప్రాంగణం, న్యూస్‌టుడే: సేంద్రీయ సాగు విధానంపై రైతులకు అవగాహన కల్పించాలని పాలనాధికారిణి దివ్య వ్యవసాయాధికారులను, శాస్త్రవేత్తలను ఆదేశించారు. గురువారం తన ఛాంబరులో ఆయాశాఖ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పరంపరాగత్ కృషి వికాస్‌యోజన(పీకేవీవై)పథకంపై సమీక్షించారు. ఈపథకం కింద 13 మండలాల్లో రూ.14.95లక్షలు కేటాయించారు. ప్రతి క్లస్టర్‌కు 50 ఎకరాలను ఎంపికచేసి శిక్షణ తరగతులు ఏర్పాటుచేసి ప్రణాళికను అమలుచేయాలని ఆమె సూచించారు. రైతులకు శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండి విలువైన సూచనలు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ సమీక్షలో జిల్లా వ్యవసాయాధికారిణి ఆశాకుమారి, కృషివిజ్ఞాన కేంద్ర నిర్వాహకులు డా.ప్రవీణ్, వ్యవసాయ పరిశోధన కేంద్ర ఇన్‌చార్జి శ్రీధర్‌చౌహాన్, సాంకేతికవిభాగాధిపతి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయాధికారులతో మాట్లాడుతున్న పాలనాధికారిణి దివ్య

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

తలమడుగు, న్యూస్‌టుడే: చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతిచెందిన ఘటన గురువారం తలమడుగు మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని సుంకిడి గ్రామానికి చెందిన సందర్ల నర్సింలు(57) అనే వ్యక్తి చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మత్తడివాగులో పడి మరణించారు. బుధవారం సాయంత్రం ఇంటి నుంచి చేపల కోసమని వెళ్లిన నర్సింలు రాత్రి వరకు రాకపోవడంతో గ్రామ శివారు ప్రాంతాలన్నింటిలో గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో వాగు వద్ద ఆయనకు సంబంధించిన దుస్తులు ఉండటంతో పోలీసులు గజ ఈతగాళ్ల సాయంతో గాలించి మృతదేహాన్ని బయటకు తీశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుబ్బారావు పేర్కొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: పనుల్లో ఆటంకాల నివారణకు గణపతిని ఎలా పూజించాలి? రైతులకు లాభాన్నిచ్చే వ్యవసాయ వాస్తు నియమాలు.. 8-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: లాహిరి లాహిరి లాహిరిలో.. (హరికృష్ణ, భానుప్రియ).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా ఆనపకాయకుర్మా', మీ చేతి వంట 'సోయాకాజూకర్రీ', 'వెజ్ కోకోనట్ పలావు', జస్ట్ ఎ మినిట్ 'చిక్కుడు గింజల ఛాట్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: సైసై సయ్యారే (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: 100% కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 నేను..తను రిపీట్
01:15 ప్రేమిస్తే చుక్కలు చూపిస్తా రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ
03:30 పటాస్ పంచెస్

సాయంత్రం

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 కిర్రాక్ కిడ్స్
09:00 పటాస్
09:30 డీజే
09:45 స్టే..ఫూలిష్
10:00 ఈ-జంక్షన్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస – (ఉ.6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
- ★ అమృతం: తృణ ధాన్యాలు (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.01:00, రా.8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా ? (ఉ.9:30)
- ★ హోమియో – మోనోపాజ్ కంటే ముందు నొప్పులు (మ.2:00, రా.7:00)
- ★ సుఖజీవనం (ఉ.10:00)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ.2:30, రా.9:30)
- ★ ఆరోగ్యమస్తు – 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (ఉ.10:30)
- ★ ఆరోగ్యమస్తు – 1. పొడిబారిన కళ్ళు - తీసుకోవలసిన జాగ్రత్తలు, 2. మన శరీరం మీద మద్యం ప్రభావం, 3. అల్లం తీసుకోవడం ఎప్పుడు మంచిది కాదు (మ.3:00, రా.9:00)
- ★ డా. ఈటీవి – అజీర్తి సమస్యలు (ఉ.11:00)
- ★ డా. ఈటీవి – జనరల్ హెల్త్ (ఉ.11:15)
- ★ డా. ఈటీవి – శ్వాసకోశ సమస్యలు (మ.3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవి – ఎముక ఆరోగ్యం - కీళ్లవాతం (మ. 3:45, రా. 7:45).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ , 7-00: సన్‌రైజ్ సినిమా: మోసగాడు, (శోభన్‌బాబు, శ్రీదేవి) 10-00: మార్నింగ్ షో: భలే అబ్బాయిలు (కృష్ణ, కె.ఆర్.విజయ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ధర్మక్షేత్రం (బాలకృష్ణ, దివ్యభారతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ముసుగుదొంగ, (సుమన్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పెద్దకొడుకు (శోభన్‌బాబు, కాంచన), 10-00: సెకండ్ షో: 47 రోజులు (చిరంజీవి, జయప్రద).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలి శెనగల పుదీనా బ్రౌన్ రైస్ & క్యారెట్ కీన్వా మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్ వెజ్ సాగూ, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - మిక్స్డ్ గ్రీన్ ఓట్స్ కబాబ్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - పంచ్ ఖడ్యా, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చిల్లీ చీజ్ ఫ్రైస్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - రైస్ సేమ్యా చికెన్ బిర్యాని, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - స్వీట్ కార్న్ బంగాళదుంప బేల్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్టీ క్యూసైన్) - పార్టీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లవర్, మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఎండురొయ్యల పొట్టు కూర, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - తలకాయ కూర & షికమ్ పూరీ కబాబ్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - కోకోనట్ ఫింగర్స్, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - వెల్లుల్లి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: మా ఊరి రుచులు - గ్రీన్ చిల్లీ చికెన్ & బ్రెడ్ గులాబ్ జామున్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, చిట్టినగర్, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సంతోషిమాతా ఆలయం, సూర్యాపేట, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 05-01-2018

SVBC – **ఉదయం:** 05-30 తిరుప్పావై + గోదాస్తుతి, 06-30 తిరుప్పావై + గోదాస్తుతి + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు - (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 లైవ్ డయల్ యువర్ ఈ.ఓ., 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కళ్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జితబ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ శ్రీ పద్మావతి అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 04-00 శ్రీ లలితా సహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + లైవ్ ఎస్.డి. సేవ తిరుచానూరు, - తిరుచానూరు, 06-00 ఎస్.డి. సేవ - తిరుచానూరు, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం +శ్రీనివాస గద్యం + అలివేలుమంగ నామావళి 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు, భక్తుల అనుభవాలు, 08-30 మల్లిఖార్జున సుప్రభాతం - శ్రీ చాగంటి, 09-00 ఆలయదర్శనం, 09-30 శివమహాపురాణం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు.

భక్తి TV – **ఉదయం:** 06-00 శ్రీలక్ష్మీ సహస్రం 6-30 శ్రీకనకధారస్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రీలలితా సహస్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతిస్వరూపా అయ్యప్ప 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధార స్తోత్రం, 05-30 శ్రీలలితాసహస్రం, 6-00 శ్రీ లక్ష్మీసహస్రం, **రాత్రి:** 7-00 భక్తి విశేషాలు 7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగద్గీత 9-00 త్యాగయ్య (డాక్యుమెంటరీ), 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11.00 గోదామృతం.

ZEE తెలుగు – **ఉదయం:** 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్ 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: కొత్తబంగారులోకం, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం, 03-30 కల్యాణ వైభోగం, **సాయంత్రం:** 04-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా , 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్), 11-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా (రిపీట్).

maa – **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం (రిపీట్), 02-30 సినిమా: మల్లన్న, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 సినిమా: సింహా.

GEMINI – **ఉదయం:** 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 సినిమా: పెళ్లైన కొత్తలో, 11-30 నాగిని, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ 12-30 చక్రవాకం, 01-00 నందిని, 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: శంఖం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: పెళ్లైన కొత్తలో...

HBO – **ఉదయం:** 06-00 ది నేక్డ్ గన్ : ఫ్రం ద ఫైల్స్ ఆఫ్ పోలీస్ స్క్వాడ్, 07-01 ఇన్‌సెప్షన్, 09-42 జాక్ ద జయంట్ స్లేయర్, 11-46 మడగాస్కర్, **మధ్యాహ్నం:** 01-14 బ్యాట్‌మేన్ × సూపర్‌మేన్ : డాన్ ఆఫ్ జస్టిస్, 03-58 ది అకౌంటెంట్, **సాయంత్రం:** 06-11 ట్రాన్స్‌ఫార్మర్స్ : డార్క్ ఆఫ్ ది మూన్, **రాత్రి:** 09-00 స్మర్ఫ్స్: ది గ్రేటర్ గుడ్.

ఆధార్ ఉంటేనే ఎరువులు!



ఈపోస్ యంత్రంతో ఎరువులు కొనుగోలు చేస్తున్న యువరైతు

ఎరువులు, విత్తనాల కొనుగోలుకు ఇకనుండి ఆధార్ తప్పనిసరి. ఈపోస్ యంత్రంతోనే ఎరువులను విక్రయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జనవరి 2018 నుండి ఇది అమలులోకి వచ్చింది. అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు మెదక్ జిల్లా నర్సాపూర్ ఏడీఏ సురేఖ, మండల వ్యవసాయాధికారి వెంకటేష్ తెలిపారు. ఇందు కోసం సహకార సంఘాలు, ప్రవేటు దుకాణాల యజమానులకు ఈపోస్ యంత్రంపై శిక్షణ ఇచ్చి వాటిని ఎలా వాడాలో తెలిపారు. దీంతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని వారు తెలిపారు.

అధిక ధరలను నియంత్రించవచ్చు. రైతులకు ఇచ్చే రాయితీ విత్తనాలు ఎరువులు పక్కదారి పట్టకుండా కేవలం అర్హులకు మాత్రమే చేరుతాయి. రైతులు వరి, మొక్కజొన్న, జొన్న, చెరకు, వేరుశనగ, శనగ, పెసర, మినుము తదితర పంటలను సాగు చేస్తారు. కాని ఎరువుల కోసం దుకాణాల వద్దకు వెళితే కొందరు వ్యాపారులు కృత్రిమ కొరతను సృష్టించి రైతులను అనేక ఇబ్బందులు కలుగజేస్తున్నారు. దీంతో ప్రభుత్వం ఇచ్చే రాయితీ పక్కదారి పడుతోందని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం, ఆధార్‌కార్డు చూపించి కొనుగోలు చేయాలని నిర్ణయించింది. దీంతోపాటు రైతు పేరు ఈపోస్ యంత్రంలో నమోదు చేయాలి. అక్కడ రైతు వేలిముద్ర తప్పక వేయాల్సి ఉంటుంది. దీంతో చాలావరకు అవినీతిని నియంత్రించవచ్చు. ఎరువులకు ఆధార్‌కార్డు అనుసంధానం తప్పని అయ్యింది. సహకార సంఘాలు, ప్రవేటు ఎరువుల దుకాణాలకు ఈపోస్ యంత్రాలు తప్పనిసరిగా ఉండాలి. రైతు ఎంత కొనుగోలు చేశారు. వాటిధరలు అన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. అధిక ధరలకు విక్రయించే ఎరువుల దుకాణదారుల ఆటలు సాగవు. రైతులకు సరఫరా చేసే డీఏపి, యూరియా రాయితీలు పక్కదారి పట్టవు. ఇప్పటికే ఎరువులు విక్రయించే దుకాణాలలో ఈపోస్ యంత్రాలను ఏర్పాటు చేసుకున్నారు.

– న్యూస్‌టుడే, నర్సాపూర్ రూరల్ (మెదక్ జిల్లా)

నువ్వు సాగులో జాగ్రత్తలు

వర్షాభావ పరిస్థితుల్లో తక్కువ నీటి తడులతో సాగుచేసే పంటలలో నువ్వు పంట ప్రధానమైనది. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో నువ్వులను విత్తుకుని తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో అధిక రాబడి పొందేందుకు ఈ పంట ఉపకరిస్తుంది. కాగా నువ్వులో వచ్చే తెగుళ్లు, వాటి నివారణ పద్ధతులను వ్యవసాయ అధికారులు వివరించారు.

ఆకుమచ్చ తెగులు

గాలిలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ తెగులు వ్యాపిస్తుంది. ఆల్టర్నేరియా అనే శిలీంధ్రం వల్ల ఆకులు, కాండం, కాయల మీద గోధుమరంగు మచ్చలు కనిపిస్తాయి. ముదురు గోధుమరంగు చిన్న చిన్న వలయాకారపు మచ్చలు ఆకంతా వ్యాపించి ఆకులు ఎండి రాలిపోతాయి. దీని నివారణకు కిలో విత్తనాలకు 2 గ్రా. కార్బండిజంతో విత్తనశుద్ధి చేసుకుని విత్తుకోవాలి. పంట దశలో ఈ తెగులు కనిపిస్తే 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా ఒక గ్రాము కార్బండిజమ్‌ను లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో 2, 3 సార్లు పిచికారీ చేయాలి.

బూడిద తెగులు

ఈ తెగులు ఎరిసెఫె అనే శిలీంధ్రం వల్ల సోకుతుంది. లేత ఆకులపై తెల్లటి బూడిదతో కూడిన మచ్చలు ఏర్పడతాయి. తెగులు ఆశించిన ఆకులు పసుపు వర్ణంలోకి మారి రాలిపోతాయి. నివారణకు లీటరు నీటికి 3 గ్రా. నీటిలో కరిగే గంధకం పొడి కలిపి ఆకులు తడిచేటట్లు పిచికారీ చేయాలి.

వెర్రి తెగులు: ఈ తెగులు పూత సమయంలో ఆశిస్తుంది. ఇది సోకిన మొక్కల్లో ఆకులు చిన్నవిగా మారి పువ్వులోని భాగాలన్నీ ఆకుల మాదిరిగా రాలిపోయి కాయలు ఏర్పడవు. దీపపు పురుగుల ద్వారా ఒక మొక్క నుంచి ఇంకొక మొక్కకు వ్యాధి వ్యాప్తి చెందుతుంది. నివారణకు తెగులును తట్టుకునే చందన, హిమ రకాలను ఎంపిక చేసుకోవాలి. తెగులు సోకిన మొక్కలను పీకి తగులబెట్టాలి. దీపపు పురుగుల నివారణకు లీటరు నీటికి 2 మి.లీ. డైమిథోయేట్ కలిపి పిచికారీ చేయాలి.

వేరు, కాండంకుళ్లు తెగులు

ఇది సోకిన మొక్కలు పసుపు వర్ణంలోకి మారి కాండం మీద నల్లని చారలు కనిపిస్తాయి. వేర్లు కూడా కుళ్లిపోతాయి. ఈ తెగులును కలుగచేసే శిలీంధ్రం భూమిలో, విత్తనాలు, పంట అవశేషాలపై జీవిస్తుంది. నివారణకు పంటమార్పిడి పద్ధతి పాటించాలి. పంట అవశేషాలను కాల్చివేయాలి. కిలో విత్తనాలకు 3 గ్రా. కాప్టాన్, 3 గ్రా. మాంకోజెబ్ కలిపి శుద్ధిచేసి విత్తుకోవాలి. లీటరు నీటికి ఒక గ్రాము కార్బండిజమ్ కలిపి మొక్కల మొదళ్లు తడపాలి.

క్రీడోత్సాహం..

వేడుకగా రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ క్రీడలు ప్రారంభం

రామకృష్ణాపూర్, న్యూస్‌టుడే: రామకృష్ణాపూర్ పట్టణంలోని సింగరేణి ఠాగూర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి 4వ మాస్టర్ వెటరన్ అథ్లెటిక్స్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గురువారం దిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార సలహాదారు, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలచారి, రాష్ట్ర ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు, ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అతిథులుగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ముందుగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించగా అతిథులు క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పోటీలను ప్రారంభిస్తున్నట్లు టోర్న మెంటు ఛైర్మన్, రాష్ట్ర ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు లాంఛనంగా ప్రకటించింటారు. పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 400 మంది క్రీడాకారులు తరలివచ్చారు. రెండు రోజుల పాటు పోటీలు జరుగనున్నాయి.


మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు

క్రీడాకారులను ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సహిస్తోంది: వేణుగోపాలచారి

జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించే క్రీడాకారులను ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సహిస్తుందని దిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలచారి అన్నారు. పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన క్రీడాకారులనుద్దేశించి మాట్లాడారు. ఇటీవల 35 మంది క్రీడాకారులను తెలంగాణ ప్రభుత్వం మలేషియాలో నిర్వహించే పోటీలకు పంపిందని అక్కడ పలువురు పతకాలు సాధించడంతో వారికి రూ.5.70 లక్షలను ప్రోత్సాహకంగా అందించిందన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన సానియామీర్జా, సైనా నెహ్వాల్, మిథాలీరాజ్, పి.వి.సింధు, శిక్షకుడు పుల్లెల గోపీచంద్‌లను ప్రభుత్వం వెన్నంటే ఉందని గుర్తుచేశారు. క్రీడల్లో రాజకీయాలు ఉండవని, కలిసిమెలిసి స్నేహితులుగా మారేందుకు క్రీడలు దోహదపడుతాయన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు మాట్లాడుతూ...రామకృష్ణాపూర్‌లో రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించేందుకు స్థానిక జడ్పీటీసీ కంబగోని సుదర్శన్‌గౌడ్ చొరవచూపి ఆదర్శప్రాయుడిగా మారారన్నారు. వ్యక్తిగత నైపుణ్యం ప్రదర్శించేందుకు అథ్లెటిక్స్ పోటీలు పనివస్తాయన్నారు. రామకృష్ణాపూర్ క్రీడలకు నిలయమని ఇక్కడ స్టేడియంలో సాధన చేసిన పలువురు క్రీడాకారులు ఉద్యోగాలు దక్కించుకొని ఉన్నతస్థాయిలో ఉన్నారన్నారు. వెటరన్ క్రీడాకారులకు ప్రభుత్వం రెండు పడక గదుల ఇండ్లను మంజూరు చేయడంతో పాటు రైల్వేలో ప్రయాణానికి రాయితీ కల్పించేందుకు దిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి వేణుగోపాలచారి చొరవ చూపాలని కోరారు. పోటీల నిర్వాహణకు స్థానిక ప్రజాప్రతినిధులు, తెరాస శ్రేణులు, సింగరేణి యాజమాన్యం సహకరించిందన్నారు. అనంతరం ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్ మాట్లాడుతూ...క్రీడా రంగాన్ని పటిష్ఠం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వాలు క్రీడాకారులు, క్రీడల అభివృద్ధిని పట్టించుకోలేదని దీంతో ఈ రంగం విధ్వంసానికి గురైందన్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ వెటరన్ క్రీడాకారులకు ప్రోత్సాహం అందించే విషయంపై తమ వంతు బాధ్యతగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు. సీపీ సీఐడీ డీఎస్పీ పి.రవికుమార్ మాట్లాడుతూ వెటరన్ అథ్లెటిక్స్ సంఘాలు ఒకటిగా మారి క్రీడాకారులకు మరింతగా సహకరించాలన్నారు. అనంతరం తొలిరోజు విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు పతకాలు అందజేశారు. కార్యక్రమంలో బెల్లంపల్లి, మంచిర్యాల ఏసీపీలు బాలు జాదవ్, గౌస్‌బాబు, జిల్లా యువజన, క్రీడల అధికారి శ్రీకాంత్‌రెడ్డి, రాష్ట్ర వెటరన్ అథ్లెటిక్స్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మారెడ్డి, భార్గవ్, మందమర్రి జడ్పీటీసీ సుదర్శన్‌గౌడ్, ఒలంపిక్ సంఘం జిల్లా కార్యదర్శి పి.రఘునాథ్‌రెడ్డి, క్యాతన్‌పల్లి సర్పంచి జాడి శ్రీనివాస్, తెరాస పట్టణ అధ్యక్షుడు గాండ్ల సమ్మయ్య, సీనియర్ నేతలు కె.సురేందర్‌రావు, ఈశ్వరాచారి, మేడిపల్లి సంపత్, వెటరన్ సంఘం జిల్లా కార్యదర్శి రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.


క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న అతిథులు


పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు పతకాలు అందజేస్తున్న అతిథులు

డీఎల్.ఎడ్ దూరవిద్య ప్రవేశాల జాబితా విడుదల

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్‌స్కూలింగ్ (దూరవిద్య) ద్వారా అన్‌ట్రెయిన్డ్ ఉపాధ్యాయులకు 2017-19 ఏడాదికి డీఎల్‌ఎడ్ కోర్సుల్లో ప్రవేశాలు పొందిన వారి వివరాలు ఆదిలాబాద్‌లోని డైట్ కళాశాలలో అందుబాటులో ఉన్నాయని జిల్లా విద్యాశాఖాధికారి రవికాంత్‌రావు ఆయా అధ్యయన కేంద్రాల వారిగా కేటాయించిన ఉమ్మడి జిల్లా అభ్యర్థుల వివరాలు శుక్రవారం నుంచి జాబితాలో ఉన్నాయని వివరించారు. డైట్ వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.గౌట్‌డైట్ఏడీబీ.బీలోగ్‌స్పాట్.కంలో చూసుకోవాలని పేర్కొన్నారు. ఇందులో పేర్లు లేనివారు ఆదిలాబాద్ డైట్‌లో సంప్రదించాలని చెప్పారు. ఇతర వివరాలకు 99499 93719లో సంప్రదించాలని కోరారు.



జెండా ఊపి పరుగుపోటీని ప్రారంభిస్తున్న జిల్లా యువజన క్రీడల అధికారి ఎన్.వెంకటేశ్వర్లు; బంతిని విసురుతున్న బాలిక

ఉత్సాహంగా సబ్-జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు

ఆదిలాబాద్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని క్రీడా మైదానంలో గురువారం ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల సబ్-జూనియర్ అథ్లెటిక్స్ క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. 400కు పైగా బాలబాలికలు పోటీలకు హాజరయ్యారు. అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో 10, 12, 14 ఏళ్ల విభాగాల వారీగా బాలబాలికలకు పరుగు, లాంగ్‌జంప్, షాట్‌పుట్‌తో క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించారు. అంతకుముందు ఈ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా యువజన క్రీడల అధికారి ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అథ్లెటిక్స్ అనేది వ్యక్తిగత క్రీడ అని, ఈ ఆటలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినవారే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని పేర్కొన్నారు. నిరంతర సాధనతో మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. అనంతరం జెండా ఊపి పరుగు పోటీని ప్రారంభించారు. పెటా సంఘం జిల్లా అధ్యక్షుడు కోరెడ్డి పార్థసారధి, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి జక్కుల శ్రీనివాస్, అథ్లెటిక్స్ సంఘం జిల్లా కార్యదర్శి రాజేశ్, అథ్లెటిక్స్ క్రీడా శిక్షకుడు రవీందర్, వ్యాయామ ఉపాధ్యాయులు దయానంద్‌రెడ్డి, కృష్ణ, శాస్త్రీ, మంగవతి, విఠల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇంజినీర్లకు మరుగుదొడ్ల నిర్మాణాల బాధ్యతలు

పంచాయతీలవారీగా దత్తత తీసుకోవాలని ఆదేశం ✦ పాలనాధికారిణి దివ్య ఆలోచన

ఆదిలాబాద్ పాలనాప్రాంగణం, న్యూస్‌టుడే: జిల్లాలో మరుగుదొడ్ల నిర్మాణాల్లో వేగం పెంచేలా ఆదిలాబాద్ పాలనాధికారిణి దివ్య వినూత్న ఆలోచనను తెరపైకి తీసుకొచ్చారు. అన్నిశాఖల్లోని ఇంజినీరింగ్ అధికారులందరూ ఒక్కో గ్రామపంచాయతీని దత్తత తీసుకోవాలని ఆదేశించారు. ఇదో సామాజిక బాధ్యతగా భావించాలని హితవు పలికారు. గురువారం టీటీడీసీలో స్వచ్ఛభారత్ మిషన్ మరుగుదొడ్ల నిర్మాణాలపై అన్నిశాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా పాలనాధికారిణి మాట్లాడుతూ జిల్లాలో 78 గ్రామపంచాయతీల పరిధిలో మరుగుదొడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, మిగిలిన పంచాయతీల్లోనూ ప్రతి కుటుంబం మరుగుదొడ్డిని నిర్మించుకునేలా అవగాహన కార్యక్రమాలు విరివిగా ఏర్పాటుచేయాలని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులను, మహిళా సంఘాలను, యువతను భాగస్వాములను చేస్తూ మరుగుదొడ్ల నిర్మాణ అవశ్యకతతో పాటు మరుగుదొడ్లు లేకపోతే కలిగే అనర్థాలను వివరించి నిర్మాణాలకు ముందుకు వచ్చేలా చూడాలన్నారు. ఆయాశాఖల ఇంజినీరింగ్ అధికారులు పంచాయతీలను దత్తత తీసుకుంటున్నప్పటికీ.. నిర్మాణాల పర్యవేక్షణ, బిల్లుల చెల్లింపుల బాధ్యత ఎంపీడీవోదేనని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో సహాయపాలనాధికారి డా.గోపి, డీఆర్‌డీవో రాజేశ్వర్ రాథోడ్, జడ్పీ సీఈవో జితేందర్‌రెడ్డి, ఆయాశాఖల ఇంజినీరింగ్ అధికారులు చౌహాన్, మారుతి, జగదీశ్వర్, యువజన సర్వీసుల శాఖ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న పాలనాధికారిణి దివ్య

ఈనాడు-ఈటీవీ తెలంగాణ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీ

జనవరి, 3, 2018 విజేతలు

1. కె. శారద, హైదరాబాద్; 2. పరిణీత సాయి, ఖమ్మం; 3. తాళ్ల నర్మద, మంచిర్యాల; 4. ఎల్. మీనా, బిచ్కుంద; 5. డి. మల్లీశ్వరి, కొత్తగూడెం; 6. బి. లావణ్య, హైదరాబాద్; 7. ఈ. వాణి, మంచిర్యాల; 8. ఎన్. శారద, జన్నారం; 9. ఎ. హరిత, హైదరాబాద్; 10. అలేఖ్య, బెల్లంపల్లి, మంచిర్యాల. విజేతల వివరాలు ఈనాడు డాట్‌నెట్ చూడవచ్చు.

ఈనాడు ఈటీవీ తెలంగాణ

ఖాతా తెరిచిన తెలంగాణ జూడో జట్టు

జాతీయస్థాయిలో రజతం సాధించిన నవ్య

ఆదిలాబాద్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: దిల్లీలోని త్యాగరాజ్ మైదానంలో జరుగుతున్న 63వ జాతీయస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-14 జూడో పోటీల్లో తెలంగాణ జట్టు పతకాల్లో ఖాతా తెరిచింది. గురువారం జరిగిన పోటీల్లో 36కేజీల విభాగంలో పి.నవ్య రజత పతకాన్ని సాధించిందని కోచ్ రాజు, మేనేజర్ ఎన్.స్వామిలు 'న్యూస్‌టుడే'తో పేర్కొన్నారు. ఈ బాలిక కరీంనగర్‌లోని రీజినల్ స్పోర్ట్స్‌స్కూల్ చదువుతోందన్నారు. పతకం సాధించడం పట్ల జిల్లా విద్యాశాఖాధికారి రవికాంత్, జిల్లా యువజన క్రీడల అధికారి ఎన్. వెంకటేశ్వర్లు, జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య నిర్వాహక కార్యదర్శి జక్కుల శ్రీనివాస్, వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కోరెడ్డి పార్థసారధి, ఎన్.హరిచరణ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దయానంద్‌రెడ్డి, ఒలింపిక్ సంఘం జిల్లా అధ్యక్షుడు బాబూరావు గోవర్ధన్‌రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు. శుక్రవారం జరిగే బాలుర విభాగం పోటీల్లో తెలంగాణ జట్టుకు మరిన్ని పతకాలు వస్తాయని కోచ్, మేనేజర్లు అన్నారు.


జాతీయస్థాయి జూడో పోటీల్లో రజత పతకం సాధించిన పి.నవ్య, చిత్రంలో తెలంగాణ జట్టు మేనేజర్ స్వామి, కోచ్ రాజు

భువనేశ్వర్ బయలుదేరిన అండర్-14 తాడాట తెలంగాణ జట్టు

ఆదిలాబాద్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: ఈనెల 6 నుంచి 9 వరకు భువనేశ్వర్‌లో జరిగే జాతీయస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-14 తాడాట పోటీలకు తెలంగాణ జట్టు గురువారం ఉదయం భువనేశ్వర్ బయలుదేరింది. ఆ జట్టు క్రీడాకారులు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని క్రీడామైదానానికి చేరుకున్నారు. వీరికి జిల్లా యువజన క్రీడల అధికారి ఎన్.వెంకటేశ్వర్లు, పెటా సంఘం జిల్లా అధ్యక్షుడు కోరెడ్డి పార్థసారధి, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి జక్కుల శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయుడు జె.రాష్ట్రపాల్‌లు స్వాగతం పలికారు. సమయస్ఫూర్తితో ఆడి పతకాలు సాధించాలని, తెలంగాణ జట్టును ఓవరాల్ ఛాంపియన్‌గా నిలపాలని సూచించారు. జట్టుతో కోచ్ జె.సాయికుమార్, మేనేజర్ రామకృష్ణ బయలుదేరి వెళ్లారు.


అండర్-14 తాడాట తెలంగాణ జట్టు

ఇద్దరు ఆబ్కారీ ఉద్యోగులకు ఉత్తమసేవా పురస్కారం

ఆదిలాబాద్ నేరవిభాగం, న్యూస్‌టుడే: ఆబ్కారీ శాఖలో పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసే ఉత్తమ సేవా పురస్కారం లభించింది. ఇచ్చోడ సర్కిల్‌లో పనిచేస్తున్న ఎస్సై హన్మంత్‌రావ్, హెడ్ కానిస్టేబుల్ ముత్యం ఈ పురస్కారానికి ఎంపికయ్యారు. గురువారం హైదరాబాద్‌లో ఆబ్కారీశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ వీరికి నగదు పురస్కారం అందజేసి సత్కరించారు.

యావత్మాల్ పూలే జయంతి వేడుకల్లో జిల్లా మాలీ నేతలు

శాంతినగర్, న్యూస్‌టుడే: మహారాష్ట్రలోని యావత్మాల్‌లో నిర్వహించిన సావిత్రిబాయిపూలే జయంతి వేడుకల్లో జిల్లాకు చెందిన మాలీ సంఘ నేతలు పాల్గొన్నారు. బుధవారం రాత్రి దార్వా గ్రామంలో నిర్వహించిన అంతర్రాష్ట్ర సదస్సులో మనరాష్ట్రం తరఫున జిల్లాకు చెందిన మాలీ సంక్షేమసంఘ నేతలు పాల్గొని మాట్లాడారు. సావిత్రిబాయి పూలే దేశ మహిళా తొలి ఉపాధ్యాయురాలిగా స్త్రీవిద్యను ప్రోత్సహించి ఎంతోమందిని విద్యావంతులుగా తీర్చిదిద్దిందని వివరించారు. ఆమె జయంతి రోజైన జనవరి 3న భారత ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించి ప్రతియేటా వేడుకలు నిర్వహించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో పూలే దంపతుల జీవిత చరిత్ర పుస్తకాలను తెలుగులో రచించి వాటిని ఉచితంగా అందజేస్తూ వారి ఆశయ సాధనకు కృషిచేస్తోన్న మాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్‌పేట్కులేను అక్కడి నాయకులు సన్మానించినట్లు వారు తెలిపారు. విదర్భ ప్రాంత మాలీ సంఘం అధ్యక్షుడు రాజేంద్ర మహాడోలే, యావత్మాల్ అధ్యక్షుడు రాజేంద్రతాటేలు హాజరైన కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రముఖ కవి మదుభావాల్కర్, ప్రొఫెసర్ సునందావాల్కే, విఠల్‌రావు నాక్తోడేలు పాల్గొన్నారు.


సుకుమార్ పేట్కులేను సన్మానిస్తున్న విదర్భ ప్రాంత మాలీ సంఘం నేతలు

బోథ్

రేపు రామారావ్ మహరాజ్ రాక

బోథ్, న్యూస్‌టుడే: మండల పరిధిలోని నిగిని పంచాయతీ శ్రీ శిఖర్ కైలాష్‌టేకిడి ఆలయానికి బాలబ్రహ్మచారి రామారావ్ మహరాజ్ ఈ నెల 6వ తేదిన మహారాష్ట్రలోని పౌరాదేవీ నుంచి రానున్నట్లు ఆలయ లింబాజీ మహరాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11.30 గంటలకు మహరాజ్ ఆలయాన్ని సందర్శించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

నేడు సొనాల బంద్

బోథ్, న్యూస్‌టుడే: మహారాష్ట్రలోని భీం కొరేగావ్ గ్రామంలో దళితులపై జరిగిన దాడులకు నిరసనగా శుక్రవారం సొనాలలో బంద్ నిర్వహించనున్నట్లు దళిత సంఘాల నాయకుడు భీంరావ్ పాటిల్ గురువారం తెలిపారు. ప్రభుత్వం దళితులపై దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ బంద్‌కు వ్యాపారస్థులు, విద్యాసంస్థలు, దుకాణదారులు సహకరించాలని ఆయన కోరారు.

అక్రమాలకు అడ్డుకట్ట

☛ మండలానికి చేరిన బయోమెట్రిక్ యంత్రాలు
☛ ఇక నుంచి వేలిముద్రలతో సరకుల పంపిణీ

తలమడుగు, న్యూస్‌టుడే: చౌకధరల దుకాణాలల్లో తూకాల్లో జరుగుతున్న మోసాలను అరికట్టేందుకు సరకులను సక్రమంగా అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పాస్ విధానాన్ని అమలు చేస్తోంది. కార్డుదారులకు సరకులు తీసుకోకున్నా.. తీసుకున్నట్లు.. సరకులు పూర్తిగా ఇవ్వకున్నా ఇచ్చినట్లు.. పంపిణీ చేయకపోయినా చేసినట్లు పక్కదారి పట్టించే అక్రమాలకు ఇక నుంచి అడ్డుకట్ట పడనుంది. ఈ మేరకు బోథ్ నియోజకవర్గంలోని ఆయా మండలాలకు సంబంధించిన పంచాయతీల పరిధిలోని చౌకధరల దుకాణాలకు సంబంధించిన యంత్రపరికరాలు తహసీలార్ కార్యాలయాలకు చేరుకున్నాయి. నియోజకవర్గంలోని పరిస్థితిపై 'న్యూస్‌టుడే' కథనం.

బోథ్ నియోజకవర్గంలోని తలమడుగు, తాంసి, నేరడిగొండ, బజార్‌హత్నూర్, బోథ్, భీంపూర్, సిరికొండ, గుడిహత్నూర్, ఇచ్చోడ మండలాల్లో దాదాపు 114 చౌకధరల దుకాణాలు ఉన్నాయి. ఇందులో నియోజకవర్గం వ్యాప్తంగా 71,152 ఆహారభద్రత కార్డులు ఉన్నాయి. బియ్యంతో పాటు చక్కెర కిరోసిన్ పంపిణీ చేస్తున్నారు. సరకులను చౌకధరల దుకాణాల ద్వారా ప్రతినెల ఒకటో తేదీ నుంచి 15 తేదీ వరకు అందిస్తున్నారు. సాధారణ ఆహారభద్రత కార్డుదారులకు రూపాయి కిలో చొప్పున



ఇకనుంచి ఇలాంటి తూకం విధానం రద్దుకానుంది. ఎలక్ట్రానిక్ తూకం యంత్రం ద్వారా పంపిణీ చేయనున్నారు.

ఒక్కొక్కరికి నాలుగు కిలోల చొప్పున అందజేస్తుండగా అదే అంత్యోదయ కార్డుదారులకైతే 35 కిలోల చొప్పున అందజేస్తున్నారు. అన్నపూర్ణకార్డుదారులకు 10 కిలోల చొప్పున పంపిణీ చేస్తున్నారు. గతంలో ఆహారభద్రతకార్డులో ఎంత మంది ఉన్నప్పటికీ 20 కిలోల కంటే ఎక్కువ బియ్యం ఇచ్చేవారు కాదు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక కుటుంబంలో ఎంత మంది ఉన్నా.. ఒక్కొక్కరికి 4 కిలోలు ఇవ్వాలని నిర్ణయించి ఈ మేరకు బియ్యం సరఫరా చేస్తోంది. ఇంతవరకు బాగానే ఉన్నా బహిరంగ మార్కెట్ మామూలు బియ్యం కిలోకి రూ.30-35 పలుకుతోంది. ఇదే అదనుగా భావించిన డీలర్లు ఇతర అక్రమదారులు బియ్యం, కిరోసిన్ వంటివి పక్కదారి పట్టిస్తూ అక్రమ దందాకు తెరలేపుతున్నారు. ఫలితంగా అసలైన లబ్ధిదారులకు ప్రయోజనం కలగపోగా ప్రభుత్వ ఆశయం నీరుగారుతోంది.

నియోజకవర్గంలో కార్డుల వివరాలు ఇలా ఉన్నాయి..

మండలాలు	కార్డుల సంఖ్య
గుడిహత్నూర్	8,061
బజార్‌హత్నూర్	7,551
ఇచ్చోడ	11,100
బోథ్	12,956
తలమడుగు	8,750
తాంసి	4,498
భీంపూర్	6,475
సిరికొండ	4,260
నేరడిగొండ	7,501
మొత్తం	71,152

ఇక వేలిముద్ర తప్పనిసరి

ఇకపై వచ్చే నెల నుంచి కార్డుదారులు చౌకధరల దుకాణానికి వెళితేనే సరకులు ఇస్తారు.. గతంలో వెళ్లకపోయినా వారి పేరిట సరకులు తీసుకున్నట్టుగా రిజిస్టరులో నమోదు చేసుకుని వాటిని నల్లబజార్‌కు తరలించే అవకాశముండేది. ఇప్పుడు ఆ వ్యవహారానికి అడ్డుకట్ట వేస్తూ కొత్తగా ఈ పాస్ పేరిట కొత్త విధానం అమలు చేయనున్నారు. ఈ విధానంలో ఆహారభద్రతకార్డులో



తలమడుగు తహసీల్దార్ కార్యాలయాలకు చేరుకున్న ఎలాక్ట్రానిక్ కాంటాలు

నమోదైన సభ్యుల్లో ఎవరో ఒకరు వెళ్లి బయోమెట్రిక్ యంత్రంపై వేలిముద్ర వేస్తేనే సరుకులు ఇస్తారు. లేదంటే ఈ సరకును అలాగే ఉంచి మరుసటి నెలలో తీసుకునే అవకాశం కల్పిస్తారు. దీనివల్ల కార్డుదారుకు తెలియకుండా సరకుల పంపిణీ ఉండదు.

దుకాణానికో యంత్రం

ఈ పాస్ విధానంలో వేలిముద్రలు తీసుకునేందుకు వీలుగా బయోమెట్రిక్ యంత్రాన్ని పత్రి చౌకధరల దుకాణాలకు పంపిణీ చేస్తారు. ఆ యంత్రంలో కార్డుదారులు పూర్తి సమాచారం నిక్షిప్తమై ఉంటుంది. వారి ఆధార్ సంఖ్యతో సహా ఇతర వివరాలన్నీ నమోదై ఉంటాయి. ఆ యంత్రంలో చరవాణి ఉండే సిమ్‌ని వినియోగిస్తారు. ఏ రోజున ఎంత మేర సరకు పంపిణీ అయ్యింది..ఎంత మంది కార్డుదారులు సరకును తీసుకున్నారన్నది అంతర్జాలం ద్వారా ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు ద్వారా ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు, జిల్లా, రాష్ట్రస్థాయిలో తమ చరవాణి ద్వారా క్షణల్లో తెలుసుకోవచ్చు.

పకడ్బందీగా అమలు చేస్తాం



– అతిఖొద్దీన్, తహసీల్దార్, తలమడుగు

ఈ పాస్ విధానం వచ్చే నెల నుంచి అమలవుతుందని జిల్లా ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందాయి. ఇప్పటికే మండలానికి సంబంధించిన యంత్రాలు చేరుకున్నాయి. డీలర్లకు ఈనెల 17, 18 తేదీల్లో జిల్లా కేంద్రంలో కొత్త విధానంపై శిక్షణ ఇస్తున్నారు. ఇకనుంచి చౌకధరల దుకాణాల్లో అక్రమాలకు తావివ్వకుండా పకడ్బందీగా ఈ విధానాన్ని అమలు చేస్తాం. ఎలాంటి సమస్యలు ఉన్న కార్డుదారులు వెంటనే తమకు సమాచారం అందించాలి.



కుప్టి వద్ద జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మందకృష్ణ మాదిగ అరెస్టును నిరసిస్తు రాస్తారోకో

నేరడిగొండ, న్యూస్‌టుడే: సికింద్రాబాద్‌లోని పార్శిగుట్ట వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అరెస్టును నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు కుప్టివద్ద జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుడాల స్వామి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై ముఖ్యమంత్రి అఖిల పక్షాన్ని దిల్లీకి పంపాలని, ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టాలన్నారు. రాస్తారోకో నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులను ఇచ్చోడ పోలీసు వలయాధికారి సతీష్ కుమార్, నేరడిగొండ ఎస్సై సాయిరెడ్డి వెంకన్న బైండోవర్ చేశారు. రాస్తారోకోలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గజ్జల శంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు కారెం రవి, కార్యదర్శి అన్నెపాగ అశోక్, యువసేన నాయకుడు గోపీ, మండల అధ్యక్షుడు గజ్జల అశోక్, నాయకులు నలిగంటి శ్రీనివాస్, లక్ష్మణ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



కోకస్‌మన్నూర్‌లో గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దార్ మోహన్‌సింగ్

దళితబస్తీ లబ్ధిదారుల ఎంపిక

ఇచ్చోడ, న్యూస్‌టుడే: ఇచ్చోడ మండలంలోని కోకస్‌మన్నూర్ గ్రామంలో గురువారం దళిత బస్తీ కింద లబ్ధిదారుల ఎంపికకై గ్రామసభను నిర్వహించారు. తహసీల్దార్ రాథోడ్ మోహన్‌సింగ్ రైతులతో మాట్లాడి దళితబస్తీ నిబంధలను తెలియజేశారు. గ్రామానికి చెందిన మల్టె గంగుబాయి, కత్తెరపాగ రాధ, బొంగురాల గంగామణి, మునేశ్వర్ లక్ష్మిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో సర్పంచి నరాల రవీందర్, ఆర్ఐ ఆకిరెడ్డి నవీన్‌కుమార్, వీఆర్‌ఓ పి.నర్సయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

శబరిమలకు తరలివెళ్లిన అయ్యప్పదీక్షా స్వాములు

ఇచ్చోడ, న్యూస్‌టుడే: అడెగామ(కె) గ్రామ సన్నిధానం అయ్యప్ప దీక్ష స్వాములు గురువారం శబరిమళలో కరిమలవాసుడి దర్శనానికి తరలివెళ్లారు. వారు స్థానిక హనుమాన్ ఆలయంలో గురుస్వామి చెన్నాల మల్లేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇరుముడు కట్టుకున్నారు. అనంతరం మహాభిక్షలో పాల్గొని శరణుఘోషలతో ఇచ్చోడలోని హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని కేరళకు బయలుదేరి వెళ్లారు.



అడెగామ(కె)లో శబరికి వెళ్లే స్వాములకు ఇరుముడులు కడుతున్న గురుస్వాములు

గోమాతకు అంత్యక్రియలు నిర్వహించిన వీహెచ్‌పీ నాయకులు

బోథ్, న్యూస్‌టుడే: హిందువులు తల్లిలా భావించే గోమాతకు విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ నాయకులు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని భగత్‌సింగ్ చౌక్ సమీపంలో అనారోగ్యంతో ఆవు మృతిచెందింది. దీంతో వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ నాయకులు మృతిచెందిన ఆవును వాహనంలో ఎక్కించి గ్రామ శివారు ప్రాంతంలోకి తరలించారు. అక్కడ ప్రత్యేక పూజలు చేసి అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఖలరీ శేఖర్, ఆడెపు హరీష్, ఆడపు నరేష్, సిరిపురం సాయి, బోగ సాయి, ఖట్యాకరి సాయి, చిట్టి సాగర్, ఎర్రొళ్ల సతీష్, జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బాజీరావుబాబా పుణ్యతిథి వేడుకలు

బేల, న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక గురువు, సంత్ బాజీరావు మహరాజ్ పుణ్యతిథి వేడుకలను గురువారం మశాల(బి)లో భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. గ్రామంలో మహరాజ్ పల్లకీ ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. ఇంటింటా బాబా పల్లకీకి పూజలు నిర్వహించారు. అనంతరం బాబా ముఖ్య శిష్యులు ఆధ్యాత్మిక ప్రవచనాలు చేశారు. కాళదహి హండీ నిర్వహించి అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు బండి సుజాత, గ్రామస్థులు, శిష్యులు బూబన్ దశరత్, గంభీర్, ఈశ్వర్‌దోటే, రమేష్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

15లోగా సరకుల పంపిణీ పూర్తిచేయాలి

భీంపూర్, న్యూస్‌టుడే: ప్రతినెల 15వ తేదీలోగా సరకుల పంపిణీని పూర్తిచేయాలని తహసీల్దార్ ఎ.రాజేశ్వర్ చౌకధరల దుకాణ డీలర్లను ఆదేశించారు. వచ్చే నెల నుంచి ఈ-పాస్ విధానం అమలవుతున్న దృష్ట్యా గురువారం మండలంలోని రేషన్ డీలర్లతో సమావేశమయ్యారు. ఈనెల 17, 18 తేదీల్లో ఆదిలాబాద్‌లో శిక్షణ ఉంటుందని, అక్కడ ఈ-పాస్‌యంత్రాలను పంపిణీ చేస్తారని తెలిపారు. ప్రతినెల 20వ తేదీలోగా డీడీలు కట్టాలన్నారు. సమయపాలన పాటించాలని సూచించారు. ఆహారభద్రతకార్డులోని సభ్యుల్లో ఎవరో ఒకరు వచ్చి వేలిముద్ర వేస్తేనే సరకులు పంపిణీ జరుగుతుందనే విషయం కార్డుదారులకు తెలపాలన్నారు. అథరైజేషన్ గడువు ముగిస్తే పునరుద్ధరించుకోవాలని పేర్కొన్నారు. సమావేశంలో ఉపతహసీల్దార్ రాంచందర్, ఆర్ఐ సంతోష్, డీలర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గంగయ్యాయాదవ్, స్వామియాదవ్, ఆయా గ్రామాల డీలర్లు పాల్గొన్నారు.



డీలర్లతో సమావేశమైన తహసీల్దార్ రాజేశ్వర్

ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలి

గుడిహత్నూర్, న్యూస్‌టుడే: మాలలు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మెట్టు ప్రహ్లాద్ అన్నారు. గురువారం గుడిహత్నూర్ మండల కేంద్రంలో సంఘం కాలమానిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొన్నేళ్ల నుంచి ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. దళిత బస్తీ పథకం కింద దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు భూములు కల్పించడంలో రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. అర్హులైన వారికి మూడు ఎకరాల భూమితో పాటు రెండు పడకల ఇళ్లను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం నాయకులు అశోక్, సుధాకర్, ఉశన్న, వంశీ, లస్మన్న తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం

తలమడుగు, న్యూస్‌టుడే: తలమడుగు మండలంలోని మందగూడ గ్రామంలో శనివారం నుంచి శీతాకాల జాతీయ సేవా పథకం(ఎన్‌ఎస్‌ఎస్) కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు సమన్వయకర్త సంతోష్‌కుమార్, ప్రిన్సిపల్ రవీందర్‌కుమార్ తెలిపారు. వారం రోజుల పాటు జరిగే కార్యక్రమాల్లో గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించేదిశగా కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.

బోథ్

లంబాడీలకు ఎస్టీ ధ్రువీకరణ పత్రాలను నిలిపివేయాలి

ఇచ్చోడ, న్యూస్‌టుడే: లంబాడీలకు ఎస్టీ ధ్రువీకరణ, ఏజెన్సీ పత్రాలను రెవెన్యూ అధికారులు ఇవ్వడం నిలిపి వేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కొడప నగేష్, కుమురం భీం ఆశయ సాధన సంఘం జిల్లా అధ్యక్షుడు కుమురం కోటేశ్వర్ అన్నారు. గురువారం ఇచ్చోడలోని కుమురం భీం విగ్రహ ప్రాంగణంలో ఆదివాసీ సంఘాల సమావేశంలో వారు మాట్లాడారు. సీఐ సతీష్‌కుమార్ సమక్షంలో తహసీల్దార్ రాథోడ్ మోహన్‌సింగ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఒకవేళ తహసీల్దార్ కార్యాలయాల్లో లంబాడీలకు ఎస్టీ ధ్రువీకరణ, ఏజెన్సీ పత్రాలను ఇకపై ఇస్తే రెవెన్యూ అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఫిర్యాదులు చేస్తామన్నారు. దశాబ్దాలుగా ఆదివాసీలు అన్ని రంగాల్లో తీవ్ర అన్యాయానికి గురవుతున్నామని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో లంబాడీల ఆధిపత్యం నెలకొని ఉందన్నారు. ప్రభుత్వం ఆదివాసీల విషయంలో స్పందించక పోవడం బాధాకరమన్నారు. తక్షణమే న్యాయమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో శాంతియుతంగా తమ పోరాటం కొనసాగుతుందన్నారు. గూడేలు, గ్రామాల్లో తమ గోడును తమ సమాజం వారితో వ్యక్తపర్చుకుంటే ఛత్తీస్‌గఢ్ నుంచి మావోయిస్టులు వచ్చారని దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఆదివాసీల ఉద్యమం వెనుక ఆకలి బాధ ఉందని, ఎలాంటి నక్సలైట్లు లేరని తెలిపారు. కొందరు కావాలనే ఉద్యమాన్ని నీరుగార్చేందుకు కుట్ర పన్నుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు ఆత్రం మహేందర్, బీర్‌షా, కొడప కోసురావ్, కుమ్రం జీవన్, సిడాం తులసిరాం, ఆడ భీంరావ్, సిడాం నాగోరావ్, కుమ్రమ జంగు, పెందూర్ కిషన్, సెడ్మకీ మల్లేష్, నైతం రామారావ్, మెస్రం దేవ్‌రావ్, సిడాం గంగారాం, నారాయణ, లక్ష్మీకాంత్ ఆయా గ్రామాల సార్‌మేడీలు, పటేళ్లు, పూజారీ, మహాజన్‌లు హాజరయ్యారు.



తహసీల్దార్ రాథోడ్ మోహన్‌సింగ్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న ఆదివాసీ నాయకులు, పక్కనే సీఐ సతీష్‌కుమార్

బోథ్: లంబాడీలు ఎస్టీలు కాదని, వారికి ఏజెన్సీ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం నిలిపివేయాలని కోరుతూ గురువారం అందుకు సంబంధించిన ఆధారాలను తుడుందెబ్బ అనుబంధ ఆదివాసీ సంఘాల నాయకులు తహసీల్దార్ దుర్వ లక్ష్మణ్‌కు అందజేశారు. వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్టీలుగా చలామణి అవుతున్న లంబాడీ, బంజారా, సంగాలి సామాజిక వర్గం వారికి వెంటనే ఎస్టీ ధ్రువీకరణ పత్రాలు అందజేయడం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. 1950, 1956, 2002 గెజిట్‌లలో ఆర్టికల్ 342 ప్రకారం లంబాడీలను ఇంత వరకు ఎస్టీ జాబితాలో చేర్చినట్లు ఆధారాలు లేవని స్పష్టం చేశారు. నోటిఫైడ్ ఏజెన్సీ ప్రాంతాల్లో 29 శాఖలలో ఉద్యోగాలు పొందే వీలు ఆ వర్గం వారికి లేదని పేర్కొన్నారు. ఎస్టీ రిజర్వేషన్ నియోజకవర్గాల్లో రాజకీయంగా పోటీ చేసే అర్హత లంబాడీలకు లేదని తెలిపారు. వెంటనే వారికి ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయడం ఆపి ప్రభుత్వం వారిని ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తాము రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుతంగా ఆందోళనలు కొనసాగిస్తామని తేల్చిచెప్పారు. కార్యక్రమంలో సార్మెడిలు ఆడెం భీంరావ్, తొడసం బండు, సర్పంచ్‌లు సోయం బాపురావ్, కొడప విజయ్, ఐటీడీఏ డైరెక్టర్ మేస్రం భూమన్న, నాయకులు చాకటి కృష్ణమూర్తి, జుగ్నక్ విశ్వనాథ్, ఎంపీటీసీ సభ్యుడు ఆర్.భోజన్న, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: లంబాడీలకు ఏజెన్సీ ధ్రువీకరణ పత్రాలు, ఎస్టీ పత్రాలను ఇవ్వద్దని కోరుతూ గురువారం బజార్‌హత్నూర్ తహసీల్దార్ రాజేందర్‌సింగ్‌కు ఎస్సై ముబిన్ సమక్షంలో వినతిపత్రాన్ని ఆదివాసీ నాయకులు అందజేశారు. తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు జల్కె పాండురంగ్ మాట్లాడుతూ ఆదివాసీలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నామని, లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే వరకు శాంతియుతంగా పోరాటం చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీలకు తక్షణమే న్యాయం చేయాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ తుడుందెబ్బ నాయకులు నైతం రమేష్, సుదర్శన్, ఇస్తారి ఉన్నారు.

నేరడిగొండ: లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని మండలంలోని ఆదివాసి నాయకులు తహసీల్దార్ కూనల గంగాధర్‌కు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. తుడుందెబ్బ బోథ్ డివిజన్ అధ్యక్షుడు తోడసం శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో లంబాడీ సామాజిక వర్గానికి చట్టబద్ధత లేదని, వారి ఎస్టీ గుర్తింపు హోదాను రద్దు చేయాలని పేర్కొన్నారు. తుడుందెబ్బ మండల అధ్యక్షుడు జుగ్నక్ సంబన్న, ఉపాధ్యక్షుడు ఆత్రం సోనేరావ్, కార్యదర్శి జుగ్నక్ గంగాధర్, లఖంపూర్ రాయి సెంటర్ సార్‌మేడి ఆత్రం ఇస్రు, ఆదివాసి నాయకపోడ్ మండల అధ్యక్షుడు పెరుమండ్ల గంగాధర్, నాయకులు ఆత్రం లక్ష్మణ్, కొట్నక్ కోటేశ్వర్, దుర్వ రాజు, మండాడి కృష్ణ, వివిధ గ్రామాల నుంచి వచ్చిన పటేళ్లు, దేవారి, మహజన్, ఆదివాసీలు పాల్గొన్నారు.

తాంసి: లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని గురువారం మండలంలోని అంబుగామ్, వామన్‌నగర్, బేతల్‌గూడ, పాకెట్‌గూడ, గిరిగామ్, లీమ్‌గూడ, అట్నాంగూడకు చెందిన ఆదివాసీలు మండల రెవెన్యూ కార్యాలయాన్ని ముట్టడించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆదివాసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు భారత్, ఉపాధ్యక్షుడు తుకారం మాట్లాడుతూ లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే వరకు పోరాటం ఆపేదిలేదన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చిన లంబాడీలు నిరుపేద ఆదివాసీల సంక్షేమ ఫలాలను, ఉద్యోగాలను దోచుకుంటున్నారని చెప్పారు. ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని కోరారు. అనంతరం తహసీల్దార్ రాంరెడ్డికి వినతి పత్రం అందించి, సమస్యను వివరించారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు యశ్వంత్ ,భారత్, సంతోష్, పండారి, గంగాధర్, పొచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

గుడిహత్నూర్: ఆదివాసీలకు అన్ని విధాలుగా అన్యాయం చేస్తున్న లంబాడీ కులస్థులను ఎస్టీ జాబీతా నుంచి తొలగించాలని కోరుతూ గురువారం ఆదివాసీ సంఘం నాయకులు గుడిహత్నూర్ తహసీల్దార్ అర్క మోతీరాంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తుడుందెబ్బ మండల కన్వీనర్ హన్మంతు మాట్లాడారు. మహారాష్ట్ర నుంచి వలస వచ్చిన లంబాడీలను ఎస్టీ జాబీతా నుంచి తొలగించేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ఆదివాసీలు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘం మండల నాయకులు పెందుర్ విశ్వనాథ్, మారుతి, మెస్రం నారాయణ, భగవాన్, ఉయక లక్ష్మణ్, శ్యాంరావ్, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

తలమడుగు: ఆదివాసీలకు అన్నింటా అన్యాయం జరుగుతోందని ఆదివాసీ నాయకులు పెందూర్‌రాజు, నైతం అశోక్ అన్నారు. గురువారం తలమడుగు మండల కేంద్రములో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. పక్క రాష్ట్రాల నుంచి వలస వచ్చిన వారు కూడా ఎస్టీలుగా మారి ఏజెన్సీలో ధ్రువీకరణ పత్రాలు పొంది ఉద్యోగాలు పొందడంతో పాటు రాజకీయ పదవులు పొందుతున్నారని ఆరోపించారు. కానీ పూర్వం నుంచి జీవిస్తున్న వారికి మాత్రం ఉద్యోగాలు లేక ఉపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దొడ్డిదారిన గిరిజన తెగలో చేరిన లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాల్సిందేనన్నారు. తొలగించే వరకు తమ ఉద్యమం శాంతియుతంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈమేరకు తహసీల్దార్ అతిఖొద్దిన్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆదివాసీనేతలు నైతం సూర్యబాన్, రాము, లక్ష్మణ్, మెస్త్రం లక్ష్మణ్ పాల్గొన్నారు.

సిరికొండ: లంబాడాలకు ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు అందించకూడదని ఆదివాసీ మండల సంఘం నాయకులు అన్నారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని ఆదివాసీలు చేపడుతున్న ఉద్యమంలో భాగంగా గురువారం తహసీల్దార్ మహేంద్రనాథ్‌కు వినతి పత్రం అందజేశారు. గురువారం నుంచి లంబాడాలకు కుల ధ్రువీకరణ పత్రాలను అందించకూడదని, ఒకవేళ అందజేస్తే మాత్రం తరువాతి వచ్చే పరిణామాలు తమకు తెలియవని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు భీంరావు, యాదవ్‌రావు, దత్తు, రాజారాం, పాండు, విజయ్, పెందూర్ సుంగు, నిరంజన్ తదితరులు ఉన్నారు.



ఆదివాసీల సమావేశంలో మాట్లాడుతున్న కుమురం భీం ఆశయ సాధన సంఘం జిల్లా అధ్యక్షుడు కుమురం కోటేశ్వర్



బజార్‌హత్నూర్ తహసీల్దార్ రాజేందర్‌సింగ్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న ఆదివాసీలు



బోథ్ తహసీల్దార్ లక్ష్మణ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆదివాసీలు

యువత సామాజిక సేవలో ముందుండాలి

సిరికొండ, న్యూస్‌టుడే: యువత సామాజిక సేవలో ముందుండాలని ఎస్సై బాలుసామి రామాగౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో దాతల సహకారంతో నిర్మించి తలపెట్టిన వేదిక నిర్మాణానికి భూమిపూజ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. యువత ఉత్తమ ఆలోచనలతో అడుగు ముందుకేసినప్పుడే గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉత్తమ ఆలోచనలతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచి పెంటన్న, ప్రధానోపాధ్యాయుడు నారాయణరెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భోజారెడ్డి, తెరాస మండల అధ్యక్షుడు బాలాజీ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బషీర్, నాయకులు రంజాన్, యాదవ సంఘం మండల అధ్యక్షుడు రాజన్న, ముస్లీం నాయకులు సమాద్, యువజన సంఘాల నాయకులు దత్తు, చందు, స్వామి, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



సిరికొండ: ఉన్నత పాఠశాలలో వేదిక నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎస్సై బాలుసామి రామాగౌడ్

రేపు తాంసి, భీంపూర్ మండలాల సర్వసభ్య సమావేశం

తాంసి, న్యూస్‌టుడే: తాంసి, భీంపూర్ మండలాల సర్వసభ్య సమావేశం ఈ నెల 6వ తేది శనివారం జరుగుతుందని ఎంపీడీవో భూమయ్య తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలన్నారు.

దాడులకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలి

ఇచ్చోడ, న్యూస్‌టుడే: దళితులపై దాడులకు పాల్పడితే సహించబోమని దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. మహారాష్ట్రలో బీమా-కోరెగావ్‌లో దళితులపై జరిగిన దాడిని ఖండిస్తూ ఇచ్చోడలో దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ సందర్భంగా వారు మాట్లాడారు. బీమాకోరెగావ్‌లో దళితులపై దాడులకు పాల్పడిన వారిని తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో సత్వర చర్యలకు గానూ ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని డిమాండు చేశారు. ఇచ్చోడలో దుకాణాలు, వాణిజ్యసంస్థలు, చిరువ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేశారు. అంబేడ్కర్‌చౌక్‌లో దళిత సంఘాల నాయకులు ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరసన కార్యక్రమాన్ని కొనసాగించి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ఆయా దళిత సంఘాల నాయకులు జడ్పీటీసీ సభ్యురాలు సోనకాంబ్లే రేణుక, కృష్ణకుమార్, నర్వాడే రమేష్, అరుణ్‌ఖిలారే, సిరిగిరి శ్రీనివాస్, సోపాన్‌రావ్, సత్యవాన్ చిట్కె, దమ్మపాల్, కాశీనాథ్, మిలింద్, కామ్లె సంజీవ్, పట్ల బాపురావ్, రాజేందర్, మనోజ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

తలమడుగు: మహారాష్ట్రలో దళితులపై దాడులకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని మాల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు నేతుల గంగన్న అన్నారు. నాయకులు వేణు, రాజేశ్వర్, భూమన్న, చంటి పాల్గొన్నారు.

గుడిహత్నూర్‌లో బంద్ ప్రశాంతం

గుడిహత్నూర్: మహారాష్ట్రలోని కోరెగావ్ యుద్ధం జరిగి 200 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అల్లర్లు చెలరేగి ఒక యువకుడు ప్రాణాలు కోల్పోవడాన్ని నిరసిస్తూ గురువారం గుడిహత్నూర్ మండల కేంద్రంలో దళిత సంఘం ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. మండల కేంద్రంలోని దుకాణాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను మూసి ఉంచారు. బస్టాండ్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహాన్ని జలాభిషేకం చేశారు. ఏర్పాటు చేసిన సమావేశంలో గుడిహత్నూర్ జడ్పీటీసీ మాజీ సభ్యుడు మస్కే మాధవ్ మాట్లాడారు. దళితులపై జరుగుతున్న దాడిలను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. అనంతరం పుణే హింసకు కారకులైన వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని కోరుతూ తహసీల్దార్ అర్క మోతీరాంకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘం మండల నాయకులు గోవింద్ బుంద్దె, డికే. అనంద్, కిషన్, సిద్దార్థ్, మిలింద్, భీంరావ్, నాందేవ్ పాల్గొన్నారు.

నేరడిగొండ: మహారాష్ట్రలో దళితులపై దాడులకు పాల్పడుతున్న వారిపై కఠినచర్యలు తీసుకోవాలని అంబేడ్కర్ సంఘం మండల నాయకులు గురువారం మండల కేంద్రంలో నిరసన తెలిపారు. ఈసందర్భంగా అధ్యక్షుడు బోడ అడెల్లు, ఉపసర్పంచి పట్టెపు లక్ష్మణ్, మండల అంబేడ్కర్‌సంఘం గౌరవఅధ్యక్షుడు మద్దెల చందర్, నాయకులు అడిగెం చిన్నలస్మన్న, మద్దెల నారాయణ, కుర్మె నారాయణస్వామి, జెల్ల సాగర్, తలారి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



ఇచ్చోడలో అంబేడ్కర్‌చౌక్‌లో నిరసన తెలియజేస్తున్న దళిత సంఘాల నాయకులు

ఖానాపూర్

మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి బిల్లుల చెల్లింపు

కడెం: పెద్దూరు(కడెం) పంచాయతీలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు మంజూరైన బిల్లులను గురువారం పంపిణీ చేశారు. ఎంపీడీఓ విలాస్‌కుమార్ గౌడ్, ఈఓపీఆర్డీ శ్రీలత, సర్పంచి చిన్నయ్యలు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు జాడి గంగాధర్, కార్యదర్శి రాములు, ఎఫ్ఏ ప్రభాకర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

స్వచ్ఛతపై ముమ్మర ప్రచారం

ఆదిలాబాద్ అర్బన్: స్వచ్ఛసర్వేక్షణ్ కార్యక్రమాన్ని పురపాలకంలో అధికారులు ముమ్మరం చేశారు. ఈ నెల 8న ఆదిలాబాద్‌కు దిల్లీ నుంచి పరిశీలన బృందాలు రానున్న దృష్ట్యా పట్టణాన్ని స్వచ్ఛతగా ఉంచేందుకు కార్యాచరణ రూపొందించారు. ఇందులో భాగంగా గురువారం పట్టణంలోని రణదీవెనగర్ కాలనీలో అధికారులు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. కాలనీలో ర్యాలీగా ఇంటింటికి వెళ్లి స్వచ్ఛత గురించి వివరించారు.

మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలి

జన్నారం: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. జన్నారంలో వారు విలేకరులతో మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ కోసం ఏళ్లుగా శాంతియుత నిరసన కార్యక్రమాలు చేపడుతుంటే ప్రభుత్వం అరెస్ట్ చేయడం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నించారు. పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఓరుగంటి సత్యం, పూర్ణపు రాజారాం, ఈర్నాల గంగన్న, భాగ్యలక్ష్మి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న ఆదివాసీ సంఘం నాయకులు

రాయితీపై రైతులకు ఎరువుల పంపిణీ:ఎమ్మెల్యే

దస్తురాబాద్(కడెం), న్యూస్‌టుడే: దస్తురాబాద్ మండలంలో ఎమ్మెల్యే రేఖానాయక్ గురువారం పర్యటించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు మంజూరైన జిప్సం ఎరువులను పంపిణీచేశారు. వేరుశనగ విత్తనాలు వేసిన రైతులకు ఇవి మంజూరైనట్లు ఏడీఏ ఇబ్రహీం హనీఫ్ తెలిపారు. నూనె గింజలు పండించే రైతులకు ఇది ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రాయితీపై దీన్ని రైతులకు అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం వికలాంగులకు మంజూరైన బస్ పాసులను ఎమ్మెల్యే పంపిణీచేశారు. దివ్యాంగులు చెల్లించాల్సిన కొతమేర డబ్బును సర్పంచి గంగామణి చెల్లించి వికలాంగులకు ఉచితంగానే పాసులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మున్యాల ఉన్నతపాఠశాలకు మంజూరైన వంట గది నిర్మాణంకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రాజేందర్, సర్పంచిలు గంగామణి, సంతోష్, రాజేశం, ఎంపీటీసీ సభ్యుడు మల్లేష్ రెడ్డి, ఏఈఓలు, నాయకులు టి. సత్తన్న, బాపూరావు, కమలాకర్, రాజేశం, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.



రైతులకు జిప్సం ఎరువులను పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే

బొమ్మెనలో ఎన్ఎస్ఎస్ శిబిరం

జన్నారం: జన్నారం మండలం బొమ్మెన గ్రామంలో ఏ.ఆర్.ఎస్. డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఏడు రోజుల శిబిరాన్ని ఎమ్మెల్యే రేఖానాయక్ మొక్క నాటి ప్రారంభించారు. మొదటి రోజు విద్యార్థులంతా కలిసి కమ్యూనిటీ భవనం చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. రెండో రోజు నుంచి రోజుకో కార్యక్రమాన్ని చేపట్టి బొమ్మెన ప్రజలకు తమవంతు సేవ అందించనున్నట్లుగా విద్యార్థులు చెప్పారు. కార్యక్రమంలో ఏఆర్ఎస్ కరస్పాండెంట్ ముత్యం సతీష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

నీటి ట్యాంక్‌ల నిర్మాణానికి భూమిపూజ

మండలంలోని రాంపూర్‌లో రూ. 32 లక్షలు, తిమ్మాపూర్‌లో రూ.9లక్షల నిధులతో నిర్మించనున్న నీటి ట్యాంక్‌ల కోసం గురువారం ఎమ్మెల్యే రేఖానాయక్ భూమిపూజ చేశారు. తపాల్‌పూర్ గ్రామానికి చెందిన తెరాస మహిళ నాయకురాలు సుశీల కుమారుడు ఇటీవల ప్రమాదానికి గురికావడంతో గాయాలపాలైన అతడ్ని పరామర్శించారు. అనంతరం మండల కేంద్రంలో ముగ్గురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ముత్యం సతీష్, తెరాస మండల అధ్యక్షుడు సిటిమల భరత్‌కుమార్, ప్రధాన కార్యదర్శి జాడి గంగాధర్, మున్వర్‌అలీఖాన్, జనార్దన్, వినయ్‌కుమార్, వెంకటాచలం, నర్సగౌడ్, రాగుల శంకర్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

లంబాడీలకు ఎస్టీ ధ్రువపత్రాలు జారీచేయొద్దు

దస్తురాబాద్(కడెం), న్యూస్‌టుడే: లంబాడీలకు తహసీల్దార్ కార్యాలయాల్లో ఎస్టీ ధృవపత్రాలు ఇవ్వవద్దని కోరుతూ ఆదివాసీ హక్కుల పోరాట సమితి నాయకులు గురువారం దస్తురాబాద్ తహసీల్దార్ కలీంకు వినతిపత్రం అందజేశారు. లంబాడీ సామాజిక వర్గాన్ని ఎస్టీ జాబితానుంచి తొలగించాలని వారు వినతిపత్రంలో కోరారు. ప్రభుత్వం జరిగిన తప్పిదాలను గుర్తించి లంబాడీలను ఎస్టీ జాబితానుంచి తొలగించాలని, లంబాడీలకు ఎస్టీ ధ్రువపత్రాలు ఇస్తే తహసీల్దార్లపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో తుడుం దెబ్బ మండల అధ్యక్ష కార్యదర్శులు సురేందర్, కిరణ్‌కుమార్, ప్రచారకార్యదర్శి సుంగు తదితరులు పాల్గొన్నారు.

జన్నారం: లంబాడీలకు ఎస్టీ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయవద్దని కోరుతూ తహసీల్దార్ మనోహర్‌రావుకు గురువారం ఆదివాసీ సంఘం నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అనుభవిస్తున్న వారి ఎస్టీ హోదాను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘం నాయకులు మెస్రం రాజ్‌కుమార్, రాజేశ్, సుధాకర్, జగదీశ్, బాపురావు తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆదివాసీలు

దళితులపై దాడి చేసిన వారిని శిక్షించాలి

మహారాష్ట్ర సంఘటనకు నిరసనగా బంద్

ఇంద్రవెల్లి, న్యూస్‌టుడే: మహారాష్ట్రలోని మరాఠ్వాడా ప్రాంతంలో దళితుల పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని అంబేడ్కర్ మెమోరియల్, లార్డ్ బుద్ధ మహాసభ వేదిక నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో దళితులపై దాడికి నిరసనగా బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు సంఘాల నాయకులు బొడ్కె దళితనంద్, సోమురే నాగోరావు, పవార్ రామరావు, ఆచార్య దత్త తదితరులు మాట్లాడుతూ.. భీమా కొరేగావ్ పోరాటానికి 200ఏళ్లు పూరైనా దళితులపై దాడి చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. దేశంలో దళితులపై దాడులు జరగకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



బంద్ పిలుపుతో మూసి ఉన్న వ్యాపార సంస్థలు

భీమా-కోరెగావ్ సంఘటన దురదృష్టకరం



మాట్లాడుతున్న జక్కుల సురేశ్

జన్నారం: మహారాష్ట్రలోని భీమా-కోరెగావ్ సంఘటన దురదృష్టకరమని ఆల్ మాల ఫెడరేషన్ జిల్లా నాయకుడు జక్కుల సురేశ్ అన్నారు. మండల కేంద్రంలో ఆల్‌మాల ఫెడరేషన్ మండలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కోరెగావ్‌లో 200 ఏళ్లక్రితం జరిగిన యుద్ధం జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ నిర్వహించిన కార్యక్రమంలో ఒక వర్గం వారు సృష్టించిన అల్లర్లలో ఓ యువకుడు మృతి చెందాడని అన్నారు. ఆల్‌మాల ఫెడరేశ్ మండల అధ్యక్షుడు గద్దల పవన్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సౌడం రాజన్న, నాయకులు బొట్ల సంజీవు, పాత బాలరాజు, వేల్పుల భాగ్యరావు, సారధి జనార్దన్, అల్తాటి నర్సయ్య, ముల్కల్ల రవి, మగ్గిడి నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

దుశ్చర్యలకు పాల్పడిన వారిని శిక్షించాలి

నార్నూర్: శౌర్య దివస్ నాడు భీమాకోరేగాంవ్ గ్రామంలో దళితులపై దుశ్చర్యలకు పాల్పడిన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షంచాలని సమత సైనిక్ దళ్ మార్షల్ చంద్రశేఖర్ లోఖండే డిమాండు చేశారు. ఆయన గురువారం స్థానిక తహసీల్దార్‌కు స్థానిక దళిత సంఘ నాయకులతో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. స్పందించిన తహసీల్దార్ ముంజం సోము బదులిస్తూ సంబంధిత శాఖ ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయాన్ని పంపి సమస్యను పరిష్కరిస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ప్రశాంత్ చాలూర్కర్, ఝాడే రాజేందర్, దుర్గే కేశవ్, సునీల్ చాలూర్కర్, యువత పాల్గొన్నారు.



నార్నూర్ తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు

దళితులపై దాడులను అరికట్టాలి

దస్తురాబాద్(కడెం): దళితులపై దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని దాడులను అరికట్టాలని మండలంలోని మున్యాల దళితసంఘాల నాయకులు డిమాండ్‌చేశారు. మహారాష్ట్రలో దళితులపై దాడులు చేసిన వారిని శిక్షించాలని డిమాండ్‌చేస్తూ గురువారం అంబేడ్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పోషలింగం, స్వామి, లింగన్న, రాజన్న, జాడిపోషలింగం, రాజేందర్, రాజు, అంతయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు. దస్తురాబాద్‌లో అంబేడ్కర్ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు నర్సయ్య, శైలేందర్‌లు విలేకరులతో మాట్లాడుతూ మహారాష్ట్రలోని కోరెగాంలో ద్విశతాబ్ధి ఉత్సవాలు జరుపుకుంటున్న దళితులపై దాడులుచేసి హతమార్చడం అన్యాయమన్నారు. దాడులను అరికట్టి నిందితులను శిక్షించాలని కోరారు. వారివెంట దళిత నాయకులు ఉన్నారు.



మున్యాలలో నిరసన తెలుపుతున్న దళితసంఘాల నాయకులు

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి

ఖానాపూర్: దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణకు పోరాడుతున్న మంద కృష్ణ మాదిగను అరెస్టు చేయడం సరికాదని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ బాధ్యుడు శనిగారపు కమలాకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నరేందర్‌కు వినతిపత్రం అందజేశారు. అరెస్టులతో ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తే సరికాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శెట్‌పల్లి వెంకటేశ్, గంగాధర్, కోరండ్ల ఆనంద్, నరేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ నరేందర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

తహసీల్దార్‌కు వినతి



నార్నూర్ తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆదివాసీ నాయకులు

నార్నూర్, న్యూస్‌టుడే : లంబాడీ తెగల వారిని జాబితా నుంచి రాజ్యాంగపరంగా తీసివేయాలంటూ మండలంలోని ఆదివాసీ సంఘాల నాయకులు గురువారం స్థానిక తహసీల్దార్ ముంజం సోముకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘ నాయకులు మేస్రం మాణిక్‌రావు, విద్యార్థి సంఘం నాయకుడు మారోతి మాట్లాడుతూ ఆదివాసీ సమాజానికి న్యాయం చేసే వరకు శాంతియుతంగా పోరాటాలు చేస్తామని వారు అన్నారు. వినతిని ఇచ్చిన వారిలో ఆ సంఘ నాయకులు మడావి ఆనంద్‌రావు, సాయిసిడాం ఎత్మారావు, గణేష్, వివిధ గ్రామాల ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల బిల్లులు వెంటనే చెల్లించాలి

పెంబి(ఖానాపూర్ గ్రామీణం): పెంబి మండలకేంద్రంతో పాటు గ్రామాల్లో అనేకమంది లబ్ధిదారులు మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తిచేసినప్పటికి బిల్లుల చెల్లింపులో అధికారులు ఆలస్యం చేస్తున్నారని తెలంగాణ అంబేడ్కర్ సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపల్లి స్వామి అన్నారు. గ్రామీణులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి నెలకొందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి బిల్లులు చెల్లించాలని, లేనిపక్షంలో ఖానాపూర్ ఎంపీడీవో కార్యాలయం ముందు ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.


ఖానాపూర్

నేటి నుంచి టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్


ఆదిలాబాద్ పట్టణం: సూరం అనసూయ స్మారకార్థం కచికంటి గ్రామరోడ్డుగోల ఇందిరమ్మ కాలనీలో అంబేడ్కర్ సంఘం, కాలనీవాసుల ఆధ్వర్యంలో టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి బహుమతి రూ.20వేలు, రెండో బహుమతి రూ.10వేల అందించనున్నట్లు వివరించారు. టోర్నమెంట్‌లో పాల్గొనే జట్లు ఆటవస్తువులు తెచ్చుకోవాలని పేర్కొన్నారు.

రూ.లక్షలు వెచ్చించారు..లక్ష్యం మరిచారు

ఎన్నాళ్లీ నీటి గోస


పనిచేయని హస్నాపూర్ మంచి నీటి ట్యాంకు


గొట్టిపటార్‌లో పని చేయని మంచి నీటిట్యాంకు


నాగాపూర్‌లో అలంకారప్రాయంగా ఉన్న ట్యాంకు


కొలాంగూడాలో పని చేయని ట్యాంకు

వేసవి సమీపిస్తోంది. రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన నీటి ట్యాంకులు అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. ఉట్నూరు మండలంలోని హస్నాపూర్, నాగాపూర్, కొలాంగూడా, గొట్టిపటార్‌తో పాటు పలు గ్రామాల్లో నిర్మించిన నీటి ట్యాంకులు చిన్న చిన్న మరమ్మతులకు నోచుకోవడం లేదు. ప్రభుత్వం ప్రజలకు తాగునీటి కోసం నిధులు కేటాయిస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవచూపడం లేదు. దాంతో ఆయా గ్రామాల్లోని మంచి నీటి ట్యాంకులు వృథాగా పడిఉన్నాయి. ట్యాంకుల ద్వారా నీరు సరపరా కాకపోవడంతో చేతి బావుల్లోని నీరు తాగి వ్యాధుల బారినపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు మరమ్మత్తులు చేయించి ప్రజలకు మంచి నీరు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, ఉట్నూరు గ్రామీణం


కాలసూచీ, దైనందినిలను ఆవిష్కరిస్తున్న అటవీ అధికారులు

దైనందిని, కాలసూచీల ఆవిష్కరణ

ఖానాపూర్, న్యూస్‌టుడే: తెలంగాణ జూనియర్ అటవీ అధికారుల సంఘం ఆధ్వర్యంలో గురువారం సంఘం నూతన కాలసూచీ, దైనందినిలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ. ఖదీర్ మాట్లాడారు. సంఘం ఆధ్వర్యంలో అటవీ అధికారుల సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషిని వివరించారు. అందరూ కలసికట్టుగా పోరాడితేనే ఇది సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అర్షద్ రాజా, ఎఫ్ఎస్‌వోలు దుర్గం సాంబయ్య, ఏ.రవీందర్, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా బ్రెయిలీ జయంతి

ఉట్నూరు, న్యూస్‌టుడే: ఉట్నూరులోని గిరిజన దివ్యాంగ విద్యార్థుల పాఠశాల వికాసంలో గురువారం ఘనంగా బ్రెయిలీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను పాఠశాల ప్రిన్సిపల్ మెస్రం మనోహర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భీమేష్, అశోక్, గంగామణి, రమేష్, సుజిత్, శ్రీను, శ్రీనివాస్, పావని, సంగీత, రాహుల్ పాల్గొన్నారు.


వికాసం పాఠశాలలో బ్రెయిలీ జయంతి వేడుకలు


గిరిజన యువకులతో మాట్లాడుతున్న ఎస్సైలు

గిరిజన గూడేలు, తండాల్లో అవగాహన

జన్నారం, న్యూస్‌టుడే: జన్నారం మండలంలోని పలు గిరిజన గూడేలు, తండాల్లో ఎస్సైలు ప్రసాద్, రమేశ్, తాసినోద్దిన్‌లు గురువారం అవగాహన సదస్సులు నిర్వహించారు. లోతొర్రె ఆదివాసీ గ్రామంతో పాటు సోనాపూర్ తండాల్లో నిర్వహించిన సదస్సుల్లో యువత అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాల గురించి పోలీస్ అధికారులు వివరించారు. దాడులు, ప్రతి దాడులు చేసుకోవడమే సమస్యకు పరిష్కారం కాదని వారు చెప్పారు. యువత నుంచి సేకరించిన అభిప్రాయాలను ఉన్నతాధికారుల ద్వారా ప్రభుత్వానికి పంపించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో తండాలు, గూడేల పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

నిర్వహణ సక్రమంగా లేకుంటే కఠిన చర్యలు తప్పవు

ఖానాపూర్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీల నిర్వహణ సక్రమంగా లేకపోతే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ఐసీడీఎస్ సీడీపీవో విజయలక్ష్మీ పేర్కొన్నారు. గురువారం ఇక్కడి ఇంద్రానగర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. దస్త్రాలను పరిశీలించి, అంగన్‌వాడీ నిర్వహణ తీరుపై కాలనీవాసులను అడిగి తెలుసుకొన్నారు. విధుల్లో నిర్లక్ష్యం చూపే అంగన్‌వాడీలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రాజెక్టు పరిధిలో ఎవరైనా విధులు సక్రమంగా నిర్వహించకుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణాధికారి లలిత, అంగన్‌వాడీ కార్యకర్త సుమలత తదితరులు పాల్గొన్నారు.


అంగన్‌వాడీ కేంద్రంలో దస్త్రాలు పరిశీలిస్తున్న ఐసీడీఎస్ సీడీపీవో విజయలక్ష్మీ

పందుల నుంచి రక్షణ 'వల'యం

అడవి పందుల బారి నుంచి యాసంగి పంటలను రక్షించుకునేందుకు రైతులు తంటాలు పడుతున్నారు. నీటి సౌకర్యం ఉండి అయిల్ ఇంజన్‌ల సహాయం తో యాసంగిలో సాగుచేసిన జొన్న, మొక్కజొన్న పంట రక్షణ కోసం ఆదివాసీ గిరిజన రైతులు వలలు, గజ్జెలు ఏర్పాటు చేశారు. మండలంలోని మారుతిగూడ, హిరపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వలల చిత్రాలివీ... – న్యూస్‌టుడే, ఇంద్రవెల్లి


పంటరక్షణ కోసం వల ఏర్పాటు చేసిన రైతు


పంటరక్షణ కోసం గజ్జెలు, వల ఏర్పాటు

అక్కకొండ ఆలయంలో తితిదే ధర్మకర్త

కడెం, న్యూస్‌టుడే: మండలంలోని ఎలగడప పంచాయతీలో గోదావరి ఒడ్డున ఉన్న పురాతన శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయాన్ని తితిదే అనువంశిక ధర్మకర్త శ్రీశ్రీనివాస రాఘవాచార్య స్వామివారు దర్శించుకున్నారు. కొండపై గుహలో ఉన్న ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తీర్థ ప్రసాద గోష్ఠి నిర్వహించారు. రాఘవాచార్య స్వామి వారికి ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.


అక్కకొండలో పూజలు చేస్తున్న స్వామివారు



మంచం కాళ్లు జంత్రం పట్టుతున్న కుటుంబం


పొట్టకూటి కోసం.. జీవన సమరం

కడుపు నింపుకొనేందుకు ఎంత కష్టమైన.. ఎంత దూరమైనా వెళ్లక తప్పదు. ఈ కుటుంబం మధ్యప్రదేశ్ నుంచి ఆదిలాబాద్ జిల్లాకి వచ్చారు. నాలుగు మంచం కాళ్లు జంత్రం పట్టుటకు రూ.250 తీసుకుంటున్నారు. రోజుకు వీరిద్దరూ రెండు, మూడు జతల కాళ్లను జంత్రం (డిజైన్లు)గా చేస్తామని వారన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో తిరుగుతూ మంచం కాళ్లు తయారు చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, ఇంద్రవెల్లి

ఉట్నూరులో దళితుల నిరసన

ఉట్నూరు: మహారాష్ట్రలోని భీమ్‌కొరేగాంలో విజయోత్సవాల సందర్భంగా జరిగిన ఘర్షణలో దళిత యువకుడు మృతిచెందడాన్ని నిరసిస్తూ గురువారం ఉట్నూరులో దళిత సంఘాలు నిరసన తెలిపాయి. ఈ సందర్భంగా ఇక్కడి తహసీల్దార్ విశ్వనాథ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దళిత యువకుడి మృతికి కారుకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశంలో దళితులపై అగ్ర వర్ణ కులస్థులు అహంకారంతో నేటికి దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వాగ్మారె భీంరావు, రోషన్‌పోట్‌పోడే, కాంబ్లే రంజనబాయి, దావుల రమేష్, రంజనబాయి, పద్మ, సిదార్థ్‌కుటుంబె, ఆకాష్‌వావల్కర్, జైశీలన్, రత్నపంచశీలన్ తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దళిత సంఘాల నాయకులు

బయోమ్రెటిక్ విధానం ద్వారానే సరకుల పంపిణీ

ఆదిలాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: వచ్చే నెల నుంచి చౌకధరల దుకాణాల్లో బయోమ్రెటిక్ విధానం ద్వారానే సరకులు పంపిణీ చేయాలని మండల తహసీల్దార్ ప్రభాకర్, ఎన్‌ఫోర్సుమెంట్ ఉప తహసీల్దార్ గజానన్ అన్నారు. గురువారం జైనథ్ తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రతి నెల 25 తారీఖు లోపు డీడీలు కట్టుకోవాలన్నారు. డీలర్లు మాత్రమే రావాలన్నారు. ఈ నెల 17న జిల్లా కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో పీఓఎస్ మిషన్లు అందజేస్తారన్నారు. డీలర్లు మాత్రమే రావాలన్నారు. వారికి పీఓఎస్ మిషన్లపై శిక్షణ కార్యక్రమం ఉంటుందని, అవగాహన కల్పిస్తారని చెప్పారు. ప్రతి నెల 16న మండల కేంద్రంలో డీలర్లకు సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ సమీర్ అహ్మద్, ఆర్ఐ సుదర్శన్, డీలర్లు పాల్గొన్నారు.